ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
6-1-2025 సోమవారం సంపుటి: 30 సంచిక: 339 పేజీలు: 14 వెల: 6.50

హెలికాప్టర్ కుప్పకూలి ముగ్గురు సిబ్బంది మృతి 5లో

అమెరికాలో భారీ మంచు తుపాను



ఆదివారం ఢిల్లీ-మీరట్ నమోభారత్ కారిడార్‌ను ప్రారంభించిన అనంతరం రైల్లో ప్రయాణించి విద్యార్థులతో ముచ్చటించిన ప్రధాని మోదీ - '5'లో

## ఆప్ హయాంలో అన్నీ ఆపదలే

ఢిల్లీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ప్రధాని మోడీ 5లో

# ఫీజు రీయింబర్స్ చేస్తున్నాం

### విద్యార్థులపై చర్యలు లేకుండా కలెక్టర్లు సమన్వయం చేయాలి

### విడతల వారీగా కళాశాలల ఖాతాలకే జమ

### గత ప్రభుత్వ విధానాల వల్లే జాప్యం: సిఎం చంద్రబాబు



**విజయవాడ, జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంటు నిధుల విడుదల చేస్తున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.విద్యార్థులు ఇప్పటి వరకు చెల్లించాల్సి ఫీజు రీయింబర్సుమెంటు మొత్తాన్ని వారి,వారి కళాశాల ఖాతాలకు నేరుగా చెల్లిస్తామని స్పష్టం చేసారు."ఎక్" వేదికగాను, సీఎంవో కార్యాలయం ద్వారా విడుదల చేసిన సమాచార పత్రంలోను సీఎం చంద్రబాబు ఈ విషయాన్ని స్పష్టం చేసారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగానే ఫీజుల రీయింబర్స్‌మెంటు విషయంలో జాప్యం జరిగిందని సీఎం తెలిపారు. రూ.వందల కోట్లు మేరకు బకాయిలు పెట్టిందన్నారు.వాటిని తమ ప్రభుత్వం చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.అందువలనే ఈ పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. జగన్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుతున్నామని చెప్పిన సీఎం చంద్రబాబు, కళాశాలల యాజమాన్యాల నుంచి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు.ఫీజు రీయింబర్సుమెంటును విడతల వారీగా నిధులు చెల్లిస్తే యాజమాన్యాలకు సైతం ఆర్థిక భారం తగ్గుతుందన్నారు.ఆ దిశలో తమ ప్రభుత్వం ఆ భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కళాశాలల యాజమాన్యాలకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు చెల్లించనుంది. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల్ని ఇబ్బంది పెట్టకుండా చూడాల్సిందిగా కలెక్టర్లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ బిల్లులు బకాయి పెట్టడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారనే అంశం గుర్తించాలన్నారు. తాము అధికారంలోకి వస్తే ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తామని ఎన్నికల సమయంలో వాగ్దానం చేసామన్నారు. హామీ కి కట్టుబడి ఉంటామన్నారు.ప్రాధాన్యతా క్రమంలో ఈ నిధులు విడుదల చేయాలని నిర్ణయించామన్నారు.ఈనిధులను గత ప్రభుత్వం తెచ్చిన తల్లులఖాతాల్లోకి, జాయింట్ ఖాతాల్లోకి కాకుండా గతంలో తమ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన విధానానికి అనుగుణంగా విద్యార్థుల(యాజమాన్య) ఖాతాల్లోకి నమోదు చేయాలని స్పష్టం చేసినట్లు తెలిపారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంటు నిధుల విషయంలో విద్యామంత్రి నారా లోకేష్ తీవ్రంగా స్పందించి చర్యలు తీసుకున్నారని తెలిపారు.ఆయన ఈ అంశాలపై కళాశాల యాజమాన్యాలతో సంప్రదింపులు జరిపారన్నారు.అధికారులను ఇందుకు అనుగుణంగా సమాయత్తం చేసారన్నారు. విద్యార్థుల ఫీజు రీయుంబర్స్‌మెంటు విషయంలో గత ప్రభుత్వం కళాశాల యాజమాన్యాలను అన్నివిధాలుగా ఇబ్బంది పెట్టిందన్నారు. >>2



ఆదివారం విజయవాడలో జరిగిన హైందవశంఖారావం మహాసభలో గణపతి సచ్చిదానందస్వామి, చిన్నజీయర్‌స్వామి, మిలింద్ శ్రీకాంత్ తదితరులు

# 10నుండి తిరుమల వైకుంఠద్వార దర్శనం

### ఆన్‌లైన్‌లో పదిరోజులకు 1.59లక్షల టిక్కెట్లు

### ఆఫ్‌లైన్‌లో పది రోజులకు 4లక్షలు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీకి చర్యలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోపల ఉన్న వైకుంఠద్వారదర్శనం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం చక్కటి ఏర్పాట్లు పూర్తిచేసింది. పదిరోజుల పాటు ఆలయంలో వైకుంఠద్వార దర్శనాలు తెరచి ఉంచి సామాన్యభక్తులకు ముక్తిమార్గం ప్రవేశం కల్పించనున్నారు. వైఖానస ఆగమోక్తం ప్రకారం నిత్యకైంకర్యాలు జరుగుతున్న తిరుమల ఆలయంలో ధనుర్మాసంలో ఈనెల 10వతేదీ శుక్రవారం వైకుంఠఏకాదశి,11న ద్వాదశిఘడియలతో బాటు అదనంగా మరో ఎనిమిదిరోజులు వైకుంఠద్వారదర్శనం కల్పించనున్నారు. ఇందుకుగాను ఇప్పటికే ఆన్‌లైన్‌లో శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలు 19,500 టిక్కెట్లు, ఎస్ఇడి 300 రూపాయలు టిక్కెట్లు 1.40లక్షలు టిక్కెట్లు భక్తులు అందుకున్నారు. ఇంకా సామాన్యభక్తుల కోసం 9వతేదీ గురువారం ఉదయం 5గంటలకు తిరుపతిలోని 87కౌంటర్లలో రోజుకు 40వేల ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు మూడురోజులుకు సంబంధించి ఒకేసారి 1.20లక్షలు జారీ చేసేలా కార్యాచరణ సిద్ధం చేశారు. రోజుకు సరాసరి 60వేలనుండి 80వేలమంది వరకు భక్తులకు వైకుంఠద్వార దర్శనం చేయించాలనేది టిటిడి అధి >>2

# ఆలయాలను ఆదుకుందాం

### వాటికి స్వయంప్రతిపత్తి ఇవ్వాలని పలువురు ప్రముఖ పీఠాధిపతుల డిమాండ్

### విజయవాడలో ఘనంగా 'హైందవశంఖారావం'

### అన్యాక్రాంతమైన భూములు తిరిగి ఆలయాలకు అప్పగించాలి

### ఆలయాల పరిరక్షణకు అంతాకదలాలి: స్వామి గణపతి సచ్చిదానంద

### 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేయాలి: చినజీయర్ స్వామి



ఆదివారం విజయవాడలో జరిగిన హైందవశంఖారావం సభకు హాజరైన ప్రజలు

**గన్నవరం, జనవరి 5, ప్రభాతవార్త :**దేశరక్షణ ధర్మపరిరక్షణే ధ్యేయంగా హిందువులు అందరూ పోరాడాలని హైందవశంఖారావం సభకు హాజరైన స్వామీజీలు అందరూ ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. ఆలయాల పరిరక్షణ, హిందూధర్మరక్షణ కోసం విశ్వహిందూ పరిషత్ చేపట్టిన హైందవశంఖారావం ఆదివారం కృష్ణాజిల్లా, గన్నవరం విమానాశ్రయం సమీపంలోని కేసరపల్లి గ్రామం పరిధిలో విజయవంతం అయ్యింది. అయోధ్య రామమందిరం మోడల్‌లో నిర్మించిన వేదికపై ముందుగా భారతమాత చిత్రపటానికి పూల మాలలువేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఈకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమానికి రెండు తెలుగురాష్ట్రాల్లోని సుమారు 150మంది మఠాధిపతులు, పీఠాధిపతులు, స్వామీజీలు హాజరయి ప్రసంగించారు. ఈసందర్భంగా గణపతి సచ్చిదానందస్వామి మాట్లాడుతూ 5వేల సంవత్సరాల క్రితమే హిందూ మతం ఉందన్నారు. హిందూ దేశంలో పుట్టడం గర్వంగా భావించాలని, పురాతన ప్రాశస్త్య ఆలయాలను పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జనవరి 1వతేదీ న్యూఇయర్ >>2



## రబీ సీజన్‌కు సమృద్ధిగా ఎరువులు

### మంత్రి అచ్చెన్నాయుడు


**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి రబీ సీజన్ పంట కాలానికి అవసరం మేరకు అన్ని రకాల ఎరువులను లక్ష్యానికి మించి కేంద్రం కేటాయించిందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు తెలిపారు. అందుగాను కేంద్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేటాయింపుల్లో ముఖ్యంగా దేశీయంగా తయారయ్యి సరఫరాకు అందు బాటులో వుండే స్వదేశీ యూరియాను ఒక లక్ష టన్నుల మేర కేటాయింపు జరిగిందన్నారు.ఇంత మొత్తంగా యూరియా కేటాయింపు చేయడంలో పూర్తి స్థాయి సహకారం ,చొరవ చూపి కేంద్ర ప్రభుత్వం అధికారులతో సమన్వయం చేసుకుంటూ కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకీలకంగా వ్యవహరించారన్నారు. >>2

# కొత్త వైరస్ కేసులు లేవు

### ఆందోళన చెందవద్దన్న ప్రజారోగ్యశాఖ

**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో హెచ్ఎంపివి కేసులు లేవు,వైరస్ పట్ల ఆందోళన చెందాల్సిన అవసరమేమీ లేదని ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి తెలిపారు. చైనాలో గుర్తించిన మరో కొత్తవైరస్ హెచ్ఎంపివి (హ్యూమన్ మెటా న్యూమో వైరస్)కి సంబంధించిన కేసులు రాష్ట్రంలో ఎక్కడా లేవని ఆదివారం డాక్టర్ పద్మావతి విడుదల చేసిన ప్రకటనలో స్పష్టంచేశారు. ఈ వైరస్ కారణంగా ప్రజలెవరూ భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. న్యూమో విరిలే కుటుంబానికి చెందిన ఈ వైరస్ కరోనా వైరస్ తరహాలోనే ఒకరి నుండి మరొకరికి సంక్రమిస్తుందని ఆమె తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధకశక్తి తక్కువగా వున్న వారిపై ఈ వైరస్ ప్రభావం ఎక్కువగా వుంటుందన్నారు. వైరస్ సోకిన వారి దగ్గు, తుమ్ముల వల్ల వెలువడే తుంపర్ల ద్వారా, వారితో సన్నిహితంగా మెలగటం, కరచాలనం, స్పర్శ వంటి చర్యల ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుందని ఆమె వివరించారు. పాత్రలపై వైరస్ ఉన్నట్లయితే, తాకిన తరువాత అదే చేతితో నోరు, ముక్కు, కళ్లను తాకటం ద్వారా మన శరీరంలోకి ఈ వైరస్ వ్యాపిస్తుందని నిపుణులు నిర్ధారించినట్లు ఆమె పేర్కొన్నారు. వైరస్ సోకిన తరువాత వ్యాధి లక్షణాలు 3 నుండి 10 రోజులలోగా బయటపడతాయన్నారు. హెచ్ఎంపివి సోకిన వారికి సాధారణ జలుబు (ఫ్లూ) లాంటి లక్షణాలు వుంటాయన్నారు. దగ్గు, ముక్కు దిబ్బెడ, ముక్కుకారడం, గొంతు నొప్పి, శ్వాస సంబంధిత సమస్యలు కూడా కన్పిస్తాయని ఆమె తెలిపారు. కొన్నిసార్లు న్యూమోనియా, బ్రాంకైటిస్ (ఆస్తమా) వంటి శ్వాసకోశ సమస్యలకు కూడా ఇది దారి తీస్తుందన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ వ్యాధి నిరోధకశక్తి తక్కువగా వున్న వారిలో ఈవైరస్ తీవ్ర అనారోగ్యాన్ని కలిగిస్తుందన్నారు. వైరస్ వ్యాప్తిని నిరోధించడానికి కోవిడ్ సమయంలో పాటించిన తరహాలోనే జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు.

20 సెకన్ల పాటు సబ్బు నీటితో తరచూ చేతులను శుభ్రంగా కడుక్కోవడం,దగ్గినపుడు, తుమ్మినపుడు, నోటిని, ముక్కుని చేతిరుమాలుతో అడ్డు పెట్టుకోవాల న్నారు. రద్దీగా వుండే ప్రదేశాలకు దూరంగా వుం డటం, వాడిన వస్తువులను ఇతరులతో పంచు కోకుండా వుండటం వంటి చర్యలతో పాటు తగినంత పౌష్టికాహారం, మంచినీరు తీసుకోవాలని, తగినంత నిద్రపోవాలని ఆమె సూచించారు.

6-1pg2exHMNWJQE.qxd:6-1pg2exHMNWJQE.qxd 1/1/02 7:46 AM Page 1





ఆదివారం ఢిల్లీలో ఎన్‌సిసి రిపబ్లిక్‌డే క్యాంప్‌ను ప్రారంభిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# ఫీజు రీయింబర్స్ చేస్తున్నాం

>> ఈ అంశాన్ని తమ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించిందన్నారు.అందుకు ఫీజుల రీయింబర్స్‌మెంటును యాజమాన్యాల ఖాతాలకు విడుదల చేస్తున్నామన్నారు.రీయింబర్స్‌మెంటు నిధులు విడుదల కాలేదని,యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బంది పెడితే సహించమన్నారు.కచ్చితంగా తమ ప్రభుత్వం మాట మీద నిలబడుతుందని తెల్చిచెప్పారు. ప్రభుత్వ ఆలోచన విధానాలకు అనుగుణంగా అధికారులు వ్యవహరించాలని సీఎం చంద్రబాబు "ఎక్స్" వేదికగా చేసిన మరో పోస్టులో స్పష్టం చేసారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి, ఎటువంటి సంక్షోభాలను ఎదుర్కొంటుందనే అంశంపై అధికారులు స్పష్టత కలిగి ఉండాలన్నారు.వీటన్నింటిని అధిగమించి ఒక స్పష్టమైన విధానంతో ప్రభుత్వం సంక్షేమాభివృద్ధి దిశలో తీసుకుంటున్న చర్యలకు సహకరించాలన్నారు. అమరావతి నిర్మాణం,పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేయడంలో అధికారుల అలసత్వం కన్పించకూడదన్నారు. అధికారుల సహకారంతోనే ఆరు నెలల కాలంలో అభివృద్ధి దిశలో ఆత్మస్థైర్యంతో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు.ఈ రకమైన సహకారం,ప్రజాసంక్షేమ కార్యక్రమాలు,రాష్ట్ర ఆర్థిక సుస్థిరత విషయంలో అన్ని సమయాల్లో ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు, చేపట్టే కార్యక్రమాలు, తీసుకునే నిర్ణయాలపై ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారం ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు వారి అభిప్రాయాల మేరకు నడుచుకోవాలనుకుంటోంది. దీనిలో భాగంగా ఇకపై ప్రభుత్వం అమలు చేసే పథకాలపై ఫోన్లు చేయడం ద్వారా ఆయా కార్యక్రమాల అమలు తీరును తెలుసుకోనుంది. లబ్ధిదారులకే నేరుగా కంప్యూటర్ బేస్డ్ ఫోన్ కాల్స్ ద్వారా ఆ పథకం వల్ల ప్రయోజనం, దాని అమలు, సేవల్లో నాణ్యత వంటి అంశాలపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోనుంది. మంచి పాలనకు, నాణ్యమైన ప్రభుత్వ సేవలు అందించే కార్యక్రమంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. ఐవిఆర్ఎస్ విధానం ద్వారా వచ్చే ఖచ్చితమైన అభిప్రాయాల ద్వారా గతంలో మంచి ఫలితాలు సాధించిన సందర్భాలు ఉన్నాయి.



ఆదివారం న్యూఢిల్లీలో డాక్టర్ మురళీమనోహర్‌జోషిని పరామర్శించడానికి వచ్చిన కేంద్రహోంమంత్రి అమిత్‌షా,రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

# రబీ సీజన్‌కు సమృద్ధిగా ఎరువులు

>>పంటలకు యూరియా అవసరం ఏర్పడిన సరైన సమయములో యూరియాను కేటాయింప చేసినందుకు రామ్మోననాయుడుకు అభినందనలను అచ్చెన్నాయుడు తెలిపారు . ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సంచాలకులు డిల్లీరావు తగిన సూచనలను మంత్రి అచ్చెన్ననాయుడు చేసారు.ప్రస్తుత పంట పరిస్థితులకు వినియోగం ఎక్కువగా వున్న యూరియా ను రైతులకు అవసరం మేరకు అందించాలని ఆదేశించారు.యూరియాను రాష్ట్రానికి సమృద్ధిగా కేటాయించిన దృష్ట్యా, రైతులకు వారికి సకాలంలో అందించటానికి పంపిణీ ఏర్పాట్లు చేయవలసినదిగా కోరారు .తద్వారా ఎరువులు అందుబాటులో వుండే దృష్ట్యా వ్యాపారులు ఎక్కువ ధరలకు అమ్మటం కానీ ,నల్ల బజారుకు తరలించడం వంటి వాటిని నిరోధించవచ్చని తెలిపారు.

# పాఠశాల విద్యార్థులకు త్వరలో కళ్లద్దాలు పంపిణి

## 45యేళ్లు పైబడిన గ్రామీణులకు ఉచితకంటి పరీక్షలు: ఆరోగ్యమంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,,జనవరి 5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో 5 నుండి 15 ఏళ్ల మధ్య వయసు గల పాఠశాల విద్యార్థులకు 90 వేల కళ్లద్దాలను పంపిణీచేసేందుకు చర్యలు తీసు కోవాలని వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సం క్షేమ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. నియోజకవర్గాల స్థాయిలో పంపిణీకి ఏర్పాట్లు చేయాలని, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమాల్ని నిర్వహించాలని మంత్రి సూచిం చారు. 45 ఏళ్లు పైబడిన గ్రామీణులందరికీ ఉచిత కంటి పరీక్షల్ని చేసేందుకు కార్యాచరణ రూ పొందించాలని మంత్రి ఆదేశించారు. నేత్రదానాన్ని ప్రోత్సహించేలా ప్రజల్లో అవగాహన కల్పిం చాలని, జిల్లాల్లోని అన్ని చోట్లా కార్నియాల సేక రణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచిం చారు. నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం) కింద అమలవుతున్న పలు కార్యక్రమాలపై వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మంత్రి సమీక్ష నిర్వ హించారు. ఇందుకు సంబంధించిన సమాచార పత్రాన్ని మీడియాకు విడుదల చేసారు. కార్య క్రమంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీ షనర్ మరియు నేషనల్ హెల్త్ మిషన్ ఎం.డి వాకాటి కరుణ కార్యక్రమాలు అమలవుతున్న తీరును పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. జనాభా పెరుగుదలకు వైద్య ఆరోగ్య శాఖ తరఫున ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. కేంద్రప్రభుత్వం నుండి వచ్చే నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం) నిధుల్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్‌హెచ్ ఎం కార్యక్రమాలన్నీ క్షేత్ర స్థాయిలో అమలయ్యేలా పటిష్టమైన చర్యల్ని తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ పథకాలు, కార్యక్రమాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముద్రించే కరపత్రాలు, పోస్టర్లను కేవలం ఆసుపత్రుల గోడలకు పరిమితం కాకుండా క్షేత్ర స్థాయిలోకి వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వీడియోలు, రేడియో జింగిల్స్ వంటివి సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారం చేయాల న్నారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. నీటి సంబంధిత వ్యాధులు ప్రబలకుండా పటిష్టమైన చర్యల్ని తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ విజయ గాథల్ని (పాజిటివ్ స్టోరీస్) మీడియాకు వివరించాలన్నారు. సికిల్ సెల్ ఎనీమియాను నియంత్రిం చాలన్నారు. గర్భిణిలు, బాలికల్లో రక్త హీనత పై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. సాంక్రమిక, అసాంక్రమిక వ్యాధుల పట్ల సర్వే కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. ముఖ్యంగా మహిళల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. మానసిక సమస్యలకు సంబంధించి టెలీమానస్‌కు ఎటువంటి కాల్స్ వస్తున్నాయని ఈ సందర్భంగా మంత్రి ఆరా తీశారు. ఫిర్యాదు లొచ్చిన 24 గంటల్లో రిపేర్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్, ఎన్ ఎహెచ్ ఎం సిఎఓ గణపతిరావు, ఎడీలు, డీడీలు, ప్రోగ్రాం ఆఫీసర్లు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

# 4 లక్షల పాస్‌పోర్టుల జారీయే లక్ష్యం

## విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి శివహర్ష

**విజయవాడ, జనవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయ పరిధిలో గత ఏడాది పాస్‌పోర్టుల జారీ, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ సేవలతో కలిపి 3.23 లక్షల దరఖాస్తులు పరిష్కరించామని ఆ కార్యాలయ అధికారి శివహర్ష తెలిపారు. ఈ సంవత్సరం 4 లక్షల దరఖాస్తులు పరిష్కరించేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు. విజయవాడ సేవా కేంద్రంలో ప్రయోగాత్మకంగా ప్రతి బుధవారం అదనంగా 200 సాధారణ, 50 తత్కాల్ అపాయింట్‌మెంట్లు పెంచాం. కార్యాలయ పనులు పూర్తయితే నిత్యం వీటిని అదనంగా పెంచుతాం. ఇప్పటికే ఆలస్యంగా అపాయింట్‌మెంట్లు ఉన్న దరఖాస్తుదారులు అధికారిక వెబ్‌సైట్ లో వారి ఐడీతో రీషెడ్యూల్ చేసుకుంటే కొంత ముందుగానే దొరుకుతాయి. రికార్డుస్థాయిలో మూడురోజుల్లో పోలీస్ పరిశీలన పూర్తయ్యేలా ఏపీ డీజీపీ సహకారం అందిస్తున్నారు. ప్రింటింగ్ కేంద్రం విజయవాడలో ఏర్పటుకావడంతో ఎప్పటికప్పుడు పాస్‌పోర్టుల ప్రింటింగ్ జరిగేలా, మరుసటి రోజు పోస్టల్‌శాఖ ద్వారా డిస్పాచ్ అయ్యేలా చూస్తున్నాం. తత్కాల్ ఆపాయింట్‌మెంట్లకు పోలీస్ పరిశీలన పూర్తియిన 3,4 రోజుల్లో, సాధారణ అపాయింట్‌మెంట్లకు 10,15 రోజుల్లో పాస్‌పోర్టులు డెలివరీ చేయగలుగుతున్నాం. పాస్‌పోర్టు గ్రీవెన్స్ సెల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చాం. దీనికి హెల్ప్‌లైన్ నంబరు 0866-2445566 కేటాయించాం. దరఖాస్తుదారులెవరైనా ఈ నంబరుకు కాల్ చేస్తే మార్గదర్శనం చేస్తాం. ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయంలో విచారణ డెస్క్ అందుబాటులో ఉంది. బుధవారం మినహా సోమ, మంగళ, గురు, శుక్రవారాల్లో ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 12.30 గంటల మధ్య దరఖాస్తుదారులు నేరుగా సంప్రదించవచ్చు. తిరుపతి పాస్‌పోర్టు సేవాకేంద్రాన్ని విస్తరించి, అక్కడ కూడా అపాయింట్‌మెంట్లు పెంచేలా సన్నాహాలు చేస్తున్నాం.విజయవాడలోని పాస్‌పోర్టు సేవాకేంద్రం విస్తరణ, మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతో అపాయింట్‌మెంట్లనుపెంచేందుకు అవకాశంఏర్పడిందని చెప్పారు. శివహర్ష మీడియాకు విడుదల చేసిన సమాచార ప్రకటనలో తెలిపారు.

# 10నుండి తిరుమల వైకుంఠ ద్వార దర్శనం

>>.కారుల అంచనా. ఈ ఏడాది కూడా తిరుమల ఆలయంలో ఈనెల 10వతేదీ నుండి 19వ తేదీ వరకు వైకుంఠద్వారదర్శనం పదిరోజులు కల్పించేలా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు నిర్ణయించిన విషయం విదితమే. ఈ పదిరోజుల పాటు తిరుమలేశుని ఆలయంలో ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాంగులు,వృద్దులు, ఎన్ఆర్ఐలు దర్శనాలను రద్దుచేశారు. తిరుమలకు వచ్చే భక్తులు తిరుపతిలోనూ గదులు పొంది వసతి సౌకర్యం కల్పించుకోవాలని, పదిరోజులు ప్రోటోకాల్ విఐపిలకు పరిమితంగా మాత్రమే బ్రేక్ దర్శనం ఇవ్వబడుతుందని, సిఫార్సులు చెల్లవని టిటిడి పేర్కొంది.

**టిక్కెట్,టోకెన్‌తోనే వైకుంఠద్వార దర్శనం:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 10వతేదీ నుండి 19వతేదీ వరకు పదిరోజులపాటు తెరచివుంచే వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి టిక్కెట్లు, టోకెన్లు ఉంటేనే వైకుంఠద్వార దర్శనం కల్పిస్తారు. లేకుంటే భక్తులు తిరుమలకు చేరుకుని ఆలయం వరకే పరిమితం కావాల్సి ఉంటుంది. ఈ దర్శనాలు పూర్తిగా భక్తులకు మహాలఘు(జయవిజయుల వరకే)దర్శనం మాత్రమే కల్పిస్తారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,ఆలయ అధికారులు సమన్వయంతో స్వయంగా పర్యవేక్షణ చేస్తున్నారు.

**ఆ పదిరోజులు నేరుగా కొండకు వస్తే నో 'దర్శనం':**

జనవరి 10వతేదీ నుండి 19వరకు పదిరోజులపాటు పవిత్రమైన వైకుంఠద్వార దర్శనం సామాన్యభక్తులకు కూడా కల్పించాలని టిటిడి వ్యూహం రచించింది. అందుకు తగ్గట్లు ఆఫ్‌లైన్‌లోనూ రోజుకు 40వేల టోకెన్లు జారీచేయనున్నారు. అయితే ఎవరైనా సామా న్యభక్తులు, ధనవంతులు టిక్కెట్లు,టోకెన్లు లేకుండా నేరుగా ఆ పదిరోజులు తిరుమలకు వస్తే ఆలయం లోనికి ప్రవేశించే అవకాశంలేదు. పైగా ఈ విషయం చాలామంది భక్తులకు నిరాశే కలిగిం చనుంది.సాధారణ రోజుల్లో రోజువారీగా సాధారణ సర్వదర్శనం కల్పించే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఈ పదిరోజులు ఆ దర్శనాలను పూర్తిగా రద్దుచేయడం తెలిసిందే.



ఆదివారం విజయవాడలో జరిగిన హైందవశంఖారావం సభలో పరస్పరం అభివాదం చేసుకొంటున్న గణపతి సచ్చిదానందస్వా మి, చిన్నజియర్ స్వామి

# ఆలయాలను ఆదుకుందాం

>> వేడుకుల జరుపుకోవటం సరికాదని హిందువులు అందరూ ఉగాది వేడుకలు జరుపుకోవాలని సూచించారు. కేకులు కోయటం, దీపాలు ఆర్పటం మన సంస ృతి కాదని యువతకు చురకలు వేసారు. శివానందసరస ్వతి మాతీజీ మాట్లాడుతూ హిందూ మతం అనేది జీవన విధానంగా పేర్కొన్న ఆమె అతిసహనం వల్ల హిందూ మతం ప్రమాదంలో పడిందన్నారు. సహనానికి ఓహద్దు ఉండాలని ప్రస్తుతం ధర్మ పరిరక్షణకు అందరు ముందుకు రావాల్సి న అవసరం ఉందని పిలుపునిచ్చారు. శివస్వామి గోమాత విశిష్టతను వివరిస్తూ మన వేదాల్లో 1331 సార్లు గోమాత ప్రస్తావన ఉందని గుర్తు చేసారు. గోవును కాపాడుకోవాలని గోమాతను జాతీయప్రాణిగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సనాతన ధర్మం నిలబడితేనే ప్రపంచం మనుగడ సాగిస్తుందని, లేకుంటే ప్రపంచానికి మనుగడలేదని హెచ్చరించారు. త్రిదండి చిన్నజియర్‌స్వామి మాట్లాడుతూ మనసుని రీచార్జీచేసే కేంద్రం ఆలయమని, ఆలయ వ్యవస్థ సక్రమంగా లేకుంటే మనిషి మానసికస్థితి మారిపోతుందన్నారు. ఆలయాల ప్రాశస్త్యాన్ని గ్రహించిన రాజులు, జమిందారులు లక్షల ఎకరాల భూములు, విలువైన వజ్రవైఢూర్యాలు, ఆభరణాలను ఆలయలకు ఇచ్చారని గుర్తుచేసారు. ప్రజల జీవనంతో ముడిపడిన ఆలయాల నిర్వహణను ధర్మాల గురించి ఏమాత్రం అవగాహనలేని అధికారులు నిర్వహించటం దారుణమన్నారు. ఆలయాల్లో జరిపే పూజలు, ఆచార వ్యవహారాలు, ఆరాధన శాస్త్ర ప్రకారం పండితులు చెప్పిన విధంగా జరగాలని డిమాండ్ చేసారు. ఆలయాలకు వేస్తున్న కమిటీలు రాజకీయనాయకుల చెప్పుచేతల్లో ఉండటాన్ని అయన తప్పుపట్టారు. టిటిడి పాలకమండలి అధ్యక్షులు తన హయాంలో 4.5లక్షల మందికి విఐపి దర్శనాలు చేయించటం దారుణమని ఆవేదన వ్యక్తం చేసారు. డబ్బున్న వాళ్లకే దేవుడు అన్నట్లుగా కమిటీలు అధికారులు చిత్రీకరించి మత మార్పిడులకు పరోక్షంగా కారణమవుతున్నారని మండిపడ్డారు. ఆలయాల ఆస్థులు ఎన్ని చేతులు మారినా ఆలయాలకే స్వంతం అంటూ 1996లో సుప్రీంకోరు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని ప్రభుత్వాలను జియర్‌స్వామి డిమాండ్ చేసారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాలకు కలిపి సుమారు 15లక్షల ఎకరాల భూములు ఉండేవని ప్రస్తుతం 4.5లక్షల ఎకరాలు మాత్రమే మిగిలిందని, అన్యాక్రాంతం అయిన వాటిని స్వాధీనం చేసుకుని ఆలయాలకు అప్పగించి ఆలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తే దర్శనాలకు డబ్బులు వసూలు చేయాల్సి న అవసరం ఉండదని అభిప్రాయం వ్యక్తం చేసారు. ఈదిశగా అందరూ కలిసి ఉద్యమిస్తే హిందూ మతాన్ని పరిరక్షించుకోవచ్చని జియర్‌స్వామి పేర్కొన్నారు. విహెచ్‌పి అంతర్జాతీయ సంఘటన ప్రధాన కార్యదర్శి మిలింద్ శ్రీకాంత్ పరండే మాట్లాడుతూ ప్రభుత్వాల నుండి దేవాలయాల విముక్తి దేశవ్యాప్తంగా జరగాలని కోరారు. ఈకార్యక్రమానికి ముందే రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, బిజెపి నాయకుల్ని కలిసి ఆలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా అనేక ఆలయాలను విదేశీశక్తులు ధ్వంసం చేసాయని, మరికొన్ని ఆలయాలను స్వాధీనం చేసుకున్నాయని చెప్పారు. దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలు మాత్రమే కాదని శక్తికేంద్రాలని ఆయన పేర్కొన్నారు. ఈసభ విజయవంతం కావటం పట్ల సంతోషం వ్యక్తం చేసారు. అంతకు ముందు మాట్లాడిన సినీగేయరచయిత అనంత శ్రీరామ్ హిందూ దర్మాన్ని హననం చేస్తూ సినిమాలు తీస్తున్నారని ఇటువంటి సినిమాలని ప్రోత్సహించటం సరికాదన్నారు. ఇటువంటి సినీరంగంలో ఉంటున్నందుకు అందరిని క్షమపణలు కోరారు. ఈకార్యక్రమంలో ఆయోధ్యరామాలయం ట్రస్ట్ నిర్వాహకులు, యంపి పురందేశ్వరి, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, విహెచ్‌పి నాయకులు గోకరాజు గంగరాజు, అలోక్‌కుమార్, వెంకటేశ్వర్లు, సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో భరతమాతకు హారతి ఇచ్చారు.

**దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని డిక్లరేషన్ :** హిందూ దేవాలయాలకు స్వయంప్రతిపత్తి కల్పించాలని, వినాయకచవితి దసరా వేడుకల్లో ఆంక్షలు తొలగించాలని, హిందూదేవాలయాలపై దాడులు నిరోధించాలని, దాడులు చేసేవారిని కఠినంగా శిక్షించాలని, హిందూ ఆలయాల్లో అన్యమతస్తులను తొలగించాలని, హిందూవులను ట్రస్ట్‌బోర్డు మెంబర్లుగా నియమించాలని, దేవాలయాల నిధులు ఇతర కార్యక్రమాలకు మళ్ళించవద్దని, ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడటంతోపాటు, ఆన్యాక్రాంతం అయిన వాటిని తిరిగి స్వాధీనం చేసుకుని ఆలయాలకు అప్పగించాలంటూ హైందవశంఖారావంలో విశ్వహిందూ పరిషత్ డిక్లరేషన్ చేసారు.

హైందవశంఖారావం సభకు లక్షలాదిమంది హిందువులు రాకతో సభాప్రాంగణం జనసంద్రంగా మారింది. రెండు తెలుగురాష్ట్రాల నుండి పెద్దసంఖ్యలో హిందువులు హాజరుకావటంతో సభ విజయవంతం అయ్యింది. గన్నవరం, కేసరపల్లి రహదారులన్నీ జనసంచారంతో కిటకిటలాడాయి. ఈసభకు హాజరైన వారు ఎండను సైతం లెక్కచేయకుండా చివరి వరకు కదలకుండా కూర్చోవటం విశేషం. సభకు వచ్చిన వాహనాలతో జాతీయరహదారిపై ట్రాఫిక్ అంతరాయం కలిగింది.

## వారం - వర్జ్యం

తేది : 06-01-2025, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
సప్తమి సా.6.24
ఉత్తరాభాద్ర రా.7.05
వర్జ్యం : ఉ.6.27-7.58
దు.మ.12.43-1.28, 2) మ.2.57-3.42
శుభసమయం : ఉ.9.40-10.15,
సా.3.40-4.15
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** కళా సాంస్కృతిక సాంప్రదాయ కార్యక్రమాలలో పాల్గొంటారు. ధనలాభం.

**వృషభం :** ఇతరులతో మాట్లాడేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించండి. ప్రయాణాలు.

**మిథునం:** చెల్లించవలసినవి, రావలసినవి మొదలయిన ఆర్థిక అంశాలపైన దృష్టిని సారిస్తారు.

**కర్కాటకం:** లీజులు, లైసెన్సులు పొడిగించబడతాయి. ప్రయాణాలలో నున్న పెద్దల మాట మరువవద్దు.

**సింహం:** వివాహాది విషయాలలో తామరాకు మీద నీటి బిందువు వలె వ్యవహరిస్తారు.

**కన్య :** వృత్తి, ఉద్యోగములలో స్థలమార్పిడి కాని, ప్రమోషన్ కాని ఉండవచ్చు. వస్తుసేకరణ.

**తుల :** జాయింట్ వ్యవహారాలలో జాగ్రత్త అవసరం. అజీర్తి వంటివి స్వల్పంగా ఇబ్బంది కలిగిస్తాయి.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో తోటివారి సహాయ సహకారములు మీకు అందుతాయి.

**ధనుస్సు:** దూరప్రాంతాలలోని మిత్రులను కలిసి లాభపడతారు. చర్చలలో పాల్గొంటారు.

**మకరం:** భగవంతుని మీద భారం వేసి ఒక కీలక నిర్ణయాన్ని అమలుచేయ నిశ్చయించుకుంటారు.

**కుంభం:** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపైన ఈ రోజు దృష్టిని సారిస్తారు.

**మీనం :** స్థిరాస్తులు కొనుగోలు, కట్టడాలు మొదలైన విషయాలు నెమ్మదిగా సానుకూలపడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND
Results of 05/01/2025
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 229613
2nd Prize Rs.7000/- 90451
3rd Prize Rs.3500/-
03431 06016 18409 26151 61303
63477 65967 75235 80576 80964
4th Prize Rs.200/-
0201 0218 1863 2540 2864
3107 3681 4035 6760 7971
5th Prize Rs.100/-
0860 1822 3237 6249 7717
7978 8310 8624 8928 8995
6th Prize Rs.50/-
0064 1586 2909 4666 7023 8935
0080 1653 3266 4676 7024 9073
0228 1811 3290 4704 7060 9134
0300 1871 3362 4749 7082 9167
0325 2019 3409 4991 7226 9344
0377 2074 3529 5155 7252 9403
0389 2121 3596 5164 7309 9425
0684 2195 3718 5209 7378 9481
0783 2243 3731 5339 7387 9605
0825 2303 3929 5416 7484 9628
0837 2428 4071 5668 7580 9758
0844 2580 4197 5834 8155 9763
0988 2613 4255 6089 8266 9797
1198 2673 4385 6218 8426 9872
1389 2714 4584 6251 8430 9884
1400 2726 4635 6910 8550
1530 2770 4646 6972 8663

**SINGAM SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 449468
2nd Prize Rs.7000/- 28275
3rd Prize Rs.3500/-
04176 09642 31143 58755 65808
70131 74304 79315 88874 96715
4th Prize Rs.200/-
0055 0165 4350 5363 5885
6635 7692 8724 8887 9055
5th Prize Rs.100/-
1649 2498 3703 5049 5656
6692 6820 7093 8056 8595
6th Prize Rs.50/-
0034 1542 3197 5043 6368 8129
0120 1719 3490 5057 6672 8152
0191 1773 3544 5073 6709 8188
0319 2164 3551 5126 6771 8321
0553 2404 3647 5204 6849 8383
0613 2502 3895 5243 6866 8739
0673 2522 3938 5333 6931 9117
0852 2551 4017 5400 7035 9203
0859 2563 4252 5621 7063 9214
1024 2604 4458 5682 7077 9250
1033 2659 4518 5906 7327 9529
1036 2866 4671 5942 7527 9555
1173 3023 4757 6039 7577 9799
1225 3102 4876 6120 7959 9896
1327 3126 4965 6168 7994 9948
1337 3167 4976 6261 7996
1463 3193 5036 6339 8107

**KUIL SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 936558
2nd Prize Rs.7000/- 06033
3rd Prize Rs.3500/-
14176 21901 26031 28255 49253
50661 62934 81012 85020 89686
4th Prize Rs.200/-
1537 2245 6503 6517 7318
8475 8874 8885 9881 9928
5th Prize Rs.100/-
2031 4327 5344 5637 6389
6412 7415 8419 8758 9289
6th Prize Rs.50/-
0060 2433 3447 4600 6716 8484
0496 2439 3467 4995 6905 8503
0597 2481 3489 5080 6957 8605
0701 2484 3492 5553 7118 8873
0727 2529 3527 5630 7294 8929
0961 2577 3554 5825 7492 9266
1019 2677 3719 5955 7508 9279
1190 2897 3770 5977 7647 9443
1201 2959 3850 6147 7861 9491
1282 3052 4004 6219 7887 9511
1551 3166 4028 6254 8011 9537
1642 3305 4149 6341 8038 9592
2047 3309 4162 6448 8103 9725
2199 3313 4279 6573 8205 9781
2298 3381 4390 6604 8290 9879
2349 3405 4404 6606 8322
2407 3419 4495 6647 8372

**ROSA SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 492420
2nd Prize Rs.7000/- 51868
3rd Prize Rs.3500/-
19627 20886 31697 51457 57715
63254 70098 79759 94408 99591
4th Prize Rs.200/-
2867 3216 3492 3716 3760
5897 5915 8476 8843 9542
5th Prize Rs.100/-
0858 1100 2716 3270 3398
4913 6219 6313 6564 7307
6th Prize Rs.50/-
0013 1341 3143 4301 6138 8493
0096 1388 3160 4500 6218 8591
0199 1489 3162 4516 6421 8612
0281 1731 3297 4526 6686 8682
0368 1935 3326 4736 6687 8715
0545 1937 3474 4774 6741 8767
0572 1990 3510 4999 6998 8827
0621 2278 3797 5015 7070 9043
0810 2422 3806 5188 7427 9052
0916 2587 3832 5285 7445 9071
1061 2683 3935 5303 7469 9334
1073 2870 3945 5324 7479 9407
1104 2902 4054 5426 7496 9662
1191 2958 4123 5445 7899 9667
1199 3080 4156 5757 7957 9812
1254 3081 4204 5964 8081
1338 3123 4259 6067 8327

**DEAR SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 627256
2nd Prize Rs.7000/- 63896
3rd Prize Rs.3500/-
14355 34450 45837 52226 65615
66034 84411 84823 95310 95609
4th Prize Rs.200/-
1111 1725 5661 5982 7219
7365 7446 7568 8056 8072
5th Prize Rs.100/-
1119 1904 2153 3151 4492
4901 5062 5515 6304 8640
6th Prize Rs.50/-
0049 1613 3287 4920 6259 7471
0072 1656 3310 4922 6346 7701
0104 1663 3421 5046 6437 7740
0124 1885 3471 5130 6519 7822
0171 1918 3592 5282 6522 8092
0187 1970 3729 5307 6587 8134
0254 1994 3736 5364 6619 8578
0261 2068 3754 5471 6672 8632
0929 2100 3828 5477 6807 8717
1106 2345 4066 5705 6820 8797
1165 2496 4202 5828 6849 8845
1214 2813 4224 5908 6864 8929
1225 2838 4460 5915 6891 9042
1332 2998 4527 6068 7126 9752
1421 3099 4648 6073 7279 9968
1434 3154 4772 6109 7310
1553 3257 4868 6163 7354

**THANGAM SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 755211
2nd Prize Rs.7000/- 06408
3rd Prize Rs.3500/-
05596 07691 11163 11663 19587
19717 20153 31492 76891 84633
4th Prize Rs.200/-
0020 0793 3039 3864 4299
5013 5466 6063 8106 9369
5th Prize Rs.100/-
1762 1797 2148 2314 2956
4155 5675 7826 8589 8671
6th Prize Rs.50/-
0001 1591 3789 5043 6814 8547
0100 1788 3822 5084 6822 8593
0147 1999 3949 5556 6849 8752
0178 2474 4012 5785 6922 8787
0180 2493 4034 5884 7003 8918
0352 2567 4045 5901 7019 8968
0354 2608 4082 5990 7021 9107
0394 2618 4092 6073 7113 9129
0603 2693 4145 6182 7274 9219
0727 2750 4389 6295 7496 9346
0828 2930 4562 6328 7822 9368
0831 3111 4658 6339 8022 9616
1216 3355 4808 6423 8037 9748
1313 3467 4817 6441 8119 9977
1493 3709 4821 6620 8134 9992
1558 3741 4856 6687 8373
1584 3771 4872 6739 8442

## THE GOVERNMENT OF BODOLAND
Results of 05/01/2025
M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 246483
2nd Prize Rs.7000/- 82989
3rd Prize Rs.3500/-
18690 31052 32131 43051 61827
61998 65603 68629 89146 98944
4th Prize Rs.200/-
1406 1797 2705 2772 3031
4306 6583 6749 8796 9048
5th Prize Rs.100/-
0732 0863 1721 1946 3973
4227 4625 5967 6552 9020
6th Prize Rs.50/-
0081 2482 3498 4906 6248 8147
0203 2494 3534 4959 6251 8166
0371 2541 3556 5084 6520 8252
0372 2644 3664 5085 6530 8274
0538 2664 3881 5179 6564 8416
0574 2704 4012 5306 6588 8448
0613 2777 4100 5735 6599 8516
0658 2782 4118 5858 7033 9072
1277 2816 4369 5865 7095 9127
1415 2837 4520 5883 7276 9130
1586 2996 4641 5909 7349 9237
1625 3038 4702 5978 7585 9260
1762 3104 4748 6055 7732 9672
1796 3284 4772 6085 7762 9845
2231 3371 4797 6089 7936 9993
2317 3473 4812 6162 8023
2329 3493 4839 6168 8103

**NALLANERAM SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 133355
2nd Prize Rs.7000/- 22719
3rd Prize Rs.3500/-
34150 37209 47375 48664 59683
65831 82760 82945 86265 86858
4th Prize Rs.200/-
0218 0923 3847 4023 4210
6770 7503 8678 9212 9488
5th Prize Rs.100/-
0880 3006 3167 3294 3503
5117 5139 5544 6462 8753
6th Prize Rs.50/-
0009 1937 2675 4551 6402 8070
0081 1958 2712 4639 6429 8109
0360 2024 2740 4681 6540 8191
0458 2075 2794 4736 6807 8252
0792 2100 2988 4815 7075 8408
0882 2110 3215 5007 7316 8557
0995 2257 3234 5124 7379 8644
1096 2263 3301 5292 7393 8714
1159 2265 3327 5353 7512 8917
1302 2278 3704 5418 7516 8957
1457 2348 3766 5575 7534 9258
1559 2409 3767 5669 7564 9453
1566 2458 3925 5728 7595 9654
1749 2509 4081 5736 7623 9945
1755 2543 4105 5803 7682 9951
1759 2546 4282 5952 7719
1888 2644 4324 6076 8023

**KUMARAN SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 326492
2nd Prize Rs.7000/- 76120
3rd Prize Rs.3500/-
00893 25133 36610 42498 46257
58284 62080 69982 79987 92662
4th Prize Rs.200/-
1750 3066 5498 6110 6712
7480 7844 8795 9556 9867
5th Prize Rs.100/-
1006 2025 2596 4231 4503
5224 6469 7157 8637 9096
6th Prize Rs.50/-
0082 1082 2139 4129 6056 8225
0097 1099 2318 4189 6203 8394
0119 1211 2586 4257 6225 8553
0179 1247 2800 4311 6295 8592
0204 1256 2839 4381 6317 8633
0262 1260 3127 4545 6380 8707
0291 1290 3189 4616 6413 8972
0473 1403 3242 4675 6437 9429
0507 1486 3508 4719 6463 9554
0548 1518 3568 4783 6535 9588
0573 1557 3570 5203 6705 9645
0585 1666 3607 5444 6770 9660
0588 1821 3678 5523 7028 9683
0646 1913 3835 5550 7529 9758
0671 1940 3954 5702 7541 9926
0968 1958 3958 5757 7696
1038 2036 4122 5992 7941

**VISHNU SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 534754
2nd Prize Rs.7000/- 52387
3rd Prize Rs.3500/-
09281 15111 18012 20252 37954
39053 41373 57806 69962 79469
4th Prize Rs.200/-
1591 2185 2296 3755 4715
4986 5963 6303 7538 9231
5th Prize Rs.100/-
0597 2797 3694 3786 5420
7186 7530 7658 8231 8386
6th Prize Rs.50/-
0116 2263 3710 5643 6982 8979
0269 2283 3735 5799 7119 8986
0357 2505 3831 5935 7167 9019
0462 2629 3872 5965 7175 9083
0479 2796 3988 6003 7188 9087
0569 2856 4040 6016 7554 9090
0691 2900 4136 6019 7574 9170
1131 2918 4421 6029 7613 9376
1168 2982 4716 6065 7682 9433
1263 2995 4776 6146 7692 9519
1308 3142 4819 6211 7837 9676
1399 3146 4862 6387 8103 9737
1813 3186 4863 6455 8292 9753
1906 3286 5102 6520 8354 9783
2021 3319 5108 6593 8361 9814
2139 3495 5362 6729 8380
2235 3599 5524 6905 8728

**SWARNALAXMI SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 276664
2nd Prize Rs.7000/- 98784
3rd Prize Rs.3500/-
19582 21649 32412 43228 54251
54839 65543 76195 87138 98190
4th Prize Rs.200/-
3513 3679 3918 4771 6139
7310 7316 7420 7847 8067
5th Prize Rs.100/-
0253 1222 4255 4558 7644
7694 8652 9160 9513 9822
6th Prize Rs.50/-
0137 1462 3076 5136 6292 8595
0203 1636 3346 5161 6474 8606
0336 1648 3377 5235 6520 8696
0445 1762 3393 5334 6572 8781
0470 1796 3481 5384 6820 8858
0583 1828 3498 5533 7176 8935
0630 2107 3521 5550 7270 9162
0748 2108 3612 5555 7349 9313
0759 2180 3635 5581 7452 9381
0989 2194 3761 5644 7463 9481
1014 2198 4113 5699 7681 9493
1021 2297 4164 5734 7760 9534
1279 2304 4412 5824 8138 9629
1289 2443 4494 5835 8265 9790
1337 2722 4801 5996 8342 9823
1347 2780 4904 6145 8515
1432 2949 5115 6230 8523

**LION SERIES Dr No:27**
1st Prize Rs.100000/- 386905
2nd Prize Rs.7000/- 97893
3rd Prize Rs.3500/-
18604 29128 31154 42222 53432
64181 64978 75850 86297 86841
4th Prize Rs.200/-
0473 0584 2911 2931 3375
5505 6497 7514 7878 8996
5th Prize Rs.100/-
0302 0693 0947 2069 2535
3307 5102 5894 7181 7870
6th Prize Rs.50/-
0020 1287 3842 5033 6526 8109
0022 1307 3880 5076 6541 8173
0043 1455 3883 5186 6642 8333
0092 1458 3940 5227 6684 8381
0216 1743 4344 5267 6701 8419
0218 1767 4517 5349 6728 8524
0275 2610 4618 5457 6850 8700
0292 2634 4620 5549 6913 9024
0313 2883 4672 5717 7095 9035
0445 2988 4685 5790 7107 9252
0569 3074 4687 5807 7177 9323
0757 3184 4753 5824 7344 9621
0789 3196 4757 5827 7384 9727
1034 3248 4868 5852 7431 9743
1165 3330 4889 6304 7474 9949
1240 3654 4903 6428 7588
1260 3760 4985 6485 7781

06-01Pg3exHMNWJQEBT.qxd:06-01Pg3exHMNWJQEBT.qxd 1/1/02 7:48 AM Page 1



# గన్నవరంలో చిరుత కలకలం

**గన్నవరం, జనవరి 5, ప్రభాతవార్త :** చిరుత మృతి చెందిన ఘటనను మరువక ముందే కృష్ణాజిల్లా గన్నవరం మండలం మెట్లపల్లి గ్రామసమీపంలో చిరుతపులి సంచరిస్తుందన్న ప్రచారం కలకలం సృష్టించింది. మెట్లపల్లి గ్రామంలో గత నెల 19వతేదీ అడవిపంది కోసం వేసిన ఉచ్చులో చిక్కి 3సంవత్సరాల వయస్సు ఉన్న మగచిరుత మృతి చెందిన సంగతి తెలిసిందే. కాగా ఆదివారం వేకువజామున గ్రామ సమీపంలో కొండగట్టు నుండి దిగి రహదారిని దాటుకుంటూ మూడుపిల్లలతో చిరుతపులి జామాయిల్ తోటలోకి వెళ్ళటాన్ని చూసానని ఆర్టీసి కండక్టర్ రవికిరణ్ తెలిపాడు. గన్నవరం డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న రవికిరణ్ ఆదివారం డ్యూటికి వెళ్ళేందుకు తెల్లవారుజామున మూడు గంటలకు ఆగిరిపల్లి నుండి బైక్‌పై గన్నవరం వెళుతుండగా పులి పిల్లలు బండికి అడ్డంగా వచ్చాయని, వాటి వెనుక తల్లికూడా ఉండటంతో ఒక్కసారిగా అనుకోని సంఘటనకు భయపడి వెనుదిరిగి ఆగిరిపల్లి వెళ్ళి పోలీసులకు ఫిర్యాదు చేసాడు. పులిసంచరిస్తుందన్న ప్రచారం జరగటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటవీశాఖాధికారులు పులిని పట్టుకోవాలని కోరుతున్నారు.



అనంత వెంకటరెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నేతలు

# అనంతకు కృష్ణ జలాలు వెంకటరెడ్డి చలవే..

### అనంత వెంకటరెడ్డి 25వ వర్ధంతి కార్యక్రమంలో వక్తలు

**అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో** కరువు నిలయమైన అనంతపురం జిల్లాకు కృష్ణ జలాలు సాధనలో మాజీ ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ దివంగత నేత అనంత వెంకటరెడ్డి చేసిన కృషి ప్రధాన కారణమని పలువురు వక్తలు కొనియాడారు. జిల్లా అభివృద్ధిపై దివంగత నేత అనంత వెంకటరెడ్డి ముద్ర ప్రత్యేకమైనదని పలువురు వక్తలు కొనియాడారు. దివంగత నాయకుడు అనంత వెంకటరెడ్డి 25వ వర్ధంతిని పురస్కరించుకుని నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి, రోటరీ పురం వద్ద ఉన్న అనంత వెంకటరెడ్డి ఘాట్ వద్ద పలువురు నేతలు, అనంత అభిమానులు ఘన నివాళులు అర్పించారు. నగరంలోని అనంత వెంకటరెడ్డి విగ్రహం వద్ద, రోటరి పురం వద్ద ఉన్న ఘాట్ వద్ద మాజీ పార్లమెంట్ సభ్యులు తలారిరంగయ్య, గోరంట్ల మాధవ్, అనంత వెంకటరెడ్డి తనయుడు అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి, వై.విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డితోపాటు అనంత వెంకటరెడ్డి కుటుంబీకులతోపాటు అనంతపురం నగరంతోపాటు పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన అనంత వెంకటరెడ్డి శ్రేయోభిలాషులు, బంధు మిత్రులు తరలివచ్చి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. దివంగత నేత అనంత వెంకటరెడ్డి తనయుడు కావడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు వెళ్తానని పేర్కొన్నారు. జిల్లాలో సాగునీటి రంగ అభివృద్ధికి తన తండ్రి చేసిన సేవలను గుర్తించి దివంగత నేత వైఎస్ఆర్ హంద్రీనీవా సుజల స్రవంతి పథకానికి అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా సుజల స్రవంతి పథకంగా నామకరణం చేశారన్నారు.

తన సుదీర్ఘ రాజకీయ జీవితానికి మార్గ దర్శకులు తన తండ్రి అనంత వెంకటరెడ్డి చూపిన మార్గమే కారణమని పేర్కొన్నారు. అదే విధంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎంపిలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, బిసి సెల్ రీజనల్ కోఆర్డినేటర్ బిసి రమేష్‌గౌడ్, మాజీ రజకాభివృద్ధి సంస్థ మీసాల రంగన్నలు మాట్లాడుతూ.. రాయలసీమలో ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీగా మూడు పదవులు నిర్వహించిన ఏకైక నాయకుడు దివంగత నేత అనంత వెంకరెడ్డి మాత్రమే అన్నారు.

# డిగ్రీలో స్వయం సర్టిఫికెట్ కోర్సులకు క్రెడిట్లు

**విజయవాడ జనవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉన్నత విద్యాశాఖలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి డీగ్రీ సిలబస్‌లో మార్పులు తెచ్చేందుకు చర్యలు చేపట్టింది. డిగ్రీలో మూడు విడతలు, 10 నెలలుగా ఉన్న ఇంటర్న్‌షిప్‌ను ఒక సెమిస్టర్‌కు కుదించాలని భావిస్తున్నారు. ఎక్కువమంది ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించి ఇంటర్న్‌షిప్ చేసినా వాటికి కంపెనీలు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. వీటి స్థానంలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యూజీసీ తీసుకొచ్చిన స్వయం, స్వయం ప్లస్‌లోని సర్టిఫికెట్ కోర్సులు చేస్తే ప్రయోజనం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుత సిలబస్‌లో లోపాలను సరిచేయడంతోపాటు కొన్ని అదనంగా చేర్చనున్నారు. ఇతర రాష్ట్రాల్లోని విధానాలను అధికారులు ఇప్పటికే అధ్యయనం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో డిగ్రీ ఇంటర్న్‌షిప్‌నకు 20 క్రెడిట్లు దిల్లీ జామియా మిలియా, బిహార్‌లోని పాటలీపుత్ర యూనివర్సిటీల్లో 8వరకు క్రెడిట్లు ఇస్తున్నారు. మేజర్ సబ్జెక్టుకు రాష్ట్రంలో 60 క్రెడిట్లు ఇస్తుండగా 66 కు పెంచాలని భావిస్తున్నారు.

ఈ పరిశీలనను అనుసరించి ఇంటర్న్‌షిప్‌నకు క్రెడిట్లు తగ్గించి వాటి స్థానంలో నైపుణ్యాల పెంపు విభాగంలో స్వయం, స్వయం ప్లస్ సర్టిపికెట్ కోర్సులను తీసుకురావాలని ఆలోచన చేస్తున్నారు. సర్టిఫికెట్ కోర్సుల ఎంపిక బాధ్యతను ఐఐటీ మద్రాస్‌కు అప్పగించారు. ఆ సంస్థ మార్కెట్‌లో డిమాండ్ ఉన్నవాటికి ఎంపికచేసి జాబితా అందిస్తుంది. డిగ్రీలో విద్యార్థులు ఎంచుకున్న సింగిల్ మేజర్ సబ్జెక్టు అనుగుణంగా ఏ సర్టిఫికెట్ కోర్సులు చేయాలో పరిశీలించి వాటిని విద్యాసంస్థకు పంపిస్తారు. ప్రస్తుతం డిగ్రీ పూర్తిచేయడానికి ఇంటర్న్‌షిప్ తప్పనిసరి అయినందున విద్యార్థులు డబ్బులు చెల్లించి, కొనుక్కుంటున్నారు. దీనిలో మార్పు తీసుకువచ్చేందుకే క్రెడిట్లు తగ్గించాలని నిర్ణయించారు. స్వయం, స్వయం ప్లస్‌లో రిజిస్టర్ అయితే సర్టిఫికెట్‌కు కోసం కోర్సుల వారీగా రూ.500 నుంచి ఆలోచనలు చేస్తున్నారు.

# సీనియర్ జర్నలిస్టు, రచయిత రెంటాల జయదేవ్ 'ఫస్ట్ రీల్' ఆవిష్కరించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్

**విజయవాడ జనవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి:** సినిమా తెలుగు వారందరి మనసులకు దగ్గరైన కళారూపమని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణమోహన్ అన్నారు. 35వ విజయవాడ పుస్తక మహోత్సవం ప్రాంగణంలో రామోజీరావు సాహిత్యవేదికపై మన ఫస్ట్ రీల్ పుస్తక ఆవిష్కరణ, పరిచయ గోష్టిని నిర్వహించారు. దక్షిణ భారత సినిమా తొలినాళ్ల విశేషాలతో సీనియర్ జర్నలిస్టు, రచయిత రెంటాల జయదేవ్ రాసిన ఈ పుస్తకాన్ని ఎమెస్కో సంస్థ ప్రచురించింది. సభాధ్యక్షులుగా ఎమెస్కో విజయకుమార్ వ్యవహరించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ కృష్ణమోహన్ మాట్లాడుతూ దక్షిణాదిలో సినిమా ఆవిర్భావాన్ని నాటి దర్శకులు, నటులు, నిర్మాతలు కష్టనష్టాలకు ఓర్చి ప్రజలకు వినోదాన్ని అందించిన తీరును కళ్లకు కట్టినట్లు జయదేవ వివరించారు. భక్తప్రహ్లాద, కాళిదాసు, త్యాగయ్య, ఇలా అన్ని సినిమాల గురించీ పరిశోధించి, అప్పటి విషయాలను రాశారు అని జస్టిస్ కృష్ణమోహన్ ప్రశంసించారు. ఈ దేశం, సమాజం కోసం ఆరంభంలో సినిమా ఎన్నో బాధ్యతలను మోసింది. అందుకే ఈ స్థాయికి చేరింది. మన రాష్ట్రానికి ఎన్టీఆర్ ను ముఖ్యమంత్రిగా , పవన్ కల్యాణ్‌ను ఉపముఖ్యమంత్రిగా ఉప ముఖ్యమంత్రిగా అందించిన ఘనత సినిమాది. ఈ చరిత్రను ఎవరూ గుర్తించుకోవడం లేదు. సినిమా వ్యాపారంగా మారిపోయింది. వ్యాపారం కోసం ఏమైనా చేస్తామనే స్థాయికి రావడం బాధాకరం . తెలుగు సినిమా పాన్‌ఇండియా స్థాయికి ఎదిగింది. రికార్డు కలెక్షన్లు అంటూ జబ్బలు చరుచుకుంటున్నాం. సినిమా ప్రభావం ఎంతనేది ఆలోచించడం లేదు అని దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. పుస్తక రచయిత రెంటాల జయదేవ మాట్లాడుతూ సినిమా రంగంలో రచయితలన్నా, పాత్రికేయులన్నా చిన్నచూపు చూడటం చింతించాల్సిన విషయమన్నారు. తొలి తమిళ సినిమా ప్రభావం ఎంతనేది ఆలోచించడం లేదు అని దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. పుస్తక రచయిత రెంటాల జయదేవ మాట్లాడుతూ సినిమా రంగంలో రచయితలన్నా, పాత్రికేయులన్నా చిన్నచూపు చూడటం చింతించాల్సిన విషయమన్నారు. తొలి తమిళ సినిమాగా చెప్పుకొంటున్న కాళిదాసు వాస్తవానికి తెలుగు సినిమా కూడా అని ఆ సినిమాలో తెలుగు డైలాగులు చాలా ఉన్నాయని తెలిపారు.

# ప్రత్యర్థులను అణగదొక్కడమే చంద్రబాబు కుటిలయత్నం

### ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి

**సత్యవేడు, జనవరి 5 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధిని పక్కనపెట్టి ప్రత్యర్థులను బలహీన పరచడానికే కుటిల ప్రయత్నాలు చేస్తున్నట్టు ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం సత్యవేడు బేరిశెట్టి కల్యాణ మండపంలో వైసీపీ మండల కన్వీనర్ సుశీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి, వైసీపీ నియోజకవర్గ నూక తోటి రాజేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, కార్యకర్తలను ఉద్దేశించి కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి అధికారం అప్పగిస్తే కేవలం వైసీపీ నాయకులను, కార్యకర్తలను వేధించడమే పనిగా పెట్టుకున్నారని ఆయన విమర్శించారు. ప్రధానంగా తమ నాయకులపై ఆర్థిక దాడులు, భౌతిక దాడులకు పాల్పడడమే ప్రభుత్వ చర్యలు ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ అంటేనే చంద్రబాబు గుండెల్లో గుబులు పుడుతుందని ఆయన ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులకు తెలుగు మాధ్యమంతో పాటు ఆంగ్ల మాధ్యమాన్నిప్రవేశపెట్టిన దీనిపై లేనిపోని కుహన సాంస్కృత దాడికి అప్పటి చంద్రబాబు పాల్పడినట్టు ఆయన ఆరోపించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కరుణాకర్‌రెడ్డి, తదితరులు

అయితే ప్రభుత్వ పరంగా కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది కలిగిన సమాచారం అందిన వెంటనే తాను బాధితుల వద్దకు వాలిపోతానన్నారు. ఆరు నెలల తిరగకముందే ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిందన్నారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విద్యారంగంపై అత్యధిక నిధులను వెచ్చించి పాఠశాల రూపురేఖలను మార్చిన ఘనత జగన్‌కి దక్కిందన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానానాలను ఎండ కట్టాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. నియోజకవర్గఇన్‌చార్జి నూకతోటి రాజేష్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డికి పోరాటాలు కొత్త కాదన్నారు. మాట చెబితే అది నెరవేర్చేంత వరకు విశ్రమించారన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ఎంపీ గురుమూర్తి అడుగుజాడల్లో నడుస్తూ పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.

# విజయవాడ సిద్దార్థ జూనియర్ కళాశాలలో 65వ జాతీయ స్కూల్‌గేమ్స్



మీడియాతో మాట్లాడుతున్న స్టేట్ స్కూల్ గేమ్స్ సెక్రటరీ జనరల్ అబ్జర్వర్ జి.భానుమూర్తి రాజు

**విజయవాడ జనవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి:** ఈ నెల ఆరో తేదీ సోమవారం నుండి పదో తేదీ వరకు నగరంలోని సిద్దార్థ జూనియర్ కాలేజ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించే 68వ జాతీయ స్కూల్ గేమ్స్ వాలీబాల్ టోర్నమెంట్‌కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు స్టేట్ స్కూల్ గేమ్స్ సెక్రటరీ జనరల్ అబ్జర్వర్ జి.భానుమూర్తి రాజు తెలిపారు. నగరంలోని సిద్దార్థ జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ లో భాగంగా నిర్వహించే అండర్ 19 బాలికల వాలీబాల్ టోర్నమెంట్‌కు చేసిన ఏర్పాట్లపై మీడియా ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 6వ తేదీ సోమవారం నుండి 10వ తేదీ వరకు ప్రతిష్టాత్మక ఈవెంట్‌కు దేశం నలుమూలలు నుండి 26 జట్లు పాల్గొని, వారి ప్రతిభను, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించేందుకు పోటీపడతారన్నారు. టోర్నమెంట్‌లో క్రీడాకారులకు అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొంటూ అన్ని జట్లకు అధికారులకు సౌకర్యవంతమైన ఆరు 3- నక్షత్రాల హోటళ్లఓ ఆతిథ్యం, బస ఏర్పాటు చేశామన్నారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చే క్రీడాకారులకు వారి ఆహార అలవాట్లు ప్రాధాన్యతలకు అనుగుణంగా అన్ని రకాల దక్షిణ, ఉత్తర భారత వంటకాలు అందుబాటులో ఉంచామన్నారు. క్రీడాకారులు, అధికారులకు ప్రఖ్యాత పర్యాటక ప్రదేశాలు సందర్శించేందుకు వీలుగా ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం ఫ్లడ్‌లైట్ వెలుగుల్లో అన్ని సౌకర్యాలతో నాలుగు కోర్టులతో సహా ఆరు జాతీయ స్థాయి వాలీబాల్ కోర్టులలో మ్యాచ్‌లు నిర్వహించబడతాయన్నారు. లీగ్-కమ్-నాకౌట్ ఫార్మాట్ లో పోటీలు నిర్వహిస్తామన్నారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు 17 ఆర్గనైజింగ్ కమిటీలు సమన్వయంతో అందుబాటులో ఉంచామన్నారు.

ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహిం చేందుకు టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని ఎటువంటి లోటుపోట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# చౌడేపల్లి వాసులకు అవార్డుల పంట

### శ్రీరామ్ గోపాల్‌ను సత్కరించిన వైనం



తెలుగువారిని సత్కరిస్తున్న మలేషియా తెలుగు సంఘం నాయకులు

**చౌడేపల్లి, జనవరి 5 ప్రభాతవార్త** ఖండాంతరాల్లో తెలుగు వారికి ఖ్యాతిని చాటిన చిత్తూరు జిల్లా చౌడేపల్లి వాసులకు అరుదైన గౌరవం దక్కింది. వారి వారి రంగాల్లో సమాజహితం కోరుతున్న ముగ్గురు వ్యక్తులను మలేషియా దేశంలో సత్కరించారు. మలేషియా దేశంలో కౌలాలంపూర్ నందు జరిగిన సంక్రాంతి సంబరాల్లో తెలుగు తేజాలను ఘనంగా సత్కరించారు. చౌడేపల్లికి చెందిన శ్రీరామ్ గోపాల్‌ను ఉత్తమ రైతుగా బిరుదాంకితం చేసి మెమెంటోతో సత్కరించారు. బయోలిక్కర్స్ సృష్టికర్త డాక్టర్ బిఎస్.అమరనాథ్, చౌడేపల్లిలో కోట్లాది రూపాయల స్థలాలను ప్రభుత్వ కార్యాలయాలకందించిన దాత, నామమాత్రపు ఫీజులతో వైద్యం చేస్తూ అందరి అభిమానాలను చూరగొన్న డాక్టర్ మురళీధర్‌లను ఘనంగా సత్కరించారు. యేటా మలేషియా తెలుగు సంఘం అందిస్తున్న ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, మలేషియా ఇండియన్ హైకమీషన్ ఛాన్సలర్ అమృతదాస్, ఆంధ్ర అసోషియేషన్ అధ్యక్షుడు బొలిశెట్టి శ్రీరామ్, ఉపాధ్యక్షుడు శ్రీరామ్ జగదీష్ రాయల్, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

# నిందితులకు 'పోల్ ఎయిడ్' ఇవ్వొచ్చు

### స్పష్టం చేసిన హైకోర్టు

**విజయవాడ జనవరి 5 ప్రభాతవార్త ప్రతినిధి:** క్రిమినల్ కేసులలో కచ్చితంగా నిందితులకు వాదన విన్పించే అవకాశం ఇవ్వాలని హైకోర్టు స్పష్టం చేసింది. అలా కాకుండా విచారిస్తే విచారణ వల్ల నిందితులుకు తమ వాదన వినిపించుకునేందుకు అవకాశం ఉండదని అభిప్రాయపడింది. న్యాయస్థానంలో వాద,ప్రతివాదనలు లేకుండా విచారణ జరపడం విచారణలు అర్థరహితమని పేర్కొంది. ఓ కేసులో 2023 ఆగస్టు 16న సాక్షుల విచారణను ప్రారంభించి సెప్టెంబరు 12 కు ప్రక్రియను ముగించారని గుర్తుచేసింది. అభియోగాల నమోదు సమయంలో నిందితుల తరపు న్యాయవాదులు లేనప్పుడు లీగల్ ఎయిడ్‌ద్వారా న్యాయవాదిని నియమించేందుకు న్యాయాధికారి చర్యలు తీసుకోలేదని ఆక్షేపించింది. వాదనలు వినిపించుకునేందుకు సముచిత అవకాశం ఇవ్వకుండా ఏలూరు ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు న్యాయాధికారి, హడావుడిగా విచారణను ముగించి తమకు జీవిత కారాగార శిక్ష విధించారంటూ నిందుతులు చేసిన వాదనతో ధర్మాసనం ఏకీభవించింది. యాసిడ్ దాడి కేసులో నిందితులకు జీవిత కారాగార శిక్ష విధిస్తూ 2023 అక్టోబరు 11న ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పును రద్దుచేసింది. నిందితులకు సముచిత అవకాశం కల్పిస్తూ మొదటినుంచి కొత్తగా విచారణ నిర్వహించాలని ఎస్సీ, ఎస్టీ ప్రత్యే కోర్టున ఆదేశిస్తూ అరుదైన తీర్పు ఇచ్చింది. విచారణ ప్రక్రియను ఆరునెలల్లో పూర్తిచేయాలని ఆదేశించింది.

నిందితుల బెయిల్ పిటిషన్లను విచారించాలని పేర్కొంది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేష్‌రెడ్డి, జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డితో కూడిన ధర్మాసనం ఇటీవల ఈ మేరకు తీర్పు ఇచ్చింది. ఏలూరుకు చెందిన ఓ వివాహితపై 2023 జూన్ 13న యాసిడ్ దాడి చేయడంతో ఆమె మరణించారు. ఈ వ్యవహారంపై పోలీసులు కేసు నమోదుచేశారు.

# తిరుమల సమాచారం

## వైకుంఠద్వార దర్శనాలు నిర్దేశిత సమయంలోనే అనుమతి

### - భక్తులకు సకల సౌకర్యాలు - టిటిడి చైర్మన్ నాయుడు



**తిరుమల,జనవరి 5ప్రభాత వార్తప్రతి నిధి:** పవిత్రమైన వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి జనవరి 10నుండి 19వతేదీ వరకు పదిరోజులపాటు దర్శన టిక్కెట్లు, టోకెన్లు కలిగిన భక్తులు నిర్దేశిత సమయం, రోజులో దర్శనాలకు అనుమతినిస్తామని టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. భక్తులు కూడా వారికి కేటాయించిన రోజు, సమయానికి వస్తే వీలైనంత త్వరగా దర్శనం చేసుకునే వీలుకలుగుతుందన్నారు. కొండపైకి అశేష సంఖ్యలో భక్తులు చేరుకుని గంటలతరబడి నిరీక్షించవద్దని సూచించారు. వైకుంఠద్వార దర్శనాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలు, క్యూలైన్లు ఏర్పాటు, మాఢవీధుల్లో జర్మన్‌షెడ్లు తదితర వాటిని ఆదివారం ఉదయం టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు అధికారులతో కలసి తనిఖీ చేశారు. భక్తులు సంయమనం పాటించి టైమ్‌స్లాట్ టోకెన్లు అందుకోవడంతోబాటు దర్శనాలకు రావాలని, స్వామివారిని, వైకుంఠద్వారాన్ని దర్శనం చేసుకోవాలని కోరారు. టిటిడి అధికారులు సకల ఏర్పాట్లుచేశారని, ఎటాంటి ఇబ్బందులు,అసౌకర్యం కలగకుండా చక్కటి సదుపాయాలు ఉంటాయన్నారు.

## వేంకటేశ్వరస్వామిని ఒకప్రాంతానికి పరిమితం చేయొద్దు

### - తిరుమలలో తెలంగాణ ఎమ్మెల్సీ సత్యవతి



**తిరుమల,జనవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిఆర్ఎస్ ఎంఎల్‌సి సత్యవతిరాథోడ్ సూచించారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అభివృద్ధిపథంలో నడిపించిన ఘనత బిఆర్ఎస్ నేతలదేనన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ఒకప్రాంతానికి పరిమితం చేయొద్దని, అందరి దేవుడని ఆమె తెలిపారు. టిటిడిలో తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలకు దర్శనాల సిఫార్సులు అనుమతించడం శుభపరిణామమన్నారు. ఇలాగే అన్ని పార్టీల ప్రజాప్రతినిధులందరికీ ఈ అవకాశం కల్పించాలని ఆమె కోరారు. తెలంగాణా ప్రజలకు శ్రీవారి దర్శన అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలుతెలిపారు. తెలుగురాష్ట్రాలప్రజలు సంతోషంగా ఉండాలని వేడుకున్నానన్నారు. ఆదివారం ఉదయం ఆమె విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు.

## నూతన సంవత్సరంలో అందరికీ శుభాలు కలగాలి

### మంత్రి అనగాని సత్యప్రసాద్



**తిరుమల,జనవరి 5ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగప్రత్యక్ష దైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలకు శుభాలు కలగాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం తిరుమలేశుని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్, సినీనటి మీనాక్షి చౌదరి వేర్వేరుగా ఆలయంలోనికి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మొదటిఘాట్‌లో తప్పిన ప్రమాదం



**తిరుమల,జనవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానంతరం తిరుమల నుండి తిరుగుప్రయాణమైన కర్నాటక భక్తుల వాహనం ఆదివారం మధ్యాహ్నం మొదటిఘాట్‌లో అదుపుతప్పింది. వాహనం డ్రైవర్ అతి వేగంగా నడపడంతో చివరిమలుపు వద్ద అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది. ఈ సంఘటనలో కర్నాటకకు చెందిన ఆరుమంది ఒకే కుటుంబంలోని భక్తులు నలుగురు స్వల్పగాయాలకు గురయ్యారు. సంఘటన జరగడంతో ఘాట్‌లో వాహనాలు ఆగిపోయాయి.సమాచారం అందుకున్న అలిపిరి ఏవిఎస్ఒ రాజశేఖర్ సిబ్బందితో అక్కడకు చేరుకుని వాహనాన్ని పక్కకు తొలగించారు. క్షతగాత్రులను స్విమ్స్ ఆస్పత్రికి తరలించారు. అలిపిరి మొదటిఘాట్‌లో టోల్‌గేట్ పాయింట్‌కు ముందే ఈ ప్రమాదం జరిగింది.

## సామాన్య భక్తుడిలా చైర్మన్ నాయుడు- సౌకర్యాలపై ఆరా!

### - కొండపై ఆకస్మిక తనిఖీల్లో భక్తులతో మాటామంతీ



**తిరుమల,జనవరి 5ప్రభాత వార్తప్రతి నిధి:** తనవెంట మందీ మార్భలాన్ని తీసుకెళ్ళడమేకాదు...ఆయన సాదా సీదాగా సామాన్యభక్తుడిలా భావించి ఏకంగా ఆదివారం సాయంత్రం టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు నాద నీరాజనం వేదిక వద్దకు చేరుకున్నారు. అక్కడ ఆయన భక్తులతో కలసిపోయి వారితో బాటే నేలపైనే కూర్చున్నారు. వేదికపై జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలను వీక్షిస్తూ ఓ భక్తుడిగా అక్కడే ఉన్న కొందరు భక్తులతో మాటలు కలిపాడు. వెంటనే సౌకర్యాలపై, టిటిడి సేవలపై,పరిశుభ్రతగురించి వాకబు చేశారు. భక్తులు కూడా లడ్డూప్రసాదాలు, అన్నప్రసాదాల రుచి,నాణ్యతగురించి సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ నుండి సహస్రదీపాలంకారసేవ జరిగే ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ ఆలయ అర్చకులతో కలసి మలయప్ప ఊరేగింపులో పాల్గొన్నారు.

# ఎంఇఒ పోస్టులు జిల్లా పరిషత్ ఉపాధ్యాయులతో భర్తీ చేయాలి:కరణం హరికృష్ణ



**విజయవాడ, జనవరి 5, ప్రభాత'వార్త' :** అర్హులైన జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు పదోన్నతుల ద్వారా ఎంఇఓ పోస్టులను ఇవ్వాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాసరావు లు డిమాండ్ చేశారు. ఆదివారం వారు విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఎంఇఓ పోస్టులు జిల్లా కేడర్ పోస్టులని ఉద్ఘాటించారు. పంచాయితీరాజ్ ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనలు, ప్రభుత్వ ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనలు వేరువేరుగా వుంటాయన్నారు. పంచాయితీ రాజ్ విభాగానికి చెందిన ఎంఇఓ పోస్టులను మండల విద్య, మార్చారన్నారు.

వార్త

విశ్వవిద్యాలయాల్లో చదివినవారు, పట్టాలు పుచ్చుకున్నవారు మాత్రమే విద్యావంతులు కారు. గడ్డుకాలంలో తొణకనివారు, ఏకాంతంలో సైతం ఆనందంగా ఉండేవారు కూడా విద్యావంతులే.

-సోక్రటీస్

# చరిత్ర మార్చేస్తున్న యూనస్ సర్కార్!

అధికార మార్పిడిలో భాగంగా ప్రపంచదేశాల్లో తిరుగుబాట్లు జరిగి పాలన మార్పిడి జరిగినప్పుడల్లా ఆదేశ చరిత్రను తిరగరాసే కార్యాచరణను కొత్త పాలకులు శరవేగంగా అమలు చేస్తారు. ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో ఈ కార్యాచరణ ఎక్కువగానే కనిపిస్తుంది. ముందున్న పాలకులను రాజకీయంగా మళ్లీ పుంజుకోకుండా ఉండేందుకుగాను ప్రజల్లో వారిపట్ల అపవిత్ర, విద్వేషప్రచారాలు జరుగుతుంటాయి. ఇవి రాజకీయ పార్టీల్లో సహజంగా కనిపించే పరిణామాలే. అయితే బంగ్లాదేశ్‌లో ఈ చరిత్ర తిరగరాసే ప్రక్రియ వైవిధ్యంతో ఉంది. భారత్ సహకారంతోనే 1971 సంవత్సరం మార్చి 26వ తేదీ బంగ్లాదేశ్‌కు విముక్తి లభించింది. పాకిస్థాన్‌తో యుద్ధం చేసి పాక్ సేనలు తోకముడిచి ఓటమి అంగీకరించడంతో బంగ్లాదేశ్‌కు స్వేచ్ఛా వాయువులులభించాయి. అప్పటినుంచి భారత్‌తో సన్నిహిత సంబంధాలతోనే మెలిగిన పొరుగుదేశం ఒకప్పుడు తమ శత్రుదేశంగా భావించిన పాకిస్థాన్‌తో ఇప్పుడు అంటకాగుతోంది. పాక్ మార్గనిర్దేశనంలో నడుస్తున్నదనేందుకు ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. భారత్‌లో తలదాచుకుంటున్న షేక్ హసీనాను బంగ్లాదేశ్‌కు రప్పించి ఆమెపై నమోదు చేసిన నేరాల విచారణ జరిపి ఆమెకు శాశ్వత ఖైదు శిక్షపడేలా కార్యాచరణ ఓపక్క అమలుచేస్తోంది. మరో పక్క ఇక దేశంలో జాతిపిత హసీనా తండ్రి ముజిబుర్ రెహమాన్ కానేకాదన్న వాదన తెరపైకి తెచ్చింది. విమోచన యుద్ధం అనంతరం స్వాతంత్ర్య ప్రకటన చేసింది ముజిబుర్ రెహమాన్ కాదని, జియావుర్ రెహమాన్ అన్న వాదనను తెరపైకి తెచ్చింది. అంతేకాకుండా బంగ్లాదేశ్ విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠ్యాంశాల్లో కూడా మార్పులు చేపట్టింది. స్వాతంత్ర్య ప్రకటన చేసింది ముజిబుర్ రెహమాన్ కాదని ఆనాడు విమోచన యుద్ధంలో బంగ్లాదళాల కమాండర్‌గా వ్యవహరించిన షేక్ జియావుర్ రెహమాన్ అన్న వాదన తెచ్చారు. ఇప్పుడు చరిత్రాంశాలన్నింటినీ చెరిపేసి మార్పులతో కూడిన పాఠ్యాంశాలను అమలు చేయాలని ఆదేశంలోని యూనస్ సర్కారు కార్యాచరణను చేపట్టింది. ముందుగా జియావుర్ రెహ్మాన్ స్వాతంత్ర్య ప్రకటన చేసారని, ఆ మరుసటి రోజు మాత్రమే ముజిబుర్ రెహమాన్ తరపున వైర్‌లెస్ సెట్‌లో రెహమాన్ మళ్లీ ప్రకటన చేసారని యూనస్ సర్కారు వాదిస్తోంది. అలాగే పాఠ్యపుస్తకాల్లో జాతిపిత అన్న పదాన్ని కూడా తొలగించి వేసింది. ప్రాథమిక, మాధ్యమిక స్థాయి వరకూ ఉన్న పాఠ్యపుస్తకాల్లో అనేకమార్పులు చేపట్టారు. పాక్ ఆర్మీ వద్ద బందీగా ఉన్న సమయంలో షేక్ ముజిబుర్ రెహమాన్ వైర్‌లెస్ సెట్‌లో స్వాతంత్ర్య ప్రకటన చేసారని చెప్పడంలో వాస్తవాలు లేవని, ఇవన్నీ ఆనాటి బంగబంధు చేసిన కల్పిత ప్రచారమేనని యూనస్ సర్కారు పాకిస్థాన్ అనుకూల వాదనను భుజానవేసుకుంది. నిజానికి అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా స్వాతంత్ర్య ప్రకటనల్లో మార్పులు చేయడం, పాఠ్యపుస్తకాలు మార్చివేయడం బంగ్లాదేశ్‌లో చాలా సంవత్సరాలుగా ఒక సాంప్రదాయంగా కొనసాగిస్తున్నారు. అధికారంలో ఏ ప్రభుత్వం ఉంటే వారికి అనుగుణంగా స్వాతంత్ర్య ప్రకటన అంశం తెరపైకి వస్తుంది. అవామీ లీగ్ నేతలు ఆనాడు ముజిబుర్ రెహ్మాన్, అప్పటి మేజర్ జియావుర్ రెహమాన్‌తో కలిసి ఈప్రకటన చేసినట్లుగా చెపుతారు. ముజిబ్ ఆదేశాలతోనే జియావుర్ ప్రకటన చదివినట్లు వాదనలు బలంగా ఉన్నాయి. అయితే బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ మాత్రం జియావుర్ స్వయంగా తనంతతాను ఈ ప్రకటన చేసినట్లు వాదిస్తోంది. ఇక షేక్‌హసీనా ఆధ్వర్యంలోని అవామీలీగ్ మరెప్పటికీ అధికారంలోకి రాకుండా చూడటమే ప్రస్తుతం యూనస్ సర్కారు లక్ష్యంగా కనిపిస్తున్నది. ఆమెపై 42 హత్యకేసులున్నాయని రెండుదేశాల మధ్య ఉన్న నేరస్తుల అప్పగింత ఒప్పందాన్ని అనుసరించి హసీనాను మాకు అప్పగించాలని ఇప్పటికే దౌత్యపరంగా లేఖలు రాసిన బంగ్లాదేశ్ తాత్కాలిక సర్కారు మొత్తం పాకిస్థాన్ కనుసన్నల్లోనే కొనసాగుతుందని ఘంటాపదంగా చెప్పగలం. ఈజిప్ట్ రాజధాని కైరోలో జరిగిన ఇస్లామిక్ దేశాల భేటీ సందర్భంగా కేర్‌టేకర్ ప్రధాని మహ్మద్ యూనస్ ప్రత్యేకించి పాక్‌ప్రధాని షరీఫ్‌తో భేటీ కావడం ఇందుకు మరింత బలం చేకూర్చింది. భారత్‌తో సుదీర్ఘంగా ఉన్న సంబంధాలను మార్చుకుంటూ అటు చైనా, పాకిస్థాన్‌లతోనే ముందుకుపోవాలని చూస్తోంది. ఇప్పటికే పొరుగుదేశంలో హిందూ, క్రైస్తవ ఇతర మైనార్టీ వర్గాలపై దాడులు తీవ్రం అయ్యాయి. బంగ్లాదేశ్ ఇస్కాన్ ప్రచారకుడు ప్రధాన పూజారి చిన్మయ కృష్ణదాస్‌ను అరెస్టు చేసింది. ఆయనకు బెయిల్ రాకుండా చేసేందుకు లాయర్లనుసైతం రానీయకుండా దాడులుచేస్తోంది. ఒక్కసారిగా జైళ్లలో ఉన్న ఖైదీలందరినీ విడుదల చేసింది. వారంతా కూడా ఇప్పుడు మైనార్టీల ఆస్తులను కొల్లగొడుతున్నారు. హిందూ కుటుంబాలపై దాడులు చేస్తున్నారు. అందిన మేరకు దోచుకోవడమే అన్న చందాన విధ్వంస కాండ జరుగుతున్నప్పటికీ అబ్బే అదేమీ లేదన్నట్లుగా యూనస్ సర్కారు వక్రభాష్యాలు చెపుతోంది. ఈ దుష్పరిణామాలతోనే బంగ్లాలో ఉన్న మైనార్టీలు సర్వస్వం వదులుకుని భారత్‌కు వలస వచ్చేందుకే ఎక్కువ ఆసక్తిచూపిస్తున్నారు. ఇదంతాపాక్ కనుసన్నల్లోనే కొనసాగుతుందన్న భారత్ అనుమానాలు ఇప్పుడు నిజమేనన్న భావన కలిగిస్తోంది. అదే నిజమైతే ఇప్పుడు భారత్‌కు సరిహద్దుల పరంగా కేవలం చైనా, పాకిస్థాన్‌లతో మాత్రమే కాకుండా బంగ్లాదేశ్‌తో కూడా ఎప్పటికైనా ముప్పు తప్పదని భారత్ పాలకులు ఇప్పటికైనా గ్రహించి తదనుగుణంగా కార్యాచరణ అమలుచేయాల్సిన అత్యవసర పరిస్థితులు అలుముకున్నాయనడంలో ఎలాంటి సందేహంలేదు.



మాటలను అదుపులో పెట్టుకున్న వ్యక్తికి వాక్‌శుద్ధి, ఆత్మశక్తి అలవడుతుంది. వాక్‌శుద్ధిగల వారి పలుకు సార్థకమైన మంగళ ప్రదమౌతుంది.


అరిస్టాటిల్



రథం ఒకే చక్రంతో ఎలా నడవ లేదో అలాగే కేవలం అదృష్టం తోనే పనులు నెరవేరవు. అదృష్టం, మానవప్రయత్నం ఈ రెండూ రథ చక్రాలు.

డబ్ల్యు.ఎమర్సన్

## ప్రజావాక్కు



### వటవృక్షంలా క్షయ మహమ్మారి

క్షయ మహమ్మారి వటవృక్షంలా విస్తరిస్తున్నదని, 26 శాతం కేసులు, మరణాలతో ప్రపంచంలోనే అగ్రస్థానంలో భారత్ ఉందన్న ప్రపంచ టిబి తాజా నివేదిక తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. 2015-25 మధ్య 50 శాతం కేసులు తగ్గిస్తామంటూ మన దేశం నిర్దేశించుకున్న లక్ష్యాలు 18 శాతానికే పరిమితమై పోయాయి. సదరు నివేదిక ప్రకారం 2023లో నమోదైన మొత్తం 82లక్షల టిబి కొత్త కేసుల్లో 56 శాతం ఐదు దేశాల్లోనే నమోదయ్యాయి. అందులో మన దేశం అగ్రస్థానంలో నిలబడటం ఆందోళన కలిగించే అంశం. 2023లో ప్రపంచవ్యాప్తంగా 12.5 లక్షల మంది మరణిస్తే, వారిలో3.15లక్షలమందిభారతీయులే వున్నారు కాగా 12శాతంకేసులు చిన్నారులు, యువతలోనే నమోదవడంమరింత ఆందోళనకరం. టిబి నియంత్రణకు 2019లో 346 మిలియన్ డాలర్లుగా ఉన్న కేంద్రం బడ్జెట్ 2023 నాటికి 253 మిలియన్ డాలర్లకు తగ్గిపోయింది.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

### ప్రత్యేక బస్సులు నడపాలి

ఉభయ రాష్ట్రాల్లోరాజధాని నగరాల నుండి తెలుగు వారి పెద్ద పండుగ భోగీ, సంక్రాంతి సందర్భంగా అన్ని జిల్లాలకు రవాణాశాఖ ప్రత్యేక బస్సులను నడుపుతున్నప్పటికి సీట్లు ఖాళీగా లేవు. రైళ్ల సంగతి చెప్పనక్కర్లేదు. ఇదే అదనుగాప్రైవేటు ట్రావెల్స్ బస్ చార్జీలు విపరీతంగా పెంచుతున్నారు. విమాన చార్జీలు కూడా పెరిగినవి. సీజన్‌లో నడిపే బస్‌చార్జీలు సబబుగా ఉండాలి. ప్రయాణీకుల అవసరాన్ని బట్టి అధిక చార్జీలు లేకుండా న్యాయపరంగా ఉండాలి. కొంత పరిధి ఉండాలి.

-బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

### తెలుగు భాషను మరువరాదు

డిసెంబరు ఆఖరివారంలోవిజయవాడలో జరిగిన తెలుగు మహాసభలలోవక్తలు కనుమరుగవుతున్న తెలుగు భాషను పరిరక్షించుకోవాలని అందరూ తెలుగే మాట్లాడాలని గుడ్ మార్నింగ్ బదులు శుభోదయంతో పలుకరింపులు మొదలవ్వాలని, తెలుగు చదివితే ఉద్యోగాలు కూడా వస్తాయని ఇంకా ఏమేమోఉటంకించారు. ఇది తప్పకఅందరూ పాటించవలసిన విషయం. అమృతమయమైన తెలుగు మాతృభాష కనుమరుగవుతోందని పండితులు అంటున్నారు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### ఉచిత బస్సు ప్రయాణ పథకం

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం హామీని నిలబెట్టుకునేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు పథకం అన్నీ అనుకూలిస్తే ఉగాది రోజున ఈపథకం అమలుచేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ ఉచితబస్సు ప్రయాణపథకం వల్ల ఆరాష్ట్రప్రభుత్వంపై ఏటేటా భారీగా ఆర్థికభారం పెరగవచ్చు. ఒక ప్రక్క కర్ణాటక రాష్ట్రంలో ఆరాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న ఉచిత ప్రయాణ పథకం శక్తిని కొనసాగిస్తూనే ఆ పథకం ద్వారా చేకూరే నష్టాన్ని భర్తీ చేసేందుకు బస్సు ధరలను అమాంతంగా 15 శాతం పెంచుతూ గురువారం రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పథకం అమలు అయిన నాటి నుండి కర్ణాటకలో కె.ఎస్.ఆర్టీసీ, బి.ఎం.టీసీ నష్టాల్లో ఉన్నాయని బక ప్రక్క జాతీయ మాధ్యమాలు కోడై కూస్తున్నాయి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### ఇన్నర్ రింగ్ రోడ్డు అవసరం లేదు!

రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా ఇన్నర్ రింగ్ రోడ్డు ప్రతిపాదనపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలి! ఎందుకంటే రహదారి నిర్మాణానికి కేంద్రం ఎటువంటి సహాయం చేయడం లేదు. ఔటర్‌రింగ్ రోడ్డునిర్మాణానికి కేంద్రం పూర్తి స్థాయిలో సహాయంఅందించడానికి ముందుకు వచ్చిన నేపథ్యంలో ఆయా గ్రామాలకు ఇప్పటికే నిర్మితమైన జాతీయ రహదారులకు, ప్రతిపాదిత ఔటర్‌రింగ్ రోడ్డుకి అనుసంధానం చేస్తూ, అందుకు అవసరమైన లింక్‌రోడ్లు, వంతెనలు నిర్మిస్తే సరిపోతుంది. భూలభ్యత చాలా క్లిష్టంగా ఉన్నందున అందుబాటులో ఉన్న కొద్దిపాటి భూమిని అవసరానికి మించి రోడ్లకు, విద్యుత్ లైన్లుకి వినియోగించడం సరికాదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

### నిబంధనలను ఉల్లంఘించకూడదు

గతంలో పెట్రోల్ డీజిల్‌తో నడిచే వాహనాల హెడ్ లైట్లకు ముందు వైపుఉన్న హెడ్‌లైట్లకు సగంవరకు పైభాగంలో నల్లటి రంగుకాని ఎర్రని రంగుకాని వేసేవారు. టెక్నాలజీ పెరిగి హెడ్ లైట్‌లో ఉండేక్రింది బల్బుపై బల్బువాడవచ్చు అని కొంతమంది చెబుతున్నారు. కాని జరిగే పనికాదు. రూల్సున్నాయి కాని ఎవ్వరు పాటించటంలేదు. సంబంధిత అధికారులు ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని మరల పూర్వపు పద్ధతి కొనసాగించాలి.

-జన్నాభట్ల నరసింహ ప్రసాద్, నాగారం, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ప్రైవేటు బౌన్సర్ల వ్యవస్థను నివారించాలి

*గుర్తింపు పొందిన ఏజెన్సీలలో పనిచేసే భద్రత సిబ్బంది, బౌన్సర్లకు కూడా కొన్ని హక్కులు, బాధ్యతలు వుంటాయి. ఇండియన్ పీనల్ కోడ్(ఐపిసి)సెక్షన్ 149 ప్రకారం నిబంధనలు పాటించాలి. సెక్షన్ 149ప్రకారం బౌన్సర్లు నేరం జరగకుండా ముందుగా నివారించాలి.) అదేవిధంగా క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ 37 ప్రకారం బౌన్సర్లు పోలీసులకు సహకరించాలి. ఐపిసిసెక్షన్ 96ప్రకారం తనకు తానే కాకుండా, తన యజమానికి రక్షణ కల్పించుకొనే హక్కు కలిగి వుంటారు. ప్రత్యేక సందర్భాలలో గుర్తింపు పొందిన బౌన్సర్లకు ఢిల్లీపోలీసు యాక్ట్ 1978 ప్రకారం నేరాలకు పాల్పడే వ్యక్తులను అదుపులోకి తీసుకొనే హక్కు, ఆయుధాలు, ప్రేలుడు వస్తువులు కలిగిన వ్యక్తులను లోపలికి ప్రవేశించకుండా నివారించే హక్కు కూడా వుంటుంది. అందువల్ల సెలబ్రెటీలు గుర్తింపు పొందినవారు తప్పనిసరిగా ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏజెన్సీలకు చెందినవారిని మాత్రమే బౌన్సర్లను నియమించుకోవాల్సి వుంటుంది.*



అన్నవరపు బ్రహ్మయ్య

ఇటీవల కాలంలో వ్యక్తిగత బౌన్సర్ల వ్యవహారశైలి వివాదస్పదంగా మారుతోంది. సినిమా నటులు బయటకు వచ్చినప్పుడు ఆయా నటుల కంటే బౌన్సర్ల హడావుడి ఎక్కువగా వుంటోంది. (ప్రైవేటు బౌన్సర్లకు లాఠీలను వినియోగించి ప్రజలను కొట్టే హక్కు ఎవరు ఇచ్చారు? అరున్నర అడుగుల ఎత్తు, కండలు తిరిగిన శరీరం, నల్లటి డ్రెస్ భయంకరంగా వుండే ఈ బౌన్సర్ల దృష్టిలో సామాన్య ప్రజలు చీమలతో సమానం. వారు అభిమానులైన, సాధారణ ప్రజలైన నిర్దయగా తోసి అవతల పాడేస్తారు. వి.ఐ.పి.లు ప్రధానంగా సినిమా నటుల చుట్టూ ఉండే బౌన్సర్లను చూస్తే బీహార్‌లోని ప్రైవేటు సైన్యం గుర్తుకు వస్తుంది. వీరికి కండలు మినహా మెదడు వుండదేమో అన్నట్టు రోబోలు మాదిరిగా వ్యవహరిస్తారు. సినిమానటులే కాదు, రాజకీయ నాయకులు పాదయాత్రల సమయంలో కూడా సామాన్య ప్రజలు, కార్యకర్తల పట్ల వ్యవహరించే తీరు కూడా అదే విధంగా వుంటుంది. ప్రైవేటు బౌన్సర్ల పరిస్థితి బౌన్సర్లు చట్టానికి అతీతులా వారిని ఎవరు కంట్రోల్ చేస్తారు. వారు ఎవరినైనా కొట్టవచ్చా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి సొంతగా భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలంటే కొన్ని నియమాలు పాటించాలి. సెలబ్రిటీలు తమ వ్యక్తిగత భద్రత కోసం గుర్తింపు పొందిన సెక్యూరిటీ ఏజెన్సీల నుంచి మాత్రమే బౌన్సర్లను నియమించుకోవాలి. కానీ చాలా మంది సినిమా ప్రముఖులు నిబంధనలతో సంబంధం లేకుండా వ్యక్తిగతంగా జీతాలు ఇచ్చి కండలు తిరిగిన వ్యక్తులను బౌన్సర్లుగా పెట్టుకొంటున్నారు. అందువల్ల వీరికి ప్రజలతో సంబంధం లేకుండా స్వామి భక్తి ప్రదర్శిస్తుంటారు. విచక్షణ లేకుండా సామాన్యులను ఇబ్బంది పెట్టడమే కాకుండా, కొట్టడానికి కూడా వెనకాడరు. చారిత్రకంగాచూస్తే క్రీ.పూ.3000 సంవత్సరం నుంచే వ్యక్తిగత భద్రతా సిబ్బంది వ్యవస్థ వున్నప్పటికీ ఆ వ్యవస్థ కూడా రాజు మంచి అనుమతి తీసుకోవాల్సి వుంది. తొలుత ప్రైవేటు భద్రతా సిబ్బందిని ఈజిప్ట్ చర్చిలలో కాపాల కాయడానికి వినియో



గించేవారు. రోమ్లో చర్చిలోనే కాకుండా బహిరంగ సమావేశాల సమయంలో కూడా వీరిని వినియోగించే వారు. ఆధునిక యుగంలో అంటే 1500 నుంచి 1900 సంవత్సరాల మధ్య కాలంలో అమెరికాతో సహా యూరోప్ దేశాలలో డ్రామా, సినిమా థియేటర్ల వద్ద రద్దీని నియంత్రించడానికి వినియోగించేవారు. 19వ శతాబ్దం తర్వాత క్లబ్లలో, పబ్లలో బౌన్సర్లను నియమించడం ప్రారంభించారు. మన దేశంలో కూడా బౌన్సర్లను సప్లయిచేసే ఏజెన్సీల నిర్వహణకు సంబంధించి అనేక నియమ నిబంధనలు వున్నాయి. ప్రస్తుతం అమల్లో వున్న నిబంధనల ప్రకారం ప్రైవేటు సెక్యూరిటి ఏజన్సీస్ (రెగ్యులేషన్) యాక్ట్ 2005 (పిఎస్ఎఆర్ఎ) ప్రకా రం బౌన్సర్లను సప్లయి చేసే ప్రైవేటు సెక్యూరిటీ ఏజెన్సీ లన్నీ సంబంధి కంట్రోల్ అథారిటీ నుంచి లైసెన్స్ పొందాలి. లైసెన్స్ ఫీజు 10 నుంచి 50 వేల రూపాయలు వుంటుంది. లైసెన్స్ పొందిన ఏజెన్సీలు ప్రతి అయిదు సంవత్సరాలకు రెన్యువల్ చేసుకోవాలి. లైసెన్స్ పొందడానికి ప్రభుత్వ పరంగా అనేక నిబంధనలు పాటించాల్సి వుంటుంది. లైసెన్స్ లేకుండా సెక్యూరిటీ ఏజెన్సీలు నిర్వహిస్తే 25 వేల నుంచి లక్ష రూపాయల వరకు జరిమానా విధి స్తారు. గుర్తింపు పొందిన ఏజెన్సీలలో పనిచేసే భద్రత సిబ్బంది, బౌన్సర్లకు కూడా కొన్ని హక్కులు, బాధ్యతలు వుంటాయి. ఇండియన్ పీనల్ కోడ్(ఐపిసి)సెక్షన్ 149 ప్రకారం నిబంధనలు పాటించాలి. సెక్షన్ 149ప్రకారం బౌన్సర్లు నేరం జరగకుండా ముందుగా నివారించాలి.) అదేవిధంగా క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ 37 ప్రకారం బౌన్సర్లు పోలీసులకు సహకరించాలి. ఐపిసిసెక్షన్ 96ప్రకారం తనకు తానే కాకుండా, తన యజమానికి రక్షణ కల్పించుకొనే హక్కు కలిగి వుంటారు. ప్రత్యేక సందర్భాలలో గుర్తింపు పొందిన బౌన్సర్లకు ఢిల్లీ పోలీసు యాక్ట్ 1978 ప్రకారం నేరాలకు పాల్పడే వ్యక్తులను అదుపులోకి తీసుకొనే హక్కు, ఆయుధాలు, ప్రేలుడు వస్తువులు కలిగిన వ్యక్తులను లోపలికి ప్రవేశించ కుండా నివారించే హక్కు కూడా వుంటుంది. అందువల్ల సెలబ్రెటీలు గుర్తింపు పొందినవారు తప్పనిసరిగా ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏజెన్సీలకు చెందినవారిని మాత్రమే బౌన్సర్లను నియమించుకోవాల్సి వుంటుంది. వ్యక్తిగతంగా డబ్బు వుందనే కారణంగా ప్రైవేటుగా ఎవరికి వారు వ్యక్తి గతంగా భద్రతా సిబ్బందిని నియమించుకోవడం చట్ట వ్యతిరేకం. అనుకోని సంఘటనలు జరిగిన సమయంలో ప్రైవేటు భద్రత సిబ్బందిపై కూడా నేర నిరోధక చట్టం ప్రకారం కేసులు నమోదు చేయవచ్చు. గుర్తింపు పొందిన ఏజెన్సీల నుంచి కాకుండా వ్యక్తిగతంగా బౌన్సర్లను నియమించుకొంటే చట్టం ప్రకారం వారందరినీ రౌడీల మాదిరిగానే పరిగణించాల్సి వుంటుంది. ●

# సుస్థిర ఆర్థికాభివృద్ధికి యువభారతమే ఆశాకిరణం!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

భారతదేశ జనాభా నేడు 145 కోట్లు దాటింది. భారతీయుల సగటు వయస్సు 28.4ఏండ్లు మాత్రమే ఉండడంతో మన దేశాన్ని యువ భారత్" అంటూ సగర్వంగా పిలుస్తున్నాం. దేశ జనాభాలో 14ఏళ్ళలోపు జనాభా 24 శాతం, 25ఏళ్లలోపు జనాభా 50శాతం, 35ఏళ్లలోపుజనాభా 65శాతంగా నమోదు అవుతున్నది. నేటి ఈ విచిత్ర పరిస్థితుల్లో ప్రపంచ యువత కేంద్రంగా భారత్ నిలుస్తున్నది. భారత్‌కు మాత్రమే సొంతమైన యువశక్తిని క్రమపద్ధతిలో పెంచి పోషిస్తే రేపటి భారత భవిష్యత్తు ఉజ్వలంగా ఉండగలదని అంచనా వేస్తున్నారు. నేటి యువ భారతానికి నాణ్యమైన విద్య, సాంకేతిక నైపుణ్యాలు సమృద్ధిగా ఉన్న యువత తక్షణ అవసరంగా మారింది. మన యువతను సన్మార్గంలో నిలుపగలిగితే దేశ, విదేశాల్లో వారి అవసరం పెరిగి నిరుద్యోగం తగ్గడం, దేశం సమగ్రాభివృద్ధి దిశగా వడివడిగా అడుగులు వేయడం సుసాధ్యం అవుతుందని మరిచిపోరాదు. కరోనావిపత్తు అనంతరం భారత ఆర్థిక గమనం మందగించడంతోపాటు ధనికుల సంపద పెరగడం, పేదలు నిరుపేదలుగా మారడం జరుగుతూ అసమానతలు, ద్రవ్యోల్బణం క్రమంగా పెరుగుతున్నవేళ ఆర్థిక అనారోగ్యాలకు సరైన ఔషధ చికిత్సలు అందించాలని కోరుకుంటున్నాం. ప్రభుత్వాల నగదు బదిలీ సంక్షేమ పంపకాలు క్రమంగా పెరగడంతో పాటు మధ్యతరగతి, సంపన్న వర్గాలపై పన్నుల పోటు పెరగడంకూడా కొంత కలవరపెడుతున్నది. వేతనాలు తగ్గడం, ఉద్యోగ ఉపాధులు సన్నగిల్లడంతో పేదలు నలిగిపోతున్నారు. రానున్న ఫిబ్రవరి2025 కేంద్ర బడ్జెట్‌లోనైనా కొంత ఉపశమనం లభిస్తుందని పేదలు, సంపన్న వర్గాలు ఆశ పడుతున్నాయి. 2025లో తీసుకోవలసిన ఆర్థిక చర్యల్లో కొన్నింటిని గుర్తించి ప్రాధాన్యతాక్రమంలో సంక్షేమ, అభివృద్ధి రంగాలకు సమతుల్యత పాటిస్తూ ఆశావహ అడుగులు వేయాలని నిపుణులు కోరుతున్నారు. నేటి యువ భారతంలో ఉద్యోగ, ఉపాధుల కొరతతో యువశక్తి నిర్వీర్యం అవుతున్నదని, ప్రైవేటు రంగాలకు అందించే ఆర్థిక వెసులుబాటు లేదా సబ్సిడీలను ఉద్యోగ ఉపాధుల కల్పనకు లింక్ చేయడం ఒక మంచి ప్రయత్నం అవుతుంది. కార్మిక వర్గ వేతనాలు ద్రవ్యోల్బణానికి అనుగుణంగా పెరగకపోవడం, ధనిక మధ్యతరగతి వర్గాలు 30శాతం వరకుపన్నులు చెల్లించవలసి రావడం ప్రధాన సమస్యలుగా గుర్తించారు. ఉత్పత్తి ఆధార సబ్సిడీల కల్పన సరైన పద్ధతిలో సాగితే మాన్యుఫాక్చరింగ్ రంగాలు ఊపిరి పీల్చుకుంటాయి. అదే విధంగా ఉద్యోగకల్పన ఆధార సబ్సిడీలతో కూడా నిరుద్యోగానికి సమాధానాలు దొరుకుతాయని విశ్లేషిస్తున్నారు. దేశంతోపాటు భారతీయుల భవితను దృష్టిలో పెట్టుకొని పెట్టుబడులు పెట్టడం సముచితంగా ఉంటుంది. మహిళా శక్తికి ఊతం ఇవ్వడం ఉద్యోగాల కల్పన, పన్నుల్లో రాయితీలు మరింత పెరగాలి. యువశక్తి అపారంగా ఉన్న యువభారతంలో విద్యకు బడ్జెట్ కేటాయింపులు రెట్టింపు కావాలి. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు అన్నిప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య బోధనలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్య వికాసానికి సమానంగా, సమతుల్యత పాటిస్తూ అధిక నిధులు కేటాయించాలి. పేదలకు నాణ్యమైన నైపుణ్యాలతో కూడిన విద్య లభిస్తేనే రేపటి యువభారతం అభివృద్ధిలో భాగస్వామి అవుతుందని తెలుసుకోవాలి. సేవా రంగాలు బలపడడం, నాణ్యమైన విద్య అందించడం సమాంతరంగా కొనసాగాలి. పేద వర్గాలకు ప్రైవేటు రంగంలో నాణ్యమైన విద్యను అందించే పాఠశాలలకు రాయితీలు లేదా ప్రోత్సాహకాలు అందించడం మంచి ఫలితాలను ఇవ్వవచ్చు. ఉపాధ్యాయులకు కాలానుగుణంగా శిక్షణలు లేదా రిఫ్రెషర్ కోర్సులు నిర్వహించడం, ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడడం మరువరాదు. ఢిల్లీలో కేజ్రీవాల్ ప్రభుత్వం పాఠశాల విద్య సదుపాయాల పెంపులో తీసుకున్న చర్యలు మంచి ఫలితాలను ఇవ్వడమే కాకుండా రాజకీయంగా ఆప్ పార్టీకి లబ్ధిని చేకూరడం కూడా చూస్తున్నాం. విద్యకు సంబంధించిన పట్టాలు ఉండడం మాత్రమే ఉద్యోగ నియామకాలకు అర్హత కాదు. ఉన్నత విద్యతో పాటు నైపుణ్యాల పెంపుదలకు అధిక పెట్టుబడులు ఇవ్వడం నేటి డిజిటల్ యుగంలో కనీస అవసరం అవుతున్నది. నైపుణ్యశిక్షణకు అవసరమైన కేంద్రాలను ప్రభుత్వాలు నెలకొల్పడం, పేద వర్గాల యువతకు నైపుణ్య విద్య అందించడం జరగాలి. ఉద్యోగ కల్పనఆధార విద్యా సంస్థల స్థాపనకు ఊతం ఇవ్వాలి. మెడికల్ కాలేజీ ల్లో నర్సింగ్ కాలేజీలు, ఫార్మసిస్టులు/మెడికల్ టెక్నీషియన్లకు శిక్షణ కేంద్రాలు కొనసాగితే దేశ విదేశీ వైద్యరంగాల్లో ఉద్యోగ నియామకాలు పెరుగుతాయి. వివిధరంగాల్లో యువతకు తగు శిక్షణ కేంద్రాల ద్వారా అవసరమైన నైపుణ్య విద్యను కల్పించాలి. నైపుణ్య వికసిక విద్యపూర్తి చేసిన భారతీయ యువతకు దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. ఇలా నిరుద్యోగం తగ్గితే దేశాభివృద్ధిలో యువశక్తి భాగస్వామ్యం పెరిగి అభివృద్ధి చెందిన దేశాల సరసన భారతం నిలుస్తుందని విశ్వసించాలి. ●

# కొత్త సంవత్సరంలో రూపాయి దారెటు?

నాదెండ్ల శ్రీనివాస్

ఫిబ్రవరి 28, 2014న కర్ణాటకలోని హుబ్లీలో జరిగిన ర్యాలీలో నరేంద్ర మోడీ మన దేశ రూపాయి పతనమైంది. రూపాయి విలువ నిరంతరం పతనమవుతోంది. అటల్ జీ ప్రభుత్వ హయాంలో రూపాయి విలువ డాలర్కు 40-45 ఉంది కానీ ఈ ప్రభుత్వంలో రూపాయి 62,65, 70రూపాయలకు పడిపోతూనే ఉన్నది. దిగుమతులు పెరుగుతూనే ఉన్నాయి, ఎగుమతులు తగ్గుతూనే ఉన్నాయి. ఎగుమతులను పెంచడం, దిగుమతులను తగ్గించడం ఒక తెలివైన ప్రభుత్వ పని. సంక్షోభాలు వస్తాయి, కానీ సంక్షోభ సమయంలో నాయకత్వం దిక్కులేని, నిస్సహాయంగా ఉంటే సంక్షోభం చాలా తీవ్రంగా మారుతుంది. అది మన దేశానికి సంబంధించినది. ఢిల్లీ పాలకులు దేశ రక్షణ గురించి గానీ, రూపాయి విలువ పతనం గురించి గానీ ఆందోళన చెందకపోవడం దురదృష్టకరం. రూపాయి డాలరును బలంగా ఎదుర్కొగలిగేలా గత మూడు నెలలుగా రూపాయి పతనమవుతున్నా ప్రభుత్వం ఏమీ చేయడం లేదు. ఒక్కసారి రూపాయి పతనం అవుతూనే ఉంటే ప్రపంచ శక్తులు దాని పూర్తి ప్రయోజనాన్ని పొందుతాయి. దీనిని ఆపడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అంటూ నాటి ప్రభుత్వాన్ని నిందించారు. తీరా నరేంద్రమోడీ ఏలుబడిలోకి వచ్చి పదేళ్లు దాటిన తర్వాత అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ పతనమోతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుత క్యాలెండర్ సంవత్సరంలో డాలర్తో పోలిస్తే రూపాయి విలువ ఒకశాతం క్షీణించింది. ఇదే ఒక రికార్డు కాగా గురువారం ఈ పతనం మరింత దిగ్భ్రాంతికర స్థాయికి చేరింది. రూపాయి విలువ 85.08కి పడిపోయింది. ఇది ఆ ముందు రోజుతో పోలిస్తే 14 పైసల తగ్గుదల. అంటే ఒక్క డాలర్కు బదులుగా 85 రూపాయల ఎనిమిది పైసలు చెల్లించాల్సి వస్తుందన్నమాట) రూపాయి విలువ ఈ స్థాయిలో పతనం కావడం గతంలో ఎన్నడూ లేదు. ఈ పరిణామం ఆర్థిక నిపుణుల్లో కలకలం రేపింది. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా హడావిడిగా దిద్దుబాటుచర్యలు చేపట్టింది. దీర్ఘకాలంలో ఈచర్యలు ఏమాత్రం ఫలితాలను సాధిస్తాయో వేచి చూడాల్సిందే! రూపాయి పతనం కొంతకాలంగా కొనసాగుతూనే ఉండటమే ఈ సందేహాలకు కారణం. సెప్టెంబర్ నెల నుండి ఈపతనం స్పష్టంగానే కనిపిస్తోంది. సెప్టెంబర్ 12న డాలర్తో పోలిస్తే రూపాయి విలువ రూ.83.98కి పడిపోయింది. అప్పట్లో అదో రికార్డు. ఆ స్థాయికి రూపాయివిలువ పడిపోవడం అదే మొదటిసారి కావడంతో కలకలం రేగింది. మార్కెట్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఆర్థిక నిపుణులు రకరకాల విశ్లేషణలు చేశారు. అయితే ప్రభుత్వానికి అప్పట్లో ఈ విషయమే పట్టలేదు. ఫలితంగా పతనంలో రూపాయి కొత్త రికార్డులు సృష్టించడం ప్రారంభమైంది. రూపాయి పతనం అవుతోందని రోజూ వింటున్నాం కాదు కాదు సంవత్సరాల నుంచి వింటున్నాం. ఎందుకీ పరిస్థితి. అభివృద్ధి చెందుతున్న దేశం కదా మనది. మరి రూపాయి విలువ పెరగాల్సింది పోయి ఎందుకు తగ్గుతోంది?రూపాయివిలువ తగ్గిపోతోంది. కాబట్టి మన జేబులో డబ్బు ఎక్కువగా ఖర్చు చెయ్యాల్సి వస్తోంది. అంటే ఇదివరకటి కంటే ఎక్కువ డబ్బువస్తూ ఉండాలి. మరి అలా జరుగుతోందా? రూపాయి ఎంతలా పతనమైయిందో, అంతలా ప్రజల జీతాలు పెరుగుతున్నాయా? గత 10 ఏళ్లలో డాలర్‌తో రూపాయి మారకపు విలువ 25శాతం పతనమైంది.



అప్పట్లో 3000రూపాయలు ఉండే ఇంటి అద్దె 15,000రూపాయలు అయింది. ఆ లెక్కన అప్పట్లో నెలకు 10,000రూపాయలు సంపాదించేవారు. ఇప్పుడు నెలకు దాదాపు 50,000రూపాయలు దాకా సంపాదించాలి. ఆ స్థాయిలో సామాన్యుల వేతనాలు పెరుగుతున్నాయా? లేదు కదా కాబట్టి రూపాయి పతనంవల్ల నష్టపోతున్నది పేదలు, మధ్య తరగతివారు, సామాన్యులే, పదేళ్లకిందట ఒక డాలర్ కోసం మనం 63 రూపాయలు చెల్లించాల్సి వచ్చేది. మరి ఇప్పుడు 85 రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. అమెరికాతో పోల్చితే ఇండియా చాలా వేగంగా వృద్ధి చెందుతున్న దేశం. మరి అలాంటప్పుడు రూపాయి బలపడాలి కదా? ఎందుకు పతనం అవుతోంది అనే ప్రశ్న మనకురావచ్చు. దీనికి కారణం డాలర్ అంతర్జాతీయ స్టాండర్డ్‌కరెన్సీగా ఉండటమే ప్రతీ దేశమూ విదేశాలతో వ్యాపారం చేసేందుకు డాలర్ల రూపంలో చేస్తున్నాయి. దాంతో డాలర్ విలువ పెరుగుతూనే ఉంది. ఆ స్థాయిలో రూపాయి విలువ పెరగట్లేదు. మనం విదేశాలతో రూపీలో వాణిజ్యంచేస్తే, రూపాయి విలువ బలపడగలదు. కానీ అమెరికా అందుకు ఒప్పుకోవట్లేదు. ఆంక్షలు విధిస్తామని వార్నింగ్ ఇస్తోంది. ఇలా ఇండియాను అమెరికా ఆర్థికంగా అణచివేస్తోంది. రూపాయి బలహీనపడుతోంది అనే పదం సాధారణంగా మనకు డైరెక్టుగా అర్థంకాదు. దాని ప్రభావం మనపై ఎలా పడుతుందో ప్రత్యక్షంగా తెలియదు. కానీ పరోక్షంగా ఆ ఎఫెక్ట్ కనిపిస్తూ ఉంటుంది. ఇదివరకు కూరగాయలు కొంటే 100రూపాయలకి సంచినిండేది, ఇప్పుడు 500రూపాయలు పెట్టినా నిండట్లేదుకదా? దీనికి కారణం రూపాయి పతనం అవుతుండటమే. ఒక్క కూరగాయలే కాదు ఉప్పులు, పప్పులు, నూనెలు, ఇంట్లోవాడే ప్రతీ,నిత్యవసరం ధర పెరుగుతూంటుంది. ఈ పతనం ఇంకా పెరిగే అవకాశాలే ఉన్నాయి. అంటే ధరలు మరింత పెరగడం ఖాయం. రూపాయి పతనం వల్ల పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు బాగా పెరుగుతున్నాయి. ఎందుకంటేమనం విదేశాల నుంచి చమురును ఎక్కువగా కొంటున్నాం. దాంతో భారీగా చెల్లింపులు జరుపుతున్నాం. దాంతో చమురును ఎక్కువ ధరకు కొన్నట్లు అవుతోంది. దాని నుంచి తీసే పెట్రోల్, డీజిల్, గ్యాస్ సహా పెట్రోఉత్పత్తుల ధరలన్నీ పెరుగుతూనే ఉన్నాయి. ఇకపోతే ద్రవ్యోల్బణం ఈ పదం చాలా మందికి అర్థంకాదు. కానీ అదే మన కొంపముంచుతోంది. ధరలు పెరగడమే ద్రవ్యోల్బణం. మన నెలవారీ బడ్జెట్ ప్రతీ నెలా పెరుగుతూనే ఉంది. కారణం ద్రవ్యోల్బణం. కోడిగుడ్డు ఒకప్పుడు 25పైసలు తర్వాత రూపాయి అయింది. గత సంవత్సరం 5 రూపాయలైంది. ఈ సంవత్సరం 8రూపాయలు అయింది. కోళ్ల దాణా, కరెంటు ఖర్చుకూలీ వేతనాలు,నిజా ఖర్చులు,రవాణా ఖర్చులు ఇలా అన్నీ పెరుగుతూ గుడ్డు ధర కూడా పెరిగింది. మరి అన్నీఎందుకు పెరిగాయి అదే ద్రవ్యోల్బణం, ఇలా ఒకదానిపై ఒకటి ఆధారపడుతూ పెరుగుతూనే ఉన్నాయి. ఇకఎన్నాళ్లు ఈ డాలర్ ఆధిపత్యం? ఆసియాలో రూపీ రూపంలో వాణి జ్యం జరపాలనే డిమాండ్లు ఉన్నాయి. ఈదిశగా అడుగులు పడితే మన కష్టాలు తీరగలవు. రూపాయి విలువ బాగా పెరిగి మన ద్రవ్యోల్బణం తగ్గుతుంది. అప్పుడు అన్నీ తక్కువ ధరకే లభిస్తాయి. బ్రిక్ దేశాలు ఉమ్మడి కరెన్సీని ప్రవేశపెట్టి డాలర్‌కు చెక్ పెట్టాల్సిన టైమ్ వచ్చినట్లే. కాబట్టి ఇప్పటికైనా అడుగులు పడకపోతే, 140కోట్లమంది భారతీయులు మరింతగా నష్టపోతారు. అయితే ఈనష్ట నివారణ చర్యలు జరగాలంటే రిజర్వ్ బ్యాంక్ తనచేతిలో ఉన్న ద్రవ్యపరపతి విధాన సమీక్షద్వారా దీన్ని కట్టడిచేయవచ్చు. అయితే అదిసులువైన అంశంకాదు. ప్రభుత్వాలు ఉద్యోగ కల్పన, మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి. దీంతో ఉత్పత్తి పెరిగి ఎగుమతులు చేయడం ద్వారా విదేశీ మారక ద్రవ్యం ఆర్జించి రూపాయి స్థిరీకరణ చేయవచ్చు. మౌలిక వసతుల కల్పన, శాంతిభద్రతలను మెరుగుపర్చడంతో దేశంలో విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచవచ్చు. దేశీయంగా ఎలక్ట్రానిక్ సంస్థలు నెలకొల్పడం, ఉన్నవాటి సామర్థ్యాన్ని, ఉత్పత్తిని పెంచి దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించాలి. దేశీయ ఉత్పత్తుల పైసుంకాలను తగ్గించడం ద్వారా ఎగుమతులకు అవకాశం కల్పించాలి. ●

6-1Pg5.qxd:6-1Pg5.qxd 1/1/02 7:05 AM Page 1



# 'ఆప్' హాయాంలో అన్నీ ఆపదలే..

## కేజ్రీవాల్ లక్ష్యంగా ప్రధాని మోడీ నిశిత విమర్శలు, ఢిల్లీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ప్రధాని

**న్యూఢిల్లీ, జనవరి 5:** దేశరాజధాని ఢిల్లీలో గత పదేళ్లలో విపత్తునే చూసామని అభివృద్ధినే ఢిల్లీ ప్రజలు ఇపుడు కోరుకుంటున్నారని ప్రజల కోసం బిజెపి పనిచేస్తుందన్ననమ్మకం ప్రజలకు ఉందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఢిల్లీలో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. ప్రజావిశ్వాసం పెరగడంతోనే హర్యానా, ఒడిశా, మహారాష్ట్ర వంటి పలు రాష్ట్రాల ఎన్నికల్లో గెలిచిందని, ఈసారి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలుస్తుందనే గట్టినమ్మకం ఉందని అన్నారు. ఢిల్లీలో వేలకోట్ల విలువైన అభ్రివృద్ధిప్రాజెక్టులకు శంకుస్థాపనచేసామని, రాబోయే 25 ఏళ్ల దేశానికి ఢిల్లీకి చాలాకీలకమని వికసిత్‌భారత్ లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని అన్నారు. ఢిల్లీఉజ్వలభవిషనయత్తుకోసం బిజెపికి ఒక్క అవకావం ఇవ్వాలని, ఢిల్లీని బిజెపి అభివృద్ధి పథంలోకి తీసుకువెళుతుందని అన్నారు. ప్రపంచంలోనే ఉత్తమ నగర హోదాను తీసుకురాగలిగే సత్తా బిజెపికి మాత్రమే ఉందని మోడీ అన్నారు. ఆప్‌దానుంచి ఢిల్లీని తొలగించి ఢిల్లీప్రజల మనసులు గెలుచుకునేందుకు ఇదే సమయమని ఆయన బిజెపి కేడర్‌కు ఉద్బోదించారు. పదేళ్ల ఆప్ పాలనలో ఢిల్లీ గాడితప్పిందని అందువల్లనే ఇపుడు బిజెపిని కోరుకుంటున్నారని అన్నారు.



కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ ప్రజావ్యతిరేక పార్టీ అని దుయ్యబట్టారు. ఢిల్లీప్రజలకు వచ్చిన ఆపదను దూరంచేయడానికి తామున ఇరంతరం కృషిచేస్తున్నామన్నారు. కొవిడ్ సమయంలో ప్రజలంతా సరైన వైద్యసదుపాయాలులేక ఇబ్బందులు పడుతుంటే కేజ్రీవాల్ మాత్రం అద్దాలమేడ నిర్మించుకోవడంలో బిజీగా ఉన్నారని మండిపడ్డారు. ఢిల్లీ బిజెపి చీఫ్ వీరేంద్ర సచ్‌దేవా మాట్లాడుతూ ఢిల్లీ అబివృద్ధి ప్రాజెక్టులకోసం కేంద్ర ప్రభుత్వం 12,200 కోట్లు కేటాయించిందని అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టిసారించిందని రిథాలా కుండ్లి మెట్రో పొడిగింపు, జనక్‌పురి, కృష్ణాపార్క్ మెట్రోలైన్,ర్యాపిడ్‌రైల్ కారిడార్ వంటిప్రాజెక్టులను ఆయన ఏకరువుపెట్టారు. ఢిల్లీని ఎవరైనా అభివృద్ధిచేస్తే ఆది ప్రధాని మోడీ మాత్రమేనని అన్నారు.

**ఢిల్లీ మీరట్ నమోభారత్ కారిడార్ ప్రారంభించిన ప్రధాని మోడీ**

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న ఢిల్లీలో రాజకీయ పార్టీలు తమతమ ఎన్నికల హామీలను కుమ్మరిస్తున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి అయితే నోటిఫికేషన్ వెలువడకముందే పలు అభివృద్ధి ప్రాజెక్టులతో ప్రజల్లోకి వెళుతోంది. ప్రధాని మోడీ ఢిల్లీపై ప్రత్యేక దృష్టిసారించారు. ఇప్పటికే పలుసార్లు పర్యటించిన మోడీ తాజాగా ఢిల్లీ మీరట్ రీజినల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ కారిడార్‌నుప్రారంభించారు. షాహిబాబాద్‌నుంచి ఢిల్లీలోని నూఅశోక్‌నగర్‌కు ఈ మెట్రోరూటు ఉంటుంది. ఈకారిడార్‌లోనే యుపిలోని సాహిబాబాద్‌నుంచి అశోక్‌నగర్‌కు కొత్త నమోదభారత్ రైలును ప్రారంభించారు. ప్రధానిమోడీ ఈరైలులోప్రయాణించి కొందరితో ముచ్చటించారు. నమోభారత్ రైళ్లు ఇపుడు ఈకారిడార్‌తో ఢిల్లీలోకి ప్రవేశించినట్లవుతోంది. 55 కిలోమీటర్ల ఆరార్‌టిఎస్ కారిడార్ న్యూ అశోక్‌నగర్ మీరట్‌సౌత్ మధ్య 11 స్టేషన్లలో ఆగుతుంది. ఆదివారం సాయంత్రంనుంచే వాణిజ్య సర్వీసులు ప్రారంభించారు. ప్రతి 15 నిమిషాలకు ఒక రైలు ఉండేలా చర్యలు తీసుకున్నారు ఈ రైళ్లలో ప్రయాణ ఛార్జి స్టాండర్డ్ కేటగిరికి 150, ప్రీమియం కోచ్‌కు 225 రూపాయలుగా నిర్ణయించారు. గత ఏడాది అక్టోబరు 20వ తేదీ షాహిబాబాద్, దుహాయి డిపోట్ మధ్య ఉన్న 17 కిలోమీటర్ల ప్రయారిటీ సెక్షన్‌ను కూడా ప్రారంభించారు.



## పోర్బందర్ తీరంలో కుప్పకూలిన ధృవ్ హెలికాప్టర్

# ముగ్గురు సిబ్బంది మృతి

**పోర్బందర్(గుజరాత్), జనవరి 5:** సాయుధ దళాల్లో పనిచేస్తున్న తేలికపాటి అడ్వాన్స్‌డ్ ధృవ్ హెలికాప్టర్ రాష్ట్రంలోని పోర్బందర్‌లో కుప్పకూలిపోయింది. ఇండియన్ కోస్ట్‌గార్డ్‌లో కార్యకలాపాలకు వినియోగిస్తున్న ఈ ధృవ్ హెలికాప్టర్‌లోని ముగ్గురు క్రూ సిబ్బంది కూడా అక్కడికక్కడే మృతిచెందారు. హెలికాప్టర్ కూలిపోవడానికి గల కారణాలు మాత్రం తెలియరాలేదు. ప్రమాదానికి సంబంధించి విచారణకు ఆదేశించినట్లు ఆర్మీ నౌకాదళాలు ప్రకటించాయి. సాధారణంగా నిత్యనిర్వహించే గస్తీకార్యకలాపాల్లోనే ఈ ధృవ్ హెలికాప్టర్ తిరుగుతోంది. అయితే ఒక్కసారిగా హెలికాప్టర్ కుప్పకూలడానికి గల కారణాలు సాంకేతిక లోపాలా లేక విద్రోహ చర్యలా అన్న అంశంపై ఇపుడు కోస్ట్‌గార్డ్ దర్యాప్తుచేస్తోంది. ఈ ప్రమాదంలో మరికొందరికి కూడా గాయాలయ్యాయి. వారిని సివిల్ ఆసుపత్రికి తరలించి వైద్యసేవలందిస్తున్నారు. భారత ప్రాదేశిక జలవనరులప్రాంతంలో ఈ ధృవ్ హెలికాప్టర్లు నావికా దళాలకోసం సముద్ర తీరప్రాంతాలు, సముద్రజలాల్లో అంతర్జాతీయ సరిహద్దులవెంబడి గస్తీ తిరుగుతుంటాయి. కేవలం గస్తీకార్యకలాపాలకోసమే వాటిని రప్పించారు. నాలుగు నెలల క్రితం గత ఏడాది సెప్టెంబరులో ఇలాంటి తేలికపాటి ధృవ్ హెలికాప్టర్ పోర్బందర్ తీరంలోనే అరేబియా సముద్రంలో కూలిపోయింది. ఇద్దరు క్రూ సిబ్బందిని రికవరీ చేసారు. ఈ మిషన్‌లో పైలట్‌గా పనిచేసిన రాకేష్‌కుమార్‌రాణా ఆచూకీ ఇప్పటికీ తెలియలేదు. నెలరోజులపాటు సోదాలు గాలింపుచేసినతర్వాత పైలట్ మృతదేహం అక్టోబరులో గుజరాత్‌కోస్తాతీరంలోనే కోస్ట్‌గార్డ్ గుర్తించింది. మోటార్ ట్యాంకర్ హరిలీలాలో ఉన్న ఒక గాయపడిన వ్యక్తిని రక్షించేక్రమంలోనే ఈప్రమాదం జరిగింది. పోర్బందర్ కోస్తాకు 30 కిలోమీటర్ల దూరంలో ఆనాడు ఈ ప్రమాదం జరిగింది. అలాగే రెండేళ్ల క్రితం ధృవ్ హెలికాప్టర్‌లలో లోపాలున్నట్లు గుర్తించారు. వీటిని ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ కూడా వినియోగిస్తున్నాయి. కొన్ని విబాగాల్లో డిజైన్లలో ఉన్న లోపాలను గుర్తించారు. వరుసప్రమాదాలతో వీటిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత లోపాలు సరిచేయాలని ప్రభుత్వానికి నివేదించారు. సేఫ్టీ ఆడిట్ తర్వాత మళ్లీ వీటిని త్రివిధ దళాల్లోకి ప్రవేశపెట్టారు. మొత్తం 325 తేలికపాటి అడ్వాన్స్‌డ్ ధృవ్ హెలికాప్టర్లు పనిచేస్తున్నాయి. అన్నింటినీ సాంకేతిక తనిఖీలు నిర్వహించిన తర్వాత మళ్లీప్రవేశపెట్టారు. 2023లోనే వీటిపై ప్రమాదాలు ఎక్కువ జరగడంతో ఆర్మీ ఎయిర్ ఫోర్స్‌లు మేలుకున్నాయి.



## ఉగ్ర స్థావరాలపై ఇజ్రాయెల్ తీవ్ర దాడులు

### రెండు రోజుల్లో 100పైగా లక్ష్యాలు

**జెరూసలేం, జనవరి 5:** హమాస్‌పై ఇజ్రాయెల్ తన దాడులను తీవ్రతరం చేసింది. ఈ క్రమంలోనే గత రెండు రోజుల్లో 100కుపైగా ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడినట్లు ప్రకటించింది. ఇటీవలి కాలంలోనే తమ దేశంపైకి రాకెట్ దాడులు జరిపిన ప్రదేశాలనూ లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడించింది. ఇజ్రాయెల్ దాడుల్లో పదుల సంఖ్య పౌరులు మృతి చెందినట్లు పాలస్తీనా అధికారులు తెలిపారు. హమాస్ నెట్‌వర్క్ అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడులతో గాజా ఇప్పటికే అతలాకుతలమైంది. అయినప్పటికీ ఇటీవలి కాలంలో హమాస్ ఉగ్రదాడులు మరోసారి వరుస రాకెట్ దాడులకు తెగబడుతున్నారు. ఇవి ఇలాగే కొనసాగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇజ్రాయెల్ రక్షణ శాఖ మంత్రి కాట్జ్ ఇటీవల హెచ్చరించారు. ఈ క్రమంలోనే దాడులను ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.

గాజా వ్యాప్తంగా రెండు రోజుల్లో 100కుపైగా ఉగ్ర లక్ష్యాలపై వాయుసేన దాడులు జరిపింది. పదుల సంఖ్యలో ఉగ్రవాదులను మట్టుబెట్టింది' అని ఇజ్రాయెల్ మిలిటరీ ఓ ప్రకటనలో తెలిపింది. ఇదిలా ఉండగా టెల్‌అవీవ్ దాడుల్లో శనివారం 30 మందికిపైగా పౌరులు మృతి చెందినట్లు గాజా అధికారులు తెలిపారు. మరోవైపు ఓ ఇజ్రాయెల్ బందీ విడియోను హమాస్ విడుదల చేసిన విషయం తెలిసిందే.

ఈ విడియోలో 19 యేళ్ల లిరి అల్బాగ్ న ఆవేదనను వ్యక్తం చేశారు. 450 రోజులకుపైగా తాను హమాస్ చెరలో బందీగా ఉన్నట్లు విడియోలో వెల్లడించారు. బందీలను రక్షించాలని టెల్‌అవీవ్ నాయకులకు విజ్ఞప్తి చేశారు. లిరి అల్బాగ్ ఓ నిఘా సైనికురాలని ఇజ్రాయెల్‌కు చెందిన వార్తా సంస్థలు వెల్లడిస్తున్నాయి.

# లడ్కీబెహెన్ లబ్దిదారుల స్క్రూటినీ తప్పదు

### మహిళా మంత్రి అదితి తత్కారే



**ముంబయి, జనవరి 5:** మహారాష్ట్రప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి మాఝీలడ్కిబహిన్ యోజన స్కీంలో ఉన్న 2.63 కోట్లమంది లబ్దిదారుల జాబితాను మరోసారి పరిశీలించి క్రోడీకరిస్తామని డిప్యూటిసిఎం చెప్పారు. లడ్కిబహిన్ పథకం గత ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వంప్రారంబించింది. అర్హులైన మహిళలకు ఈ పథకం కింద ప్రతినెలా రూ.1500 నేరుగా వారి ఖాతాల్లోనే జమచేసేవిదంగా అప్పట్లో షిండే ప్రభుత్వం అమలుచేసింది. మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి గెలుపులో ఈ పథకం కీల కపాత్రపోషించింది. అయితే రాష్ట్రమహిళా శిశు సంక్షేమశాఖ కథనం ప్రకారం సుమారు 20 లక్షలమంది ఈ పథకం లబ్దిదారులు ఈ పథకం నుంచి వైదొలగాలని దరఖాస్తు చేసారని, వారు ఇప్పటికే మరికొన్ని పథకాలు పొందుతున్నందున ఈ పథకంలో కొనసాగేందుకు విముఖత చూపించినట్లు వెల్లడించారు. ఈ లబ్దిదారులు నమో షేత్కారి, ఇతర డిబిటి పథకాల్లో ఉన్నా రని ఈ పథకం కిందకు వస్తే అవన్నీ రద్దవు తాయన్న భావనతో లడ్కిబెహెన్ పథకంనుంచి తప్పుకునేందుకే సిద్ధపడుతున్నారని మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి అదితి తత్కారే వెల్ల డించారు. అలాగే కుటుంబ ఆదాయం సాలీనా రూ.2.50 లక్షలకు మించి ఉంటే వారికి ఈ పథకం వర్తించదు. అయితే తాము అర్హులైన లబ్దిదారులు ఎవ్వరినీ తొలగించడంలేదని ఆశాఖ అధికారులు చెపుతున్నారు. అనేకమంది లబి ్దదారులు ఈపథకాన్ని దుర్వినియో గంచేస్తు న్నారని, పథకంలోని లొసుగులు ఆధారంగానే బినామీ పేర్లతో పథకం లబ్దిపొందుతున్నట్లు మహిళా సంక్షేమశాఖ అధికారులు గుర్తించారు. దీనివల్ల నిజమైన లబ్దిదారులు నష్టపో తున్నారన్నారు. అయితే ఇప్పటికే ఎంవిఎ ఈ పథకంపై ధనుమాడుతోంది. ఎన్నికలకోసమే లడ్కిబహిన్ పథకాన్ని ప్రవేశపెట్టారని, అధికా రంలోకి వచ్చాక ఇపుడు లబ్దిదారులను స్క్రూటినీ చేస్తున్నారన్నారు. ఈపథకాన్ని ఎన్నికల్లో లబ్దికోసం హడావిడిగాప్రవేశపెట్టారని ఎన్నికలు ముగిసిన తర్వాత ఏక్‌నాథ్‌షిండే ముఖ్యమంత్రి పదవి కూడా పోయిందని దీనితో ఆయన ప్రవేశపెట్టిన పథకాలు కూడా పోయాయని ఎంవిఎ నాయకులు ఎద్దేవా చేస్తున్నారు.

## ప్రతినిధుల సభకు ఆరుగురు ప్రవాస భారతీయుల ఎన్నిక

**వాషింగ్టన్, జనవరి 5:** అమెరికా ప్రతినిధుల సభలో అపూర్వఘట్టం నమోదయింది. చరిత్రలో తొలిసారి అత్యధికంగా ఆరుగురు భారతీయ అమెరికన్‌నేతలు సభ్యులుగా ప్రమాణంచేసారు. వీరంతా డెమొక్రటిక్ పార్టీనుంచి ఎన్నికైనవారే. అత్యంత సీనియ్ అయిన అమీ బెరా ఏడోసారి, రోఖన్నా, రాజా కృష్ణమూర్తి, ప్రమీలా జయపాల మూడోసారి ప్రమాణం చేసారు. ఈ ఆరుగురు సమోసా కాకస్‌గా వ్యవహరిస్తారు. స్పీకర్ పదవికి పోటీపడిన డెమొక్రాట్ అభ్యర్థి హాకీం జెఫ్రీసకు ఓటేసారు. అయితే రిపబ్లికన్ అభ్యర్థి మైక్ జాన్సన్ గెలిచారు. అత్యంత సీనియర్ డాక్టర్ అమీ బెరా ఏడోసారి ప్రమాదణం చేసారు. 12 ఏళ్లుగా సభ్యుడిగా ఉన్న ఆయన కాలిఫోర్నియాలోని ఏడో కాంగ్రెస్ జిల్లానుంచి వచ్చారు. ప్రమాణం తర్వాత మాట్లాడుతూ మరింతమంది భారతీయ అమెరికన్లు చట్టసభలకు రావాలని కోరుకుంటున్నామన్నారు. మొత్తం ఆరుగురు ఒక గ్రూప్‌ఫోటోను షేర్‌చేసారు. అలాగే వర్జీనియాలోని పదవ కాంగ్రెస్ జిల్లానుంచి సుహాస్



సుబ్రహ్మణ్యం సభకు కొత్తగా వచ్చారు. మిచిగాన్‌లోని 13వ కాంగ్రెస్ జిల్లానుంచి ఎన్నికైన తనేదార్ తర్వాత కాలిఫోర్నియాలోని 17వ కాంగ్రెస్ జిల్లానుంచి రోఖన్నా కూడా ఎన్నికయ్యారు ఇల్లినాయిస్‌లోని 8వ కాంగ్రెస్ జిల్లానుంచి రాజా కృష్ణమూర్తి ప్రమాణం చేసారు. వాషింగ్టన్‌లోని ఏడవ కాంగ్రెస్ జిల్లానుంచి ఎన్నికైన ప్రమీలా జయపాల్ సభ్యురాలిగా ప్రమాణం చేసారు. అమెరికా ప్రతినిధుల సభకు ఎన్నికైన తొలి భారతీయ అమెరికన్ మహిళగా రికార్డు ఉంది. అత్యంత శక్తివంతమైన ప్రగతిశీల సభ్యుల గ్రూప్‌నకు నేతగా కూడా ఉన్నారు.

## గుజరాత్‌లో రైలు పట్టాలు దాటుతుండగా

# కచ్ ఎక్స్‌ప్రెస్ ఢీకొని ముగ్గురు దుర్మరణం

**భుజ్, జనవరి 5:** రైలు కింద పడి ఓ మహిళ, ఆమె ఇద్దరు కుమారులు దుర్మరణం చెందారు. ఆ ఇద్దరు కుమారుల్లో ఒకరు రెండు నెలల శిశువు. గుజరాత్ రాష్ట్రంలోని కచ్ జిల్లాలో ఈ ప్రమాదం జరిగిందని ఆదివారం పోలీసులు తెలిపారు. కాగా, కచ్ ఎక్స్‌ప్రెస్ రైలు ముంబై వెళుతుండగా శుక్రవారం రాత్రి ఈ ప్రమాదం భీమ్‌సాగర్ రైల్వే స్టేషన్ సమీపంలో చోటు చేసుకుందని గాంధీధామ్ రైల్వే పోలీసు స్టేషన్‌కు చెందిన పోలీసు అధికారి తెలిపారు. అంజర్



ప్రాంతానికి సమీపంలోని ఓ ఫ్యాక్టరీలో పనిచేసే భార్యభర్తలు తమ ఇద్దరు కుమారులతో కలిసి రైలు పట్టాలు దాటుతుండగా ఇద్దరు పిల్లలుసహా సదరు మహిళ రైలు కిందపడి దుర్మరణం చెందారని పోలీసులు తెలిపారు. మృతులను జనతాభాయి, మహేశ్ (9),ప్రిన్స్ (రెండు నెలలు)గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఈ రైలు ప్రమాదం నుంచి ఆమె భర్త తప్పించుకోగలిగాడని వారు అన్నారు. కాగా, పోస్టుమార్టం తర్వాత ముగ్గురి మృతదేహాలను బాధిత కుటుంబానికి అప్పగించినట్లు తెలిపారు.

## పూరీ జగన్నాథ ఆలయంపై డ్రోన్ చక్కర్లు



**పూరీ, జనవరి 5:** ప్రసిద్ధపుణ్యక్షేత్రం అయిన పూరీ జగన్నాథుడి ఆలయంపై డ్రోన్ తిరగడం కలకలం సృష్టిస్తోంది. ఆదివారం తెల్లవారుజామున ఈ డ్రోన్ తిరిగినట్లు పోలీసులు తెలిపారు. పూరి జగన్నాథుడి ఆలయం సహా చుట్టుపక్కల ప్రాంతం నోఫ్లై జోన్‌లో ఉంది. అయితే తెల్లవారుజామున 4 గంటలప్రాంతంలో ఆలయంపై ఒక డ్రోన్ అనుమానాస్పద రీతిలోకనిపించింది. అరగంటసేపు అది గుడిపై చక్కర్లు కొట్టింది. దీనితో భద్రతాపరమైన ఆందోళనలు ఉదయిస్తున్నాయి. డ్రోన్ ఎక్కడినుంచి వచ్చిందో తెలియాల్సి ఉంది. ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తుచేపట్టారు. అందుకోసం బ1ందాలను ఏర్పాటుచేసారు. ఆలయంపై డ్రోన్ ఎగరడం చట్టవిరుద్ధం భద్రతా పరమైన నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని భవిష్యత్తులో ఇలాంటివి పునరావ1తం కాకుండా ఆలయం చుట్టూ ఉన్న నాలుగు వాచ్‌టవర్లవద్ద 24 గంటలు పోలీస్ సిబ్బందిని ఏర్పాటుచేస్తామని రాష్ట్రమంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ పేర్కొన్నారు. ఆలయంపై డ్రోన్ ఎగురవేసింది బహుశా సోషల్‌మీడియా వ్లాగర్ కావచ్చని దీని వెనక ఉన్న ఉద్దేశ్యాన్ని తోసిపుచ్చలేమని మంత్రి చెపుతూ నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



## పెళ్లితంతు జరుగుతుంటే

# నగలు, సొమ్ముతో వధువు పరార్!

**లక్నో, జనవరి 5:** గుడిలో వివాహం జరుగుతోంది. పూజారి మంత్రాలు చదువుతుంటే అర్జంట్ అవసరమని చెప్పి వధువు వాష్‌రూమ్‌కు వెళ్లింది. అంతే మళ్లీ తిరిగిరాలేదు. ఒంటిమీదున్న నగదలతోపాటు చేతికందిన సొమ్ముతో పరారయింది. యుపిలోని ఖాజ్ని ప్రాంతంలోజరిగిన ఈ ఘటనతో మోసాపోయానంటూ 40 ఏళ్ల వరుడు మీడియాకెక్కాడు. వరుడికి గతంలోనే వివాహం అయింది. భార్య చనిపోవడంతో మరో పెళ్లిచేసుకోవాలని ప్రయత్నాలు చేసాడు. మధ్యవర్తికి 30 వేలు కమిషన్ ఇచ్చి ఒక సంబంధం కుదుర్చుకున్నాడు. వివాహ ఖర్చులతోపాటు వధువుకు పలు ఆభరణాలు చేయించేందుకు అంగీకరించాడు. అనుకున్న ముహూర్తానికి గుడిలోపెళ్లి ఏర్పాట్లుచేసాడు. దగ్గరిబంధువుల సమక్షంలో రెండోపెళ్లికి సిద్ధమయ్యాడు. వదూవరులు ఇద్దరినీ పీటలమీద కూర్చుండబెట్టి పూజారి పెళ్లి తంతు నిర్వహిస్తున్నాడు. ఇంతలో అర్జంటుగా వాష్‌రూమ్‌కు వెళ్లాలని చెప్పి వధువు పీటలమీద నుంచి లేచింది. తల్లిని తోడుగా తీసుకుని వాష్‌రూమ్ వైపు వెళ్లిన వధువు ఎంతకీ తిరిగిరాలేదు. ఏంజరిగిందని పెళ్లికొడుకు తరపు బంధువులు చూడగా వాష్‌రూమ్ ఖాళీగా ఉంది. వధువు కనిపించలేదు. దీనితో జరిగిన మోసం బయటపడింది. డబ్బు, నగలతో వధువు పారిపోయిందని గుర్తించినవరుడు మీడియా ముందు వాపోయాడు. కొత్తజీవితం కోసం ప్రయత్నిస్తే ఉన్నదంతా పోగొట్టుకున్నానని కన్నీటి పర్యంతం అయ్యాడు.

# ఆ పొరపాటును మళ్లీ చేయను..

## లాలూ వ్యాఖ్యలపై బీహార్ సిఎం నితీష్ స్పందన

**ముజఫరాపూర్,జనవరి 5:** ఒకసారి చేసిన పొరపాటు మళ్లీ ఇక చేయనని బీహార్ సీఎం జెడియు అధినేత నితీష్‌కుమార్ అన్నారు. నితీష్‌కోసం తమ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఆర్జేడి అధినేత మాజీ సీఎం లాలూప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలపై ముజఫర్‌నగర్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. వెనక్కివెళ్లేప్రసక్తేలేదని చెప్పారు. నితీష్ జనతాదళ్, లాలూయాదవ్ ఆర్జేడిలు గతంలో మహాకూటమిగా ఏర్పడి అధికారంలో ఉన్నారని అన్నారు. అయితే విభేదాల కారణంగా కొద్దికాలం క్రితం మహాకూటమికి నితీష్ ఉద్వాసన చెప్పారు. బిజెపితో పొత్తుపెట్టుకుని మళ్లీముఖ్యమంత్రిగా ఆయన పదవిలో కొనసాగుతున్నారు. మాకంటే ముందుకు అధికారంలోకి ఉన్నవాళ్లు చేసిందేమైనా ఉందా ఇంతకుముందు మహిళల పరిస్థితి ఏమిటి సాయంత్రం అయిందంటే జనం ఇళ్లనుంచి బయటకు వచ్చేవారుకాదని, మేం జీవిక దీదీ పథకం ప్రారంబించాక మహిలలు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. వారికి ఏం అవసరం వచ్చినా సాయంచేసేందుకు మేం ఉన్నామని, విపక్షాలతోకలిసి గతంలో నేను రెండుసార్లు తప్పుచేసానని, కానీ ఈరోజు నా పాతమిత్రులతోనే ఉన్నానన్నారు. సమాజంలోని హిందువులు ముస్లింలు అగ్రవర్ణాలు, వెనుకబడిన తరగతులు దళితులను కలుపుకుని మేం ముందుకువెళుతున్నామని ప్రజలు ఇది గుర్తుంచుకోవాలన్నారు. బీహార్ అసెంబ్లీకి మరో ఏడాదిలోగా ఎన్నికలు జరగాల్సి ఉండగా నితీష్ నాయకత్వంలోనే ఎన్నికలు జరుగుతాయనికేంద్ర



హోంమంత్రి అమిత్‌షా పలువురు రాష్ట్ర నాయకులు ప్రకటించారు. ఈ క్రమంలో నితీష్ ఎప్పుడు వచ్చినా ఆర్జేడి ద్వారాలు తెరిచే ఉంటాయని లాలూప్రసాద్ అన్నారు.

# అమెరికాలో భారీ మంచు తుపాను..

# పలు రాష్ట్రాలు అప్రమత్తం

**వాషింగ్టన్, జనవరి 5:** అమెరికా ముంగిట భారీ మంచు తుపాను ముప్పు పొంచి ఉంది. దీంతో అనేక రాష్ట్రాల్లో భారీ స్థాయిలో మంచు, వర్షంతో పాటు అత్యంత కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. ఈ దశాబ్దిలోనే అతి తీవ్ర తుపానుగా వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. దాదాపు పదిహేనుకుపైగా రాష్ట్రాలపై దీని ప్రభావం ఉండనుందని సుమారు 6 కోట్ల మంది ప్రభావితమయ్యే అవకాశం ఉందని సమాచారం. మధ్య అమెరికాలో మొదలైన శీతల తుపాను తూర్పుదిశగా కదలనున్నట్లు నేషనల్ వెదర్ సర్వీస్ వెల్లడించింది. పోలార్ వర్టెక్స్ కారణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. మిస్సౌరీ నుంచి మధ్య అట్లాంటిక్ వరకు ఇది విస్తరించనుందని, గత దశాబ్దిలోనే అతి తీవ్ర శీతల తుపానుగా మారనున్నట్లు అంచనా వేసింది. ఈ ప్రాంతాల్లో ప్రయాణం ప్రమాదకరంగా ఉండనుందని పేర్కొంది. మరోవైపు అమెరికాలో 2011 తర్వాత అత్యంత శీతల జనవరిగా నిలవనుందని ప్రైవేటు వాతావరణ విభాగం 'అక్యూవెదర్' కూడా అంచనా వేసింది. దీని తీవ్రత వారం పాటు ఉండనున్నట్లు తెలిపింది.

వాతావరణ శాఖ హెచ్చరికలతో అనేక రాష్ట్రాలు అప్రమత్తం అయ్యాయి. కెంటకీ, వర్జీనియా, కాన్సాస్, ఆర్కాన్సాస్ రాష్ట్రాలు ఇప్పటికే ఎమర్జెన్సీ విధించాయి. ప్రతికూల వాతావరణాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని మేరీల్యాండ్ గవర్నర్ కూడా ప్రకటించారు. మిస్సిస్సిపీ, ఫ్లోరిడా వంటి దక్షిణాది రాష్ట్రాలు



కూడా ప్రమాదకర చలి వాతావరణం ఉంటుందని హెచ్చరించాయి. మిస్సౌరీ, ఇల్లినోయిలో భారీ మంచు వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

కన్సాస్, ఇండియానా తదితర ప్రాంతాల్లో 20 సెం.మీ., వర్జీనియాలో 10 నుంచి 25 సెం.మీ మే మంచు కురిసే అవకాశం ఉన్నట్లు అంచనా. ఈ తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వాషింగ్టన్ డిసి, బాల్టిమోర్, ఫిలడల్ఫియాలు సిద్ధమవుతున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా అనేక ప్రాంతాల్లో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడనుందని.. వాహనదారులు మంచులోనే చిక్కుకుపోయే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మొత్తంగా అమెరికా పలు రాష్ట్రాల్లో కోట్ల మందిపై ప్రభావం చూపనుందని వాతావరణ శాఖ సూచనలను గమనిస్తూ ఉండాలని సూచించింది.

# అమెరికా దారిలోనే న్యూజిలాండ్ కొత్త వీసా రూల్స్



**వెల్లింగ్టన్, జనవరి 5:** అమెరికా వీసా నిబంధనల్లో మార్పులుచేసిన తర్వాతన్యూజిలాండ్ ఇపుడు వీసా నిబంధనలు మార్చింది. ఇమ్మిగ్రేషన్‌ప్రక్రి సులభతరం చేయడం, వీసా ఉపాధి అవసరాలకు అనేక మార్పులు తెచ్చింది. వీసా మార్పుల్లో ఎంప్లాయర్ వర్క్ వీసా స్పెసిఫిక్ పర్పస్ వర్క్ వీసాపాత్రలకోసం వేతన పరిమితులను తొలగించింది. వలసదారులకు అనుభవ అవసరాన్ని తగ్గించడంతోపాటు కార్మికులకోసం కొత్తమార్గాలను పరిచయం చేయడం వంటివి ఉన్నాయి. ఎంప్లాయర్ వర్క్ వీసా హోల్డర్లు తమ పిల్లలను న్యూజిలాండ్‌కు తీసుకురావాలనుకుంటే వారు ఏడాదికి సుమారు రూ.25 లక్షలకంటే ఎక్కువ ఆదాయం చూపించాలి. ఈ ఆదాయ పరిమితి 2019 నుంచి మారలేదు. వలసవచ్చిన కుటుంబాలు ఆర్థికంగా మెరుగైన జీవనంకోసం దీన్ని ప్రవేశపెట్టారు. దేశంలో కార్మికుల కొరతను తగ్గించి వలసదారుల వర్క్ అనుభవాన్ని మూడునుంచి రెండేళ్లకు తగ్గించారు. ఈకొత్త నిబంధనలతో మరింతమంది ఉద్యోగాల కోసం న్యూజిలాండ్‌కు వెళ్లేందుకు దోహదంచేస్తుంది. కాలానుగుణ కార్మికులకోసం రెండు కొత్త మార్గాలను ప్రవేశపెట్టింది. ఎక్స్‌పీరియన్స్ కలిగిన కార్మికులకు మల్టీ ఎంట్రీ వీసా మూడేళ్లపాటు అందుబాటులో ఉంటుంది. తక్కువ నైపుణ్యం కలిగిన కార్మికులకు ఏడునెలలపాటు సింగిల్ ఎంట్రీ వీసా అందుబాటులో ఉంటుంది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ స్టాండర్‌నడ క్లాసిఫికేషన్ ఆఫ్ ఆక్యుపేషన్స్ స్కిల్ లెవెల్స్ నాలుగులేదా ఐదు కింద పరిగణించే ఉద్యోగాలు పొందేందుకు ఉదోనయగులు రెండేళ్లముందునుంచి వీసా మూడేళ్ల వర్క్ వీసా పొందుతారు. ప్రస్తుతం ఉద్యోగాల్లో ఉన్నవాళ్లు మరోసంవత్సరం పొడిగింపుకోసం దరఖాస్తుచేయవచ్చు. ఏప్రిల్ 2025నుంచి ఇతరపనిలేదా స్టూడెంట్ వీసాలనుంచి ఎఇడబ్ల్యు వికి మారాలనుకునే వారు మధ్యంతర ఉద్యోగ హక్కులు ఇస్తారు. ఉపాధిలో ఉండేందుకు తమ కొత్త వీసాల ఆమోదం కోసం ఎదురుచూస్తున్న వసలదారులకు ఇది సాయం చేస్తుంది.

6-01pg6exHMNWJQE.qxd:6-01pg6exHMNWJQE.qxd 1/1/02 7:23 AM Page 1



# ఆశాజనకంగా ఐదోరోజు పుస్తక మహోత్సవం

## శ్రీశ్రీ, గురజాడ సాహిత్యం ప్రత్యేకంగా స్టాల్స్



విజయవాడ పుస్తక మహోత్సవంలో గురజాడ,శ్రీశ్రీ సాహిత్యం ప్రత్యేకంగా ఏర్పాటైన స్టాల్స్ దగ్గర మాజీ మంత్రి కాల్వ శ్రీనివాస్ తదితరులు

**విజయవాడ, జనవరి 5, ప్రభాతవార్త :** ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న 35వ పుస్తక మహోత్సవానికి 5వ రోజు పుస్తక ప్రేమికులు పోటెత్తారు. ఆదివారం సెలవు రోజు కావడంతో పెద్దలు పిల్లలతో పుస్తక మహహోత్సవాన్ని సందర్శించి వారికి ఇష్టమైన పుస్తకాలు కొనుగోలు చేశారు. ఈ సందడితో స్టాల్స్ నిర్వాహకుల్లో ఉత్సాహం తొణికిసలాడింది. స్టాల్ నెం.153లో శ్రీశ్రీ సాహిత్యం, స్టాల్ నెం.125లో గురజాడ సాహిత్యం, అందే నారాయణస్వామి, పైడిపాల సాహిత్యంతోపాటు నవమల్లెతీగ సాహిత్య పత్రిక లభిస్తోంది. ఆంగ్ల పుస్తకాలపై పిల్లలు, పెద్దలు మోజు చూపుతున్నట్టు ఓ స్టాల్ నిర్వాహకుడు తెలిపారు. రచయితల కోసం ప్రత్యేకంగా కేటాయించిన 42, 43, 44 స్టాల్సులో సైతం తెలుగు సాహిత్యానికంటే ఆంగ్ల సాహిత్యానికే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు. విశాలాంధ్ర, ఎమెస్కో, విజయవాణి వంటి ప్రముఖ సంస్థల స్టాల్సు పుస్తక ప్రేమికులతో క్రిక్కిరిసిపోయాయి. సాహిత్య వేదిక, బాలల వేదికలపై సాహిత్య, బాలల కార్యక్రమాలు యధాతథంగా కొనసాగుతున్నాయి. ఆధ్యాత్మిక పుస్తకాలు, సిద్ధాంత గ్రంథాలు ఎక్కువగా అమ్ముడు పోతున్నట్టు పలు స్టాళ్ళలో చర్చించుకుంటున్నారు. ఆదివారం కావడంతో పుస్తక మహోత్సవాన్ని రాజకీయ ప్రముఖులు కూడా సందర్శించారు. రాయదుర్గం ఎమ్మెల్యే, మాజీ సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కాల్వ శ్రీనివాసులు స్టాల్సులన్నీ తిరిగి పుస్తకాల కొనుగోళ్ళు ఎలా జరుగుతున్నాయో నిర్వాహకుల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యుదయ పద రచనా ఆద్యుడు గురజాడ సాహిత్యం ప్రధానంగా ఒక స్టాల్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. శ్రీశ్రీ సాహిత్యనిధి స్టాల్‌ను పరిశీలించాలన్నారు.. శ్రీశ్రీ సాహిత్యనిధి ఆధ్వర్యంలో శ్రీశ్రీ అభిమాని సింగపల్లి అశోక్‌కుమార్ ఈ స్టాల్ నిర్వహిస్తున్నారన్నారు. ఇక ఆధునీక తెలుగు కవిత్వాన్ని మలుపు తిప్పి గెలుపు తెచ్చిన శ్రీశ్రీ మహాప్రస్థానం వజ్రోత్సవం సందర్భంగా శ్రీశ్రీ అనువదించిన ఆంగ్ల మహాప్రస్థానం ఈ పర్యాయం స్టాల్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేయడంపై ప్రముఖ రచయిత, ఉపన్యాసకులు డాక్టర్ గుమ్మా సాంబశివరావు, దివికుమార్‌లు ప్రసంగించారు. ఆదివారం ఈ స్టాల్‌లో సినిమా రంగంలో శ్రీశ్రీ రంగం శీర్షిక మరో పుస్తకాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చారు.

# గేమ్ ఛేంజర్ ప్రీరిలీజ్ ఫంక్షన్ కి వెళ్లి వస్తూ ప్రమాదం.. ఇద్దరు యువకులు మృతి..

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 5, ప్రభాతవార్త..** గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు యువకులు మృతి చెందారు. ప్రముఖ సినీ హీరో చిరంజీవి తనయుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రముఖ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో ఈనెల 10 న వస్తున్న గేమ్ చేంజెర్ సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్, రాజమహేంద్రవరంలో శనివారం జరిగింది. దీనికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫంక్షన్ కార్యక్రమం పూర్తయి తిరిగి కాకినాడ వైపు వస్తుండగా సీతానగరం కార్గిల్ ఫ్యాక్టరీ వద్ద ఎదురుగా ఐసర్ వ్యాను బలంగా ఢీకొనడంతో కాకినాడకు చెందిన అరవపల్లి మణికంఠ (23), తోకాడ చరణ్ కు బలమైన గాయాలు కాగా మణికంఠ అక్కడికక్కడే మృతి చెందగా చరణ్ ను కాకినాడ జిజిహెచ్ కు తీసుకొస్తున్న సమయంలో మార్గం మధ్యలోనే మృతి చెందాడని మృతుని బంధువులు తెలిపారు. జరిగిన సంఘటనకు నిర్ఘాంత పోయి శోకసంద్రంలో మునిగిపోయిన మృతిని బంధువులు మాట్లాడుతూ 23 ఏళ్ళు నిండని యువకులు సినిమా పిచ్చితో పవన్ కళ్యాణ్ ను చూడాలనే అభిమానంతో ఇంట్లో వెళ్ళద్దని చెప్పినా వినకుండా వెళ్లి మృత్యువాత పడ్డారని, రెండు కుటుంబాలు వీధిన పడ్డాయని కన్నీరు మున్నీరయ్యారు. మణికంఠకు తండ్రి చనిపోవడంతో తల్లి చదివించింది. చరణ్ తన తండ్రితో కలిసి పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరి రెండు కుటుంబాలకి ఆధారం ఏకైక కుమారులు వీరే. వీరి కుటుంబానికి ఆధారం లేదని మాకు న్యాయం చేయాలంటూ, ఇప్పటివరకు పరామర్శించిన వారే లేరని ఆవేదన చెందారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు కుటుంబాలకు న్యాయం చేయాలని ఆవేదంతో వేడుకుంటున్నారు.

## నాగలమడక సుబ్రహ్మణ్యేశ్వరస్వామి రథోత్సవంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో**

ఆంధ్ర, కర్ణాటక సరిహద్దులో ఉన్న సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం నాగలమడక శ్రీవల్లీ దేవసేన సమత శ్రీ సుబ్రహ్మణ్ణేశ్వరస్వామి వారినిరాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత దర్శించుకున్నారు. నాగలమడకలో సుబ్రహ్మణ్ణేశ్వర శష్టి వేడుకలు రెండు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. రెండవ రోజు రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఆదివారం జరిగిన పూజాది కార్యక్రమాలు, రథోత్సవంలో ఎమ్మెల్యే సునీత పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే సునీత, మాజీ మంత్రి వెంకటరమణప్ప, పావగడ ఎమ్మెల్యే వెంకటేష్, ఆలయ అధికారులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలకగా, పురోహితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా హోమం వద్ద పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే పరిటాల సునీత స్థానిక ఎమ్మెల్యే వెంకటేష్‌తో కలసి రథానికి కొబ్బరి కాయలు కొట్టి పూజలు నిర్వహించి శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్ణేశ్వరస్వామి రథోత్సవాన్ని ప్రారంభించి స్వయంగా కాసేపు రథాన్ని లాగారు. ఆ తర్వాత సుబ్రహ్మణ్ణేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలకు అంతా మంచే జరగాలని ఆమె ఆకాంక్షించారు.

## సాహితీవేత్త తంగిరాల వెంకటసుబ్బారావుకు ప్రతిభా మూర్తి జీవితకాల సాధన పురస్కారం ప్రదానం

**విజయవాడ,జనవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** అజోవిభోకందాళం ఫౌండేషన్, జాషువా సాంస్కృతిక వేదిక విజయవాడ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన విశిష్ట పురస్కారాలు, సాహితీ సాంస్కృతిక సదస్సులు, కథా నాటిక పోటీలు నాలుగో రోజు ఆదివారం విజయవంతంగా ముగిశాయి. ప్రతిభా మూర్తి జీవితకాల సాధన పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త తంగిరాల వెంకటసుబ్బారావుకు ప్రదానం చేశారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలోని చుక్కపల్లి ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ సాహితీవేత్త, అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే జ్ఞానపీఠ అవార్డు మాదిరిగానే తెలుగువారికి అజోవిభోకందాళం ఫౌండేషన్ పురస్కారాన్ని ఇస్తోందని అన్నారు. తంగిరాల వెంకట సుబ్బారావు తెలుగు, కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో సుమారు వంద పరిశోధనా పత్రాలను సమర్పించారని తెలిపారు. ఆయన పర్యవేక్షణలో 15 మందికి పిహెచ్‌డిలు, 25 మందికి ఎంఫిల్‌లు వచ్చాయన్నారు. అనేక కవితా సంపుటాలు, కథల పుస్తకాలు, సాహిత్య గ్రంథాలు ఆయన సంపాదకత్వంలో వెలువడ్డాయని తెలిపారు. బెజవాడ గోపాలరెడ్డి కవిత్రయ పురస్కారం, రెండుసార్లు రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రులు ఉగాది పురస్కారం అందించారని అన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన జాషువా సాంస్కృతిక వేదిక కార్యదర్శి గుండు నారాయణరావు మాట్లాడుతూ సాహిత్య రంగానికి తంగిరాల సేవలు అభినందనీయమన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విద్యాలయ విశ్రాంత ఆచార్యులు ఆచార్య బేతవోలు రామబ్రహ్మం మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో విశేష అనుభవం గడించిన ప్రముఖులను సాహితీవేత్తలను సినీ సాహితీ సాంస్కృతిక రంగాల ప్రముఖులను సత్కరించడం అభినందనీయమన్నారు. సాహితీవేత్త అల్లాప్రగడ శ్రీమన్నారాయణ మూర్తి మాట్లాడుతూ భాషలు అంతరించిపోతుండడం సంస్కృతి రంగాలకు ఆదరణ తగ్గిపోతున్న నేటి రోజుల్లో ఇలాంటి సాంస్కృతిక పరిరక్షణ కార్యక్రమాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించడం గర్వకారణమన్నారు. సీనియర్ జర్నలిస్ట్ రెంటాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తంగిరాల వెంకట సుబ్బారావు లాంటి ఉన్నతమైన వ్యక్తులను సత్కరించుకోవడం తెలుగు సాహితి కళారంగానికి గర్వకారణమన్నారు.



తంగిరాల వెంకటసుబ్బారావుకు అజోవిభోకందాళం ఫౌండేషన్, ప్రతిభా మూర్తి జీవితకాల సాధన పురస్కారం ప్రధానం చేస్తున్న దృశ్యం

# రైల్వే అభివృద్ధికి శక్తి వంచన లేకుండా సహకరిస్తా

### - కేంద్ర రైల్వే, జలశక్తి సహాయ మంత్రి వి.సోమన్న - కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి - మంత్రి సవిత

**పెనుకొండ జనవరి 5 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కేంద్ర రైల్వే మరియు జలశక్తి సహాయమంత్రి వి. సోమన్న అన్నారు. ఆదివారం నాడు పట్టణ సమీపంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రారంభోత్సవ సభలో పాల్గొని ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ అంటే అభివృద్ధికి నిర్వచనం అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమం కోసం పాటుపడే సు పరిపాలన దక్షత కలిగిన నాయకుడని , చంద్రబాబు అంటే తనకు ఎంతో ఇష్టమని ఆయన అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలుగు రాష్ట్రాల్లో రైల్వే అభివృద్ధికి తన వంతు సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన శ్రీ సత్య సాయి జిల్లాలో శ్రీకృష్ణదేవరాయ ల రెండవ రాజధానిగా ఉన్న పెనుగొండలో శుభ కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, భారతదేశాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రధాని నరేంద్ర మోదీ అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆర్ఓబి పెనుగొండ పట్టణం అనంతపురం ధర్మవరం మరియు పుట్టపర్తి మధ్య రైల్వే ట్రాక్ ల మీదుగా రోడ్డు రాకపోకులకు అడ్డంకులు లేకుండా సులభతరం చేస్తున్నదన్నారు. నేటితో పెనుగొండ వాసుల చిరకాల కోరిక నెరవేరిందన్నారు. 2021 మార్చి 15 న నిర్మాణం సుమారు రూ.33.50 కోట్లతో 63.4 మీటర్లు అనంతపురం వైపు 443 మీటర్లు పెనుగొ ండ వైపు 130 మీటర్ల అప్రోచ్ పొడవుగా వంతెన నిర్మాణం జరిగి నేడు ప్రజలకు ఉపయోగంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. రైల్వే శాఖకు సంబంధించి కేంద్ర బడ్జెట్ 2009 నుండి 2004 వరకు ఆంధ్రప్రదేశ్ సగటు వార్షిక రైల్వే బడ్జెట్ .రూ .8 8 6 కోట్లు కాగా ప్రస్తుతం 2024 2025 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రైల్వే ప్రాజెక్టుల కోసం రూ. 9151 కోట్లు కేటాయించినట్లుతెలిపారు. అలాగే 2009 నుండి 2014 వరకు 1168 కిలోమీటర్ల ట్రాక్ డబ్బింగ్ పనులు ఆంధ్రప్రదేశ్ లో జరిగినట్లు తెలిపారు. గతం పది సంవత్సరాల నుండి ఆంధ్రప్రదేశ్ లో సుమారు 36 84 కిలోమీటర్ల డబ్బింగ్ పనులు జరిగాయని, అలాగే ట్రాక్ల విద్యుదీకరణ పై కూడా ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించినట్లు ఆయన తెలిపారు. 2014 నుండి ఇప్పటివరకు రైల్వే అభివృద్ధి పనుల కోసం మొత్తం రూ. .33428 కోట్లు కేటాయించడం జరిగిందని, అమృత్ భారత్‌కు సంబంధించి రూ. 33 50 కోట్ల వ్యయంతో రైల్వే స్టేషన్ డెవలప్మెంట్ పథకం కింద మొత్తం 73 స్టేషన్లలోఅభివృద్ధి పనులకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాయలసీమ ప్రాంతంలోని తిరుపతి స్టేషన్ అభివృద్ధి కి రూ. 300 కోట్లతో పనులు జరుగుతున్నాయని, విశాఖపట్నం స్టేషన్ కు రూ.456 కోట్లతో, నెల్లూరు రూ. 103 కోట్లతో, హిందూపురం కు ఏ బి ఎస్ ఎస్ కింద సుమారు రూ.20 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. పుట్టపర్తి రైల్వేస్టేషన్లో 18 కోట్ల రూపాయలతో, పెనుగొండలో కూడా రూ.20 కోట్ల రూపాయలతో గూడ్స్ షెడ్ నిర్మాణానికి పరిపాలన అనుమతి చర్యలు , రూ.3 00 కోట్లతో పెనుగొండ నుండి మాకాజి పల్లి డబ్బింగ్ పనులు పురోగతిలో ఉన్నాయని చా కర్లపల్లి స్టేషన్ ను నెల రోజుల్లో ప్రారంభిస్తామని ఆయనతెలిపారు. అలాగే పెనుగొండ , పుట్టపర్తి ప్రాంతంలో రైల్వే పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందన్నారు.. చాకర్లపల్లి వద్ద అసంపూర్తిగా ఉన్న పనులు నెల రోజుల్లో పూర్తి చేసి ప్రారం భిస్తామన్నారు. పెద్ద చెరువు కట్ట ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద ఆర్వో ఆర్ కోసంఅవసరమైన పనులు అన్నింటిని 30 రోజుల్లో నిర్మాణాల పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రైల్వే శాఖ అధికారులను సభ వేదిక నుంచే ఆయన ఆదేశించారు. హిందూపురం ఎంపీ పార్థసారథి, మంత్రి సవితమ్మ, పుట్టపర్తి ఎమ్మెల్యేపల్లెసింధూర రెడ్డి ల అభ్యర్థనల కు మంత్రి స్పందించి ఆయా ప్రాంతాలలో కూడా సత్వరమే రైల్వే అభివృద్ధి పనులను ప్రారంభించారు.



రైల్వే మంత్రికి పుష్పగుచ్చం అందిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు

# సత్యసాయి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలి

### - కేంద్ర సహాయ మంత్రి సోమన్నను కోరిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 05, ప్రభావార్త ప్రతినిధి:** ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన పుట్టపర్తికి దేశ విదేశాల నుండి ఎంతో మంది సాయి భక్తులు అనునిత్యం విచ్చేస్తుంటారని, అలాంటి ప్రాశస్తం కలిగిన పుట్టపర్తి రైల్వే స్టేషన్‌ను అన్ని విధాల అభివృద్ధి చేయాలని కేంద్ర సహాయ మంత్రి సోమన్నను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు కోరారు. పెనుగొండ రోడ్ ఓవర్ వంతెన ప్రారంభోత్సవానికి ఆదివారం విచ్చేసిన సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి సోమన్న ను పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా మహా సమాధి దర్శనార్థం పుట్టపర్తికి రావాలని ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరిక మేరకు పుట్టపర్తికి విచ్చేసిన కేంద్ర సహాయ మంత్రికి పుట్టపర్తి ప్రశాంతి రైల్వే స్టేషన్లో ఎమ్మెల్యే పల్లి సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుష్ప గుచ్ఛాం అందజేశారు. మంత్రికి సత్యసాయి బాబా ఫోటో బహుకరించి ఘన స్వాగతం పలికారు. కొత్తచెరువు రైల్వే స్టేషన్ సమీపంలోని రైతులు పొలాలకు వెళ్లేందుకు సౌకర్యంగా అండర్ వే బ్రిడ్జి నీ ఫ్లైఓవర్‌గా మార్చాలని కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్నను కోరారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రిని పుట్టపర్తి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ ను ఆధునికరించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు కోరారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి సోమన్న మాట్లాడుతూ, తప్పకుండా రైల్వే వంతెనలతోపాటు పుట్టపర్తి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ ఆధునికరణకు తగిన సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి మంత్రి హామీ ఇచ్చారు. సత్యసాయి జిల్లా తో పాటు ఆంధ్రప్రదేశ్ ,కర్ణాటక రాష్ట్రాల్లో రైల్వే ఆభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని కేంద్ర సహాయ మంత్రి హామీ ఇచ్చారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కేంద్ర సహాయ మంత్రి,ఎంపీ పార్థసారథి , ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు మధ్యాహ్నం భోజనం చేసుకొని అక్కడినుండి ప్రశాంతి రైల్వే స్టేషన్ కు బయలు దేరి వెళ్ళారు. అక్కడి నుంచి సికింద్రాబాద్ కు కేంద్రమంత్రి ప్రత్యేక ట్రైన్లో బయలు దేరి వెళ్ళారు.

స్థానిక పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎంపీ పార్థసారథి లు ప్రశాంతి రైల్వే స్టేషన్ లో కేంద్ర సహాయ మంత్రి సోమన్నకు వీడ్కోలు పలికారు.

# ఇంద్రకీలాద్రిలో 11 నుండి ఆరుద్రోత్సవాలు



దాతకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జనవరి 5, ప్రభాత'వార్త' :** ఈనెల 11 నుండి 13 వరకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో వేంచేసియున్న శ్రీ శివకామసుందరి నటరాజస్వామివార్ల ఉపాలయంలో ఆర్ద్రోత్సవాలు నిర్వహిస్తామని ఇఓ కె రామచంద్రమోహన్ వెల్లడించారు. 12వ తేదీన లింగోద్భవ కాలంలో రాత్రి 9.30కు మహన్యాసం, అభిషేకాది సేవలు, నిర్వహిస్తామన్నారు. రాత్రి 7గంటలు శ్రీ శివకామసుందరి శ్రీ నటరాజస్వామివార్ల దివ్య కళ్యాణోత్సవం నిర్వహిస్తామన్నారు. రాత్రి 11గంటలకు ఆర్ద్రోత్సవం (అభిషేకం, అన్నాభిషేకం) జరుగుతాయన్నారు. ఈనెల 13న ఉత్తర ద్వార దర్శనం, సాయంత్రం ఉత్తవర్లకు నగరోత్సవం నిర్వహిస్తామన్నారు. 12వ తేదీన జరిగే కళ్యాణోత్సవంలో భక్తులు రు.1,116ల టికెట్టు పొంది పాల్గొనవచ్చన్నారు. -వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్య కళ్యాణం: దుర్గమ్మవారి ఆలయంలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల కళ్యాణోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. మేళతాళాలు మంగళవాయిద్యాలు, వేదమంత్రపఠనాలతో వైభవంగా జరిగిన కళ్యాణోత్సవంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. - లోకసంక్షేమార్థం సూర్యోపాసన: దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం లోకసంక్షేమార్థం సూర్యోపాసన సేవలను నిర్వహించారు. ఆదిత్యహృదయం, అరుణపారాయణ లను పఠిస్తూ పూజాదికాలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. - నిత్యాన్నదాన పథకానికి విరాళం: దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,00,116లను ఆదివారం విజయవాడకు చెందిన వీరపనేని యువరాజ్, రేష్మల పేరిట విరాళంగా వారి కుటుంబసభ్యులు ఆలయాధికారులకు అందించారు. దాతలకు దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. - ఆకట్టుకున్న నృత్యనీరాజనం : దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం జరిగిన నృత్యనీరాజనం భక్తులను అలరించింది. హైదరాబాద్‌కు చెందిన శ్రీ తాండవ నృత్య డాన్స్ మ్యూజిక్ అకాడమి గురువు కోన జానకీ మోహన్‌రావు, కోన విజయ్ ల నేతృత్వంలో శిష్యబృందం ఏకదంతాయ, దశావతారములు, బ్రహ్మమురారి, శ్రీలలితా, అలివేలు మంగా విలాసం, శ్రీరామ జయరామ, భావింప సకల, గిరిజా కళ్యాణం యక్షగానం లకు తమ కూచిపూడి నృత్యశైలితో అద్భుత ప్రదర్శనలిచ్చారు. వారికి దుర్గమ్మ ప్రసాదాలు, మెమొంటోలు అందించి అభినందించారు.

## పొగమంచుతో ఆలస్యంగా తిరుగుతున్న రైళ్లు!

**గుంతకల్లు రైల్వే,జనవరి 5,ప్రభాతవార్త** ఉత్తరాదిలో, తూర్పు రాష్ట్రాల్లో కురుస్తున్న దట్టమైన పొగమంచు ప్రభావంతో దక్షిణాది రాష్ట్రాల నుంచి నిత్యం రాకపోకలు సాగించే రైలు సర్వీసులు తీవ్ర ఆలస్యంగా తిరుగుతున్నాయి. న్యూఢిల్లీ, హజరత్ నిజాముద్దీన్, మధుర, అగ్రాస్టేషన్‌ల వరకు మంచు ప్రభావం విపరీతంగా ఉన్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. జమ్ముతావి, చండీఘడ్, అమృత్‌సర్, జైపూర్, అజ్మీర్, పాట్నా, హౌరా, లక్నో, అలహాబాద్, జల్పాయిగురి, అలీపూర్ ద్వార్, గౌహతి దీంతో సిగ్నల్ దృశ్య వీక్షణలు(విజిబిలిటీ) జీరో స్థాయికి పడిపోవడంతో దీని ప్రభావం వల్ల దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుంచి రాకపోకలు సాగించే రైలు సర్వీసులను ప్రయాణీకుల సౌకర్యార్థం కనిష్ట వేగంతో నిర్ణీత సమయం కంటే 6నుంచి 8గంటల పాటు ఆలస్యంతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 8/10వ తేదీల వరకు ఇదే పరిస్థితి ఉండే అవకాశం ఉందని సంబంధిత అధికారులు తెలిపారు.

## బిఐఎస్ 78వ వ్యవస్థాపక దినం సందర్భంగా బిఐఎస్ స్టాండర్డ్స్ కార్నివాల్

**విజయవాడ, జనవరి 4, ప్రభాత'వార్త' :** బిఐఎస్ 78వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బిఐఎస్ విజయవాడ స్టాండర్డ్స్ కార్నివాల్‌ను శనివారం నిర్వహించారు. విజయవాడలోని పొట్లూరి సిద్దార్ద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజిలో జరిగిన ఈ కార్యక్రమంలో బిఐఎస్ సైంటిస్ట్ డి అండ్ జాయింట్ డైరెక్టర్ ఎం రమాకాంతసాగర్ ప్రసంగిస్తూ ప్రతిఒక్కరు ఐఎస్ఐ మార్కు వున్న ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. విద్యావేత్తల్లో నాణ్యమైన సంస్కృతిని అందించడానికి సంస్థల నుండి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. బిఐఎస్ సైంటిస్ట్ డి వివేక్ వర్ధన్‌రెడ్డి బిఐఎస సృష్టించిన మైలురాళ్ళు, విజయవాలను వివరించారు. కఠినమైన నాణ్యతా తనిఖీల ద్వారా వినియోగదారుల భద్రత, నమ్మకాన్ని పెంపొందించడానికి కొనసాగుతున్న ప్రయత్నాలు వివరించారు. ఈ సందర్భంగా నాణ్యత, ప్రమాణాలపై పలు స్కూళ్ళు, కాలేజిలకు చెందిన 500 మంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్నివాల్లో సైన్స్, సాంకేతిక ఆవిష్కరణలు, దైనందిన జీవితంలో ప్రమాణాలపాత్ర ను అవగాహన కల్పించడానికి ఇంటరాక్టివ్ ఎగ్జిబిషన్లు, ఆకర్షణీయమైన కార్యకలాపాలు, పోటీలు నిర్వహించారు. ఐఎస్ఐ మార్క్ ఉత్పత్తులను, హస్తకళలను ప్రదర్శించారు. ప్రత్యేక రోజు కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో నూతన స్టాండర్డ్స్ క్లబ్‌ను ప్రిన్సిపల్ డా కె శివాజిబాబు, విభాగాధిపతి డా వి జగదీష్ సమక్షంలో ప్రారంభించారు. సివిల్ ఇంజనీరింగ్ డా బి రఘు కుమార్, హెచ్ఓడి మెకానికల్ ఇంజనీరింగ్ డా సిహెచ్ పద్మనాభరాజు, హెచ్ఓడి పాల్గొన్నారు.

# వికసిత్ భారత్‌లో రాష్ట్ర యువతతో ప్రధాని మోడీ భేటీ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి 5, ప్రభాతవార్త : వికసిత్ భారత్ కార్యక్రమం కోసం న్యూఢిల్లీలోజనవరి 11,12తేదీల్లో ఆంధ్రప్రదేశ్ యువత (30ఏళ్ళలోపు) ప్రధాని నరేంద్రమోడీ ని కలవనున్నారు. దేశవ్యాప్తంగా ప్రతిభావంతులైన యువతను కలవడానికి కేంద్రప్రభుత్వతం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం వికసిత్ భారత్ కేంద్ర యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ 10ఇతివృత్తాలపై కార్యక్రమాన్ని ఏర్పాటుచేసింది. 1. వికసిత్‌భారత్ కోసం సాంకేతికత, 2. వికసిత్ బి. విరసిత్ బి, 3. వికసిత్ భారత్ కోసం యువతకు సాధికారత, 4 వ్యవసాయంలో ఉత్పాదకతను పెంపొందించడం 5. భారత్ ను ప్రపంచానికి స్టార్టప్ రాజధానిగా మార్చడం, 6. భారత్‌ను క్రీడారంగానికి మేకింగ్ మరియు పిట్‌ది నేషన్. 7. మేకింగ్ ఇండియా గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ పవర్ హౌస్, 8. భారతదేశం పూర్తిగా స్థిరమైన భవిష్యత్తును సాధించేందుకు కృషిచేయడం, 9. భవిష్యత్తుకోసం మౌలిక సదుపాయాలను నిర్మించడం, 10. మహిళలకు సాధికారత కల్పించడం, సామాజిక సూచికలను అమలు చేయడం కేంద్ర యువజన వ్యవహారల మంత్రిత్వ శాఖ ఇంజనీరింగ్ ఫార్మసీ, అగ్రకల్చర్, ఆఆర్ట్స్ అండ్ సైన్సెస్ యువత కోసం ఫేజ్ 1 లో పై థీమ్‌లపై ఆన్‌లైన్‌పరీక్ష నిర్వహించింది. ఇందులో నిపుణుల కమిటీ 4087మందిని ఎంపిక చేసింది. ఉన్నత విద్యామండలి చైర మ్‌న్ ఆచార్య మధుమూర్తి ఎఎన్‌యు కి ఇన్‌చార్జి ఓఎస్డీ ఆచార్య ఆర్‌విఎస్ఎస్ఎన్ రవికుమార్ పర్యవేక్షణలో ఫేజ్-2, ఫేజ్-3ని హోస్ట్ చేయడానికి సిఫార్సు చేసింది. ఫేజ్ 2లో ప్రతి థీమ్‌కు 25మందిని జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత, నిపుణుల కమిటీ మొత్తం 250మంది యువకులను ఎంపిక చేసింది. ఈ సందర్భగా రవికుమార్ మాట్లాడుత 2047నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు భారతప్రభుత్వం వికసిత్ భారత్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందని ఈ నేపధ్యంలో యువతకు ఎలాంటి సౌకర్యాలు, పథకాలు అవసరం, దేశాన్ని ముందుకు తీసుకెళ్ళేందుకు యువత ఆలోచనలు ఏంటనే విషయాలు తెలుసుకకునేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీలకు చెందిన సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులను జూ్యరీ సభ్యులుగా నియమించగా ఆ కమిటీ నిశిత పరిశీలన విద్యార్థులు పరస్పర చర్యల తర్వాత విద్యార్థి నేపధ్యం, కోర్సును అధ్యయనం చేయడం, మెరుగైన సమాజం కోసం యువత ఆలోచనలు అమలు ఉద్దేశ్యం వివరించారు. ఫేజ్ 3లో ప్రతి థీమ్ నుంచి 3 అత్యుత్తమ ఐడియాలు ఇచ్చిన 30మంది యువకులు

# గుడిమల్లం ఆలయ కుంభాభిషేకానికి సన్నాహాలు

**శ్రీకాళహస్తి,శ్రీకాళహస్తి రూరల్,జనవరి 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలంలో వెలసిన చారిత్రాత్మక శైవాలయం పరశురామేశ్వరాలయం కుంబాభిషేకం మార్చి లేదా ఏప్రిల్‌లో నిర్వహించుటకు ఆలయ ధర్మకర్తల మండలి సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఆలయానికి సంబంధించి ఎప్పుడు కుంబాభిషేకం జరిపారన్నది ఇతిమిద్ధంగా తెలియటం లేదు. అయితే అతి పురాతన చారిత్రాత్మక ప్రసిద్ధి చెందిన ఆలయాన్ని ఇటీవల కాలంలో ప్రభుత్వాలు చొరవ చూపటంతో స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పలువురు ప్రయత్నాలు చేయటంతో పురావస్తు శాఖ, పర్యాటక శాఖలు ఆలయ మరమ్మత్తులకు చొరవ చూపారు. ఆలయానికి చెందిన ధర్మకర్తల మండలి చైర్మెన్ బత్తల గిరినాయుడు, ఇఓ రామచంద్రారెడ్డిలు కంచికామకోటి పీఠాధిపతిని కలసి కుంబాభిషేకానికి సంబంధించి చర్చించినట్లు సమాచారం. పీఠాధిపతి మార్చి లేదా ఏప్రిల్‌లో జరుపుకోవచ్చునని సూచించినట్లు సమాచారం. ఈ నేపధ్యంలో పాలకులు సన్నాహాలు చేస్తున్నారు. శ్రీకాళహస్తి నియోజక వర్గానికి సంబంధించిన శైవాలయం గుడిమల్లంలోని పురావస్తు శాఖ పర్యవేక్షణలో ఉన్న పరశురామేశ్వరాలయంలో కుంబాభిషేకం జరిపించుటకు నిర్ణయించటంతో ఆదివారం పురావస్తుశాఖ ఉన్నత శాఖ అధికారులు గుడిమల్లం ఆలయాన్ని పరిశీలించారు. ఇక్కడ పురాతనమైన ఆలయం కాబట్టి ఎప్పుడు మరమ్మత్తులు చేపట్టారో తెలియదు. ఆలయం ఉపరితలభాగం నుంచి లీకేజిలు వస్తున్నాయి. అంతేకాక గోపురాలు మరమ్మత్తులు చేపట్టాలని పరిశీలించారు. కేంద్ర పురావస్తుశాఖ అధికారులతో పాటు రాష్ట్ర శాఖ సూపరింటెండెంట్, డిఇ, చంద్రగిరి పురావస్తు శాఖ సర్కిల్ సిఐ బాలకృష్ణారెడ్డిలు పర్యటించారు. వారికి ఆలయ చైర్మెన్ గిరినాయుడు అర్చకులు, ఇఓ రామచంద్రారెడ్డి, అర్చకులు స్వాగతం పలికారు. ఇక్కడి పరిస్థితిని ఆలయ వాతావరణం, నిర్మాణాలకు సంబంధించి పరిశీలించారు. ఆర్డి ఎన్‌కె పతాక్, రాష్ట్ర సూపరింటెండెంట్ గోపినాథ్‌లు, చంద్రగిరి శాఖ సిఐ బాలకృష్ణారెడ్డికి పలు సూచనలు చేసారు.



గుడిమల్లంలోని పరశురామేశ్వరాలయం దృశ్యం

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం 06 జనవరి 2025




## మంత్రి లోకేష్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖపట్నం, జనవరి, 05, ప్రభాతవార్త**

ప్రధాని విశాఖ పర్యటన ఏర్పాట్లపై విశాఖ కలెక్టరేట్ లో అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించేందుకు విశాఖ కలెక్టరేట్కు వచ్చిన మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమీక్ష సమావేశంలో వంశీకృష్ణ పాల్గొన్నారు.

## వైసీపీ కుంభకోణాలపై .. త్వరలోనే యాక్షన్!

- సీఎం భార్య కోసం రుషికొండపై క్యాంప్ ఆఫీస్!
- ఉత్తరాంధ్రకు వైసీపీ ఐదేళ్లలో ఏం చేసింది?
- విశాఖ స్టీల్ ప్లాంట్ పై వైసిపి తప్పుడు ప్రచారం
- ఉత్తరాంధ్రకు ఐటీ కంపెనీలు తెస్తున్నది మేము
- దేశంలో అత్యధిక పింఛన్ ఇస్తున్నది కూటమి ప్రభుత్వమే
- విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్



**విశాఖపట్నం, జనవరి, 05, ప్రభాతవార్త**

గత ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక అవకతవకలు, కుంభకోణాలపై త్వరలోనే పై చర్యలు తీసుకుంటామని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. వైసీపీ హయాంలో జరిగిన అన్ని కుంభకోణాలపైనా విచారణ జరుగుతోంది. త్వరలో యాక్షన్ ఉంటుందని తాను భావిస్తున్నానని లోకేష్ చెప్పారు. ఉత్తరాంధ్ర కోసం ఐదేళ్లలో వైసీపీ చేసిందేమీ లేదని, కనీసం రైల్వే జోన్ కు భూమి కూడా ఇవ్వలేదని, ఒక్క ఐటీ కంపెనీ తీసుకురాలేదని లోకేష్ ధ్వజమెత్తారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో విశాఖ కలెక్టరేట్ లో జరిగిన సమీక్ష అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ విశాఖ నగరంలో ప్రధానమంత్రి మోదీ సుమారు కిలోమీటర్ వరకు రోడ్ షో నిర్వహించనున్నారని చెప్పారు. దీనితర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారని చెప్పారు. 2014 నుంచి ఎన్డీయే ప్రభుత్వ నినాదం ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని-అభివృద్ధి వికేంద్రీకరణ. ఇందులో భాగంగా దాదాపు ఐదు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని లోకేష్ తెలియజేశారు. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్ కు శంకుస్థాపన చేస్తున్నాం. ఎన్టీపీసీ గ్రీన్

- మిగిలింది 8లో..

## యావత్ దేశం మనవైపు చూసేలా.... ప్రధాని సభ

- సమీక్ష సమావేశంలో మంత్రి లోకేష్ వెల్లడి
- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు, ప్రభుత్వ విప్ గణబాబుకు ప్రధాని రోడ్ షో, సభ నిర్వహణ బాధ్యతలు

**విశాఖపట్నం, జనవరి, 05, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లాలో సుమారు 85 లక్షల కోట్ల రూపాయలు విలువైన వివిధ భారీ ప్రాజెక్టుల విశాఖ వేదిక నుంచి వచ్చి వలిగా శంకుస్థాపన చేసేందుకు వస్తున్న ప్రధానమంత్రి మోడీకి ఘన స్వాగతం పలకడమే కాకుండా, దేశం యావత్తు మన వైపు చూసేలా సభ జరగాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 8వ తేదీన స్థానిక ఏయూ గ్రౌండ్స్ లో జరగనున్న ప్రధాని మోదీ సభా ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయన ఉత్తరాంధ్ర జిల్లాల అధికారులు, అనధికారులతో సమావేశమై సమీక్ష నిర్వహించారు. కూటమి ప్రజా ప్రతినిధులు, ఉత్తరాంధ్ర జిల్లాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని మంత్రి లోకేష్ సూచించారు. ఈ సందర్భంగా ప్రధాని పర్యటనలో కీలకమైన ఘట్టాల పర్యవేక్షణ బాధ్యతలను మంత్రి లోకేష్ పలువురికి అప్పగించారు. స్థానిక సంపత్ గర్ వినాయక గుడి నుంచి, ఆంధ్ర యూనివర్సిటీ సభా వేదిక వరకు సుమారు 25వేల మందితో రోడ్ షో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ బాధ్యతలను, సభ నిర్వహణ బాధ్యతలను గాజువాక ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు. ప్రభుత్వ విప్ గణబాబుకు అప్పగించారు. ప్రధాని బహిరంగ సభ, రోడ్ షో ఏర్పాట్లపై ఉత్తరాంధ్ర జిల్లాల అధికారులు, రాష్ట్ర మంత్రులు కింజరాపు, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాసు, కొల్లు రవీంద్ర, ప్రభుత్వ విప్ లు గణబాబు, వేపాడ చిరంజీవి రావు, స్థానిక ఎమ్మెల్యేలు, అనకాపల్లి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి జిల్లాల ఎమ్మెల్యేలు, విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ, జేసీ,

- మిగిలింది 8లో..

## ప్రధాని పర్యటన రాష్ట్రానికి ఎంతో కీలకం

**రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటన**

**ప్రధాని సభా వేదిక ఏర్పాట్ల పరిశీలించిన**

**విశాఖపట్నం, జనవరి, 05, ప్రభాతవార్త**

ప్రధాన మంత్రి పర్యటన రాష్ట్రానికి ఎంతో కీలకం అని, రాష్ట్ర భవిష్యత్ ఈ పర్యటనపై ఆధారపడి ఉందని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ లో ప్రధాని మోదీ సభకు జరుగుతున్న ఏర్పాట్లను ఉత్తరాంధ్ర మంత్రులు, అధికారులతో కలిసి ఆదివారం





ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి మోడీ ఎంతో మద్దతుగా నిలుస్తున్నారని, ఏ రాష్ట్రానికి కేటాయించని ప్రాజెక్టులను, నిధులను ఏపీకి కేటాయించారని తెలిపారు.
రాష్ట్రాన్ని ఫాస్ట్ ట్రాక్ లో పెట్టేందుకు కేంద్ర మద్దతు చాలా అవసరం. ఇది కేవలం ఉత్తరాంధ్రకు

- మిగిలింది 8లో..

## ప్రధాని సభా ఏర్పాట్లపై చర్చించుకున్న కూటమి నేతలు

**విశాఖపట్నం, జనవరి, 05, ప్రభాతవార్త**




ఈనెల 8వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనే బహిరంగ సభ ఏర్పాట్లపై ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులు మంత్రులు చర్చించుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు , జిల్లా ఇన్చార్జి మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, కొండపల్లి శ్రీనివాసరావు , రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి , శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు , గణ బాబు ,గౌతు శిరీష, వంశీకృష్ణ శ్రీనివాస్ , పంచకర్ల రమేష్ , సుందరపు విజయ్ కుమార్ , బెందాళ అశోక్ , వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ , విజయనగరం లోక్ సభ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు , పీలా గోవింద సత్యనారాయణ, బత్తుల తాతబ్బాయి , మారి టైం చైర్మన్ దామచర్ల సత్య , బిజెపి నగర అధ్యక్షులు మేడపాటి రవీంద్రారెడ్డి , దాడి రత్నాకర్ , కొట్ని బాలాజీ, లాలం భవాని, బండారు అప్పలనాయుడు, లాలం కాశి నాయుడు, బుద్ధ నాగ జగదీశ్వర్ రావు, గిడ్డి ఈశ్వరి, మల్ల సురేంద్ర, కిడారి శ్రావణ్ కుమార్, దొన్ను దొర, సీతం రాజు సుధాకర్, పోలమరశెట్టి శ్రీనివాసరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## విదేశాల్లో కూడా మన సంస్కృతిని చాటి చెప్పడం గొప్ప విషయం

**మలేషియా సంక్రాంతి సంబరాల్లో గంటా**



**విశాఖపట్నం, జనవరి, 05, ప్రభాతవార్త**

సంస్కృతి, సంప్రదాయాలను ఇనుమడింపజేసేలా విదేశాల్లో కూడా మన పండుగలను జరుపుకోవడం ముదావహమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మలేషియాలో మా అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమైన సంక్రాంతి సంబరాల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మానవ సంబంధాలకు ప్రతీకగా నిలిచే పండుగల గొప్పతనాన్ని చాటుతున్నారని ప్రశంసించారు. 2019 లో ప్రారంభించి మలేషియాలోని తెలుగు వారందరినీ ఒక తాటిపైకి తీసుకువచ్చిన మా అసోసియేషన్ భవిష్యత్ లో మరిన్ని గొప్ప కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. మలేషియాలో తెలుగు వాళ్లందరూ కలిసి చేస్తున్న సంక్రాంతి సంబరాలకు తప్పకుండా హాజరవుతామని డాక్టర్ అమర్ కు చాలాకాలం క్రితం హామీ ఇచ్చామని, అయితే ఇదే సమయానికి విశాఖలో సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ టూర్ లు ఆ తర్వాత ఖరారయ్యాయని పేర్కొన్నారు. అయినప్పటికీ మలేషియాలోని తెలుగు వారిని నిరాశ పరచకూడదన్న కారణంతో సీఎంఓ కు సమాచారమిచ్చి సంక్రాంతి సంబరాల్లో భాగమయ్యానన్నారు. ఆంధ్ర రాష్ట్రంలోని ప్రజలతో పాటు విదేశాల్లో ఉన్న వారు కూడా ఆశీర్వదించడం వల్లే ఎన్నికల్లో అత్యధిక సీట్లు, భారీ మెజారిటీలతో ఎన్నికై కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని వివరించారు. వైసీపీ పాలన పట్ల తీవ్ర వ్యతిరేకత.. అనుభజ్ఞుడైన చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతో విదేశాల నుంచి కూడా వేలాది మంది వచ్చి ఓటింగ్ లో పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్రానికి తీవ్ర ఆర్థిక సమస్యలున్నప్పటికీ అభివృద్ధిని, సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ స్వర్ణాంధ్ర ప్రదేశ్ దిశగా అడుగులు వేస్తున్నామని గంటా తెలిపారు. స్వచ్ఛంద కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగం కావాలని మలేషియాలో స్థిరపడిన ఆంధ్రులను ఆయన కోరారు. రాష్ట్రంలో ఉండే వారు కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. కార్యక్రమంలో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, మలేషియా మా అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ అమర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంక్రాంతిని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

## ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి లోకేష్



**విశాఖపట్నం, జనవరి, 05, ప్రభాతవార్త**



విశాఖ నగరంలో ఈనెల 8వ తేదీన జరగనున్న ప్రధాని మోదీ బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షించడానికి వచ్చిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి ఆదివారం స్థానిక కలెక్టరేట్లో ప్రజల వద్ద నుంచి వినతులు స్వీకరించారు. మోడీ సభ ఏర్పాట్లకు సంబంధించి అధికారులు, అనధికారులతో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించిన అనంతరం కలెక్టర్ ఆవరణలో ఉన్న స్థానికులను ఆప్యాయంగా పలకరించారు. అక్కడున్న చిన్నారులను ముద్దాడుతూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మంత్రి లోకేష్ కు పత్రాలు అందజేశారు. వీటిలో కొన్ని దీర్ఘకాలంగా పరిష్కారం కానీ సమస్యలు ఉన్నాయి. వాటిని పరిశీలించిన లోకేష్ ఈ వినతులను అధ్యయనం చేసి, బాధితులకు మేలు చేయాలని ఆదేశించారు.

# ప్రధాని పర్యటన రాష్ట్రానికి ఎంతో కీలకం



(మొదటి పేజీ నుంచి)

సంబంధించిన పర్యటన కాదు.. మొత్తం ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్ కు సంబంధించినదని లోకేష్ వివరించారు క్షేత్రస్థాయిలో స్థాయిలో మానిటరింగ్ చేసి ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. అందుకు తగ్గట్లుగా ప్రధాని రోడ్ షో, బహిరంగ సభకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని లోకేష్ చెప్పారు. బహిరంగ సభకు 3 లక్షల మంది హాజరు ఇదిలా ఉండగా ప్రధానమంత్రి బహిరంగ సభకు ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు తూర్పుగోదావరి జిల్లా నుంచి సుమారు 3 లక్షల మంది వరకు హాజరయ్యే అవకాశం ఉంది. ఇందుకు తగ్గట్లుగా వసతులు, భోజన సదుపాయం కల్పించాలని మంత్రి లోకేష్ ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధులకు సూచించారు.

# వైసీపీ కుంభకోణాలపై .. త్వరలోనే యాక్షన్!

(మొదటి పేజీ నుంచి)

ఎనర్జీ.. దాదాపు రూ.70వేల కోట్ల పెట్టుబడితో ఉత్తరాంధ్రలో ప్లాంట్ రాబోతోందని మంత్రి లోకేష్ తెలియజేశారు. నెల్లూరులో చెన్నై-విశాఖ ఇండస్ట్రియల్ కారిడార్లో క్రిస్ సిటీ కృష్ణపట్నంలో నోడ్ కు కేంద్ర ప్రభుత్వ అనుమతులు మంజూరు చేసిందని ఆయన తెలియజేశారు. నిధులు కూడా కేటాయించారు. ఆ నోడ్ వల్ల పెట్టుబడులు, లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయి. ఈ నోడ్ కు కూడా ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారని చెప్పారు.సుమారు 5వేల కోట్ల రూపాయలతో జాతీయ రహదారులను నిర్మిస్తున్నారని, మరిన్ని కొత్త ప్రాజెక్టులు త్వరలోనే ప్రారంభం అవుతాయని ఇప్పటికే పూర్తైన ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభించనున్నారని మంత్రి లోకేష్ లోడింగ్ ఇచ్చారు. రైల్వే జోన్ అందరి కల. జోనల్ హెడ్ క్వార్టర్ విశాఖలో ఉండాలని ఉత్తరాంధ్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. జోనల్ కార్యాలయం నిర్మాణానికి గత ప్రభుత్వం కనీసం భూమి కూడా కేటాయించలేదు. దీనివల్ల ఈ నిర్మాణ పనులు ఆలస్యం అయ్యాయని లోకేష్ చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దీనికి సంబంధించిన పనులను వేగవంతం చేశామని చెప్పారు. రైల్వే జోన్ కార్యాలయ నిర్మాణానికి ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఇవేకాకుండా పలు రైల్వేకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు కూడా ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారని లోకేష్ తెలియజేశారు.

**గత ప్రభుత్వం ఉత్తరాంధ్రకు ఏం చేసింది?**

వైసిపి ప్రభుత్వం ఉత్తరాంధ్రకు ఎటువంటి మేలు చేయలేదని మంత్రి లోకేష్ ధ్వజమెత్తారు. కోటపై ప్రభుత్వ అధికారులకు వచ్చిన తర్వాత ఉత్తరాంధ్ర ప్రాంతానికి మేలు చేసే భారీ ప్రాజెక్టులను తీసుకువచ్చామని చెప్పారు. సుమారు 85 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఈ ప్రాంతానికి వస్తున్నాయని తద్వారా లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని లోకేష్ వివరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నమాట వాస్తవం. ప్లాంటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందిస్తున్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని, ఈ విషయంలో వైసిపి చేస్తున్న తప్పుడు ప్రచారాలు మానుకోవాలని లోకేష్ సూచించారు. వైసీపీ ఫేక్ పార్టీ. ఉత్తరాంధ్రకు వైసీపీ ఐదేళ్లలో ఏం చేసింది? కనీసం రైల్వే జోన్ కు భూమి కూడా ఇవ్వలేదు. ఒక్క ఐటీ కంపెనీ తీసుకురాలేదు. ఉన్న కంపెనీలు వెళ్లిపోయాయని విమర్శించారు. టీసీఎస్ మేం తీసుకువచ్చాం. తమ ప్రభుత్వం డేటాసెంటర్ తీసుకువస్తే మహారాష్ట్రకు తరిమేశారు. లులూను తరిమేశారు. హెచ్ఎస్ బీసీ మూతపడింది. కియా పరిశ్రమను చంద్రబాబు తీసుకువస్తే.. ఆత్మలతో మాట్లాడే జగన్ రెడ్డి.. కియాను వైఎస్ తీసుకువచ్చిందన్న ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. టీసీఎస్ విషయంలో కూడా ఇంతే. హుద్ హుద్, తిత్లీ తుఫాను, విజయవాడ వరదల సమయంలో సాయం ప్రకటించిన జగన్ రెడ్డి.. ఆ నిధులు ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలని లోకేష్ డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు, సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తామన్న జగన్ రెడ్డి ఎందుకు చేయలేదు? అని లోకేష్ ప్రశ్నించారు. వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారు. మేం అధికారంలోకి వచ్చిన మొదటి వంద రోజుల్లో వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచాం. దేశంలో ఏ రాష్ట్రంలో ఇంత పెన్షన్ ఇవ్వడం లేదు. అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించాం. దీపం పథకం అమలు చేస్తున్నాం. తల్లికి వందనం డబ్బులు మంజూరు చేసే తేదీలను ప్రకటించామని, రైతులకు ఇవ్వాల్సి మొత్తానికి సంబంధించిన తేదీలు ప్రకటించామనీ లోకేష్ పేర్కొన్నారు. మత్స్యకారులకు ఇస్తున్నాం. మత్స్యకారులకు ఎందుకు బకాయిలు పెట్టారు, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఎందుకు పెట్టారు? స్కూల్ కిట్ కు వెయ్యి కోట్లు బకాయిలు పెట్టారు. అవన్నీ మేం చెల్లిస్తున్నాం. ఎన్టీఆర్ వైద్యసేవకు రూ.1800 కోట్లు బకాయిలు పెడితే మేం చెల్లిస్తున్నాం. మేం పారిపోవడం లేదు. ప్రతి నెల రూ.4వేల కోట్ల డెఫిసిట్ తో బడ్జెట్ నడుస్తోంది. జీతాలు ఇవ్వడానికి ప్రభుత్వం ఇబ్బందులు పడుతోంది. కేంద్రం సహకారంతో నెట్టుకుని వస్తున్నాం అని ఆయన అన్నారు. వైసీపీ విధ్వంసం వల్లే ఇదంతా. పారిశ్రామిక వేత్తలను వైసీపీ ఇబ్బందులు పెట్టడంతో వారు పెట్టుబడులు పెట్టేందుకు భయపడుతున్నార లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు మిలీనియం టవర్ లో టీసీఎస్ వస్తుంది. ట్రాన్సిట్ బిల్డింగ్ గా వినియోగిస్తారు. టీసీఎస్ సెంటర్ నిర్మాణం కోసం రెండు, మూడేళ్ల సమయం పడుతుంది. అప్పటివరకు ట్రాన్సిట్ గా తీసుకుని ఫేజ్-1లో రెండు వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. గిరిజనులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తామనీ లోకేష్ హామీ ఇచ్చారు. గంజాయి నియంత్రణకు ప్రత్యేకంగా ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటుచేశాం. అదనంగా నిధులు కూడా కేటాయిస్తామని చెప్పారు

**మంత్రులందరం కలిసికట్టుగా పనిచేస్తున్నాం**

మంత్రులందరం కలిసికట్టుగా పనిచేస్తున్నాం. లోపాలు ఏవైనా ఉంటే ఓపెన్ గా మాట్లాడుకుంటున్నాం. మేం పరదాలు కట్టుకుని తిరగడం లేదని మంత్రి లోకేష్ విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు ఈ విధంగా బదులిచ్చారు.

**'రుషికొండ'పై ఎలా ముందుకు వెళ్లాలో తెలియడం లేదు**

రుషికొండను ఏం చేయాలో మాకే అర్థం కావడం లేదు. రూ.700 కోట్లు దుర్వినియోగం చేశారు. పాత బిల్డింగ్ మరో రూ.300 కోట్లు. మొత్తం వెయ్యి కోట్లు వృధా అయ్యాయి. ముఖ్యమంత్రి సతీమణి కోసం క్యాంప్ ఆఫీసు ఎప్పుడూ వినలేదు. దేశంలో కూడా ఎక్కడా లేదు. సజ్జల రామకృష్ణారెడ్డి అటవీ భూముల ఆక్రమణ, మద్యం అంశంపై విచారణ జరుగుతోంది. వాలంటీర్ల కోసం జీవోను జగన్ రెడ్డి ఎందుకు రెన్యువల్ చేయలేదని లోకేష్ ప్రశ్నించారు.

# యావత్ దేశం మనవైపు చూసేలా.... ప్రధాని సభ

(మొదటి పేజీ నుంచి)

జీవీఎంసీ కమిషనర్ ఇతర అధికారులతో కలిసి ఆదివారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రధానమంత్రి పర్యటన, బహిరంగ సభ, రోడ్ షో ఏర్పాట్లు, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు రవాణా, భోజనం, తాగునీటి వసతి, పార్కింగు సదుపాయం తదితర అంశాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రత్యేక ఆకారాన్ని అందిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతగా ప్రధాన మంత్రి సభను, పర్యటనను విజయవంతం చేయాలని, ప్రజా ప్రతినిధులు, అధికారులు సింగిల్ అజెండాగా పెట్టుకొని శ్రమించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశ ప్రధాని మొదటి సారిగా రాష్ట్రానికి వస్తున్నారని, మూడు పార్టీల నేతలు, ఉత్తరాంధ్ర జిల్లాల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, విజయవాడ సభ కంటే అద్భుతంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ అధిక నిధులు కేటాయిస్తోందని, పలు అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతోందని దానికి కృతజ్ఞత తెలుపుతూ మోదీ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రోడ్ షో ద్వారా ఆయన ప్రజలను పలకరించనున్నారని, ప్రజలు ప్రధానికి చేరువుగా ఉండేలా బారికేడింగ్ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. వెంకటాద్రి వంటిల్లు నుంచి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రధాన మైదానం వరకు రోడ్ షో ఉంటుందని, ప్రజలకు అభివాదం చేస్తూ సభా వేదికకు చేరుకుంటారని మంత్రి పేర్కొన్నారు. ప్రధానితో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి రోడ్ షోలో పాల్గొంటారని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా రోడ్ షోను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. డబుల్ బారికేడింగ్ కాకుండా సింగిల్ బారికేడింగ్ కి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రోడ్ షో బాధ్యతలను ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు (గణబాబు) చూసుకుంటారని మంత్రి పేర్కొన్నారు. బహిరంగ సభ నిర్వహణకు సంబంధించిన బాధ్యతలను పల్లా శ్రీనివాసరావు చూసుకోవాలని, గణబాబు, పల్లాకు అందరూ నేతలు సంపూర్ణ సహకారం అందించాలని మంత్రి లోకేష్ సూచించారు. ఇదొక చరిత్రాత్మకమైన కార్యక్రమమని గతంలో విజయవాడలో నిర్వహించిన రోడ్ షో ప్రధాన మంత్రికి ఒక మంచి అనుభూతిని ఇచ్చిందని అదే మాదిరిగా విశాఖలో నిర్వహించే రోడ్ షో కూడా ప్రత్యేకంగా నిలిచేలా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ ఇక్కడ ఏర్పాట్లపై వివరించారు. అన్ని రకాల కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి ప్రత్యేక అధికారులను నియమించామని, వీవీఐపీ, వీఐపీ వాహనాల పార్కింగు, ప్రజల వాహనాలకు 26 ప్రాంతాల్లో పార్కింగ్ సదుపాయం కల్పించామని మంత్రికి తెలిపారు. పాసుల జారీకి సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**వసతి గృహాల్లో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వద్దు - మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**







**విశాఖపట్నం, జనవరి, 05, ప్రభాతవార్త**

విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం స్థానిక శ్రీకృష్ణాపురం డా. బి. ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మంత్రి వీరాంజనేయస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటగది, మరుగుదొడ్లు, పరిసరాలు పరిశీలించిన మంత్రి పాటపారిశుద్ధ్య నిర్వహణ లేమి పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు తమ ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. విద్యార్థుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మంత్రి వీరాంజనేయ స్వామి హెచ్చరించారు.

# అడవివరం కోపరేటివ్ సొసైటీ మహాజన సభ

**రుణాలు చెల్లించకపోతే కఠిన చర్యలు తప్పవు - కోపరేటివ్ అధ్యక్షులు కర్రి అప్పలస్వామి**

**8 నుండి 20 వరకు డివిడెండ్ల పంపిణీ**




**సింహాచలం, జనవరి, 05, ప్రభాతవార్త**

అడవివరం సహకార పరపతి సంఘం మహాజన సభ ఆదివారం అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి ఆధ్వర్యంలో బృందావని కళ్యాణమండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వార్షిక బడ్జెట్ చదివి వినిపించారు. అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ సొసైటీ మూడు బ్రాంచ్ల యందు సుమారు ఆరున్నర కిలోల బంగారం వేలం వెయ్యడానికి సభ ఆమోదం తీసుకోవడం జరిగిందని అన్నారు. బంగారం పై రుణాలు తీసుకున్న వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది వారి నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో వేలానికి నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా 2017 సంవత్సరం వరకే ఉన్న వన్ టైం సెటిల్మెంట్ ఏడాదికి పొడిగించినట్లు తెలియజేశారు ఏప్రిల్ ఒకటో తేదీ నుండి పూర్తిస్థాయిలో ఆన్లైన్ సేవలు అందుబాటులో తీసుకురానున్నట్లు కర్రి అప్పలస్వామి వెల్లడించారు. రుణాలు తీసుకున్న వారు సకాలంలో రుణాలు చెల్లించి సొసైటీ అభివృద్ధి కి సహాయపడాలని కోరారు. రుణాలు చెల్లించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.152 కోట్ల రూపాయల లావాదేవీలతో సొసైటీ నడుస్తుందన్నారు. ప్రస్తుతం 92 కోట్ల 92 లక్షల డిపాజిట్లు ఉన్నాయి అన్నారు. ఎనిమిదో తేదీ నుండి 20 తేది వరకు డివిడెండ్ల పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు బోర్ ప్రసాద్ రెడ్డి, బంటుపల్లి మహేశ్వరరావు, పి సూరిబాబు. కోరాడ ఈశ్వరరావు. లండ వెంకటరమణ, ఆకుల నాగరాజు, గేదల మురళీకృష్ణ, మంచి ధర్మ తదితరులు పాల్గొన్నారు

# అడుగడుగునా గోతుల పడిన తునిపాలెం, పాండ్రంగి గ్రామ చిడతల రోడ్లు

**పద్మనాభం, జనవరి, 05, ప్రభాతవార్త**





మండలంలో తునిపాలెం గ్రామ, పాండ్రంగి గ్రామ చిడతల రోడ్డులు అడుగడుగున గోతులు పడడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మద్దిగ్రామ రాజు వెంకటపతిరాజు చెరువు నుండి తునిపాలెం వరకు ఉన్న తారు రోడ్డులో పడిన గోతులతో ప్రజల ప్రయాణం నరక యాతనగా మారింది. పది సంవత్సరాల క్రితం మద్దిగ్రామ సర్పంచ్ కె.రాంబాబు చొరవతో మట్టిరోడ్డుగా ఉన్న ఈ రోడ్డును తారురోడ్డుగా అభివృద్ధి చేసారు. అప్పటి నుండి నేటి వరకు ఈ రోడ్డును పట్టించుకొనే నాయకులే కరవయ్యారు.దీంతో ఈ రోడ్డు అధ్వాన్నంగా మారింది.అలాగే పాండ్రంగి గ్రామ రోడ్డు నుండి బోని ఆనందపురం రోడ్డు వరకు ఉన్న చిడతల రోడ్డును గత పదిహేను సంవత్సరాల నుండి పాలకులు పట్టించుకోలేదు. దీంతో ఈ రోడ్డు గోతులు పడడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.ఇప్పటికైనా అధికారులు,పాలకులు స్పందించి ఈ రెండు రోడ్లును అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ లభ్యం



**ఆనందపురం, జనవరి, 05, ప్రభాతవార్త**

మండలంలోని చందక పంచాయతీ యడ్ల వారి కల్లాలకు చెందిన వ్యక్తి అదృశ్యం కాగా అతని ఆచూకీ లభ్యమైనట్టు ఆనందపురం పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. యడ్లవారి కల్లాలకు చెందిన తాడ్డి వెంకటరావు అనే వ్యక్తి అదృష్టమైనట్టు అతని భార్య కుమారి శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు విచారణ జరిపిన పోలీసులు వెంకట రావు విజయనగరం పరిసర ప్రాంతాల్లో ఉన్నట్లు కనుగొని గాలించిన పోలీసులు వెంకటరావుని పట్టుకున్నారు. ఈ మేరకు వెంకట రావు ని భార్య కుమారి కుటుంబ సభ్యులకు సీఐ వాసునాయుడు ఆదివారం అప్పగించారు.

# మోడీజీ.. వైజాగ్ స్టీల్‌కు ప్రాణం పోయండి



**గాజువాక, జనవరి, 05, ప్రభాతవార్త**

జీవీఎంసీ 87వ పరిధి పోరాట కమిటీ ఆధ్వర్యంలో విశాఖ ఉక్కును పరిరక్షించాలని కోరుతూ , ఉద్యోగుల జీతాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ అలాగే సోమవారం నిర్వహించనున్న చలో కలెక్టరేట్ భారీ బైక్ ర్యాలీని జయప్రదం చేయాలనీ ఉక్కు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వాసిత కాలనీల్లో ఆదివారం పాదయాత్రలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉక్కు పరిరక్షణ కమిటీ కన్వీనర్ డి ఆదినారాయణ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడి విశాఖ జిల్లా పర్యటన సందర్భంగా విశాఖ ఉక్కును %ూూ×ూ% లో విలీనం చెస్తున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేసారు.విశాఖ ఉక్కు కు 3 సం " టాక్స్ హాలిడేస్ ప్రకటించాలని కోరారు సొంతగనులు కేటాయించాలని విజప్తి చేసారు. ప్రస్తుతం ప్లాంట్ క్లిష్ట విపత్కర పరిస్థితుల్లో ఉన్న దృష్ట్యా ఉద్యోగులు నిర్వాసితులు కాంట్రాక్టు కార్మికులకు తక్షణమే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేసారు. అలాగే సోమవారం జరగనున్న బైక్ ర్యాలీలో ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు భారీగా పాల్గొవాలని కోరారు. వడ్లపూడి కూడలిలో మొదలై నిర్వాసిత కాలనీల మీదగా సాగిన ఈ పాదయాత్రలో పరి రక్షణ కమిటీ నాయకుల మంత్రి రాజశేఖర్,నీరుకొండ రామచంద్ర రావు, జె అయోధ్య రామ్, వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్ కార్మిక నాయకులు ప్రగడ వేణుబాబు, గ్రామ కమిటీ చైర్మన్ ఎస్ఎస్ విజయరామరాజు, బొడ్డ గోవిందా,ఎన్నెటి రమణ, చిత్రాడ రమణ దుగ్గపు దానప్పలు జి వి సుబ్బయ్య దుగ్గపు రవి,కె వి నారాయణ, ప్రగడ శంకరరావు, ప్రగడ రాము,తదితరులు పాల్గొన్నారు .

# విశ్వహిందూ పరిషత్ హైందవ శంఖారావం సభలో పాల్గొన్న కార్పొరేటర్ ముమ్మన



**పెందుర్తి, జనవరి, 05, ప్రభాతవార్త**

విజయవాడ కేసరపల్లిలో ఆదివారం నాడు జరిగిన విశ్వహిందూ పరిషత్ హైందవ శంఖారావం బహిరంగ సభలో పాల్గొన్న పెందుర్తి బిజెపి నాయకులు జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు,కార్పొరేటర్ తో పాటు బిజెపి చినముషిడివాడ మండల 95,97వ వార్డుల అధ్యక్షులు చిక్కాల సతీష్,పెందుర్తి నియోజకవర్గ యువమోర్చా కన్వీనర్ ఎ.శ్రీకాంత్,కంచిబోయిన వెంకట సంతోష్,కర్నపు వెంకట రమణ,రాపర్తి దుర్గాప్రసాద్,వెంకటేష్,కశ్యప్,లక్ష్మణ్ కుమార్,కొత్తపల్లి అప్పలరాజు,కె.మాధవి, పాల్గొన్నారు

# సెంట్రల్ జైలును పరిశీలించిన హోంమంత్రి అనిత

**త్వరలో జైల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తాం**



**ఆరిలోవ, జనవరి, 05, ప్రభాతవార్త**

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదివారం ఉదయం విశాఖ సెంట్రల్ జైల్‌ను సందర్శించారు. జైల్లో ప్రస్తుత పరిస్థితి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హోంమంత్రి మాట్లాడుతూ విశాఖ సెంట్రల్ జైల్లో గంజాయి సరఫరా ఆరోపణలు వచ్చాయని, పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నామన్నారు.

# సింహాచలం బిసి గురుకుల పాఠశాలలో ప్రారంభమైన స్పోర్ట్స్ మీట్



**సింహాచలం, జనవరి, 05, ప్రభాతవార్త**

సింహాచలం మహాత్మ జ్యోతి బాపులే వెనకబడి తరగుతుల గురుకుల పాఠశాల మరియు కళాశాల కార్యదర్శి ఏ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపల్ సి హెచ్. రమ మోహిని అధ్యక్షతన జోనల్ స్థాయి జోన్ 1, స్పోర్ట్స్ మీట్ ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సింహాచలం దేవస్థానం ఈవో వి త్రినాధ రావు, ముఖ్యఅతిథిగా గోపాలపట్నం సీఐ జి. అప్పారావు, హాజరై జాతీయ పతాకాన్ని , క్రీడా పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బెలూన్ ఎగరవేసి క్రీడాజ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి 15 బీసీ గురుకులాల పీడీలు, 375 మంది విద్యార్థులు వివిధ క్రీడల్లో పాల్గొనున్నారు.5, 6 తేదీల్లో జరిగే ఈ స్పోర్ట్స్ మీట్లో కబడ్డీ, కోకో, వాలీబాల్ షటిల్, రన్నింగ్, హై జంప్ ,లాంగ్ జంప్, షార్ట్ పుట్ నిర్వహిస్తున్నట్లు సింహాచలం గురుకుల ప్రిన్సిపల్ సిహెచ్ రమా మోహిని తెలియజేశారు.

# మహాభారత, రామాయణం పట్ల ప్రతి విద్యార్థి అభిమానం పెంచుకోవాలి



**పద్మనాభం, జనవరి, 05, ప్రభాతవార్త**

మహా భారతం,రామాయణం పట్ల ప్రతి విద్యార్థి అభిమానం పెంపొందించుకొని మంచి నడవడిక అలవర్చుకోవాలని సుపథ సంస్థ వ్యవస్థాపకులు యూ.వి.ఎ.ఎన్.రాజు అన్నారు. ఆదివారం గోస్తనీ విద్యాపీఠ్ లో ఆ సంస్థ నిర్వహించిన సుపథ ప్రతిభ పరీక్షల పోటీల బహుమతి ప్రధానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులను సన్మార్గం వైపు నడిపించడానికే సుపథ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. నేటి తరం విద్యార్థులు మాతృభాషలో ప్రావీణ్యం పెంపొందించుకోవాలన్నారు.ఇతర ధర్మాలను గౌరవించడం, ధర్మాచరణ, భారతీయత కలిగి ఉండాలన్నారు. సుపథ విజేతలకు ఆయన బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమానికి ఇరవై పాఠశాలల నుండి ఆరు వందల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎ పి ఫైనాన్స్ కార్పోరేషన్ రిటైర్డ్ మేనేజర్ బి.శేషగిరిరావు, కె.వి.రమణరాజు, వాసు,వెంకన్న, ఎ.వి.ఆర్.ఎస్.శర్మ,పాల్గొన్నారు.

# హోంమంత్రి అనితకు డా.సుజాత శుభాకాంక్షలు



**జగదాంబ, జనవరి, 05, ప్రభాతవార్త**

రాష్ట్ర హోం శాఖ మంత్రివర్యులు, పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనితను రాష్ట్ర మాదిగ సంక్షేమ సహాకార ఆర్థిక సంస్థ డైరెక్టర్ శ్రీమతి డా"ఈతలపాక సుజాత కలిసి శాలువతో సత్కరించి మెమొంటో అందజేసారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్చం ఇచ్చి శాలువ కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

# బీసీ కుల గణ చేపట్టాలి



**విశాఖపట్నం, జనవరి, 05, ప్రభాతవార్త**

బీసీ కుల గణన తక్షణమే చేపట్టాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కోరారు. జ్యోతిరావు పూలే ఓ బి సి జాతీయ అధ్యక్షులు పోతల. ప్రసాద్ నాయుడు సూచనలు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జ్యోతిరావు పూలే ఓబిసి అసోసియేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా సింగంపల్లి శ్రీరామ్ మూర్తి మంగళగిరిలో రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని కలిశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ తెలంగాణ తరహాలో ఆంధ్రాలో కూడా బీసీ కుల గణన జనగణ జరపాలని బీసీల అభివృద్ధికి మీ యొక్క పూర్తి సహాయ సహకారాలు అందించాలని బీసీలు మీ ప్రభుత్వంలో గతంలో ఎంతో ఫలాలను అనుభవించారని అదేవిధంగా మీరు మరలా ప్రభుత్వం ఏర్పాటు చేయుటకు బీసీలు అయినటువంటి తాము ఎంతగానో ఈ కూటమి ప్రభుత్వం రావడానికి బీసీల అందరూ ఒకే మాటపై కూటమి ప్రభుత్వం రావడానికి ఎంతో కృషి చేశామని తెలిపారు.

# తహాశీల్దారు కుమార్తె సోహినీని ఆశీర్వదించిన స్పీకర్ సిహెచ్ అయ్యన్నపాత్రుడు

**పద్మనాభం, జనవరి, 05, ప్రభాతవార్త**



మండలంలో అనంతవరం గ్రామంలో ఆదివారం జరిగిన ఇదే గ్రామానికి చెందిన తహాశీల్దారు ఎల్.రామునాయుడు కుమార్తె సోహినీ రజస్వల కార్యక్రమానికి రాష్ట్ర శాసన సభ స్పీకర్ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు హాజరయి సోహినీని ఆశ్వరదించారు. అలాగే ఎమ్మెల్యేలు, అధికారులు కూడా సోహినీని ఆశ్వరదించారు.తహాశీల్దారు రామునాయుడు ప్రస్తుతం నర్సీపట్నం తహాశీల్దారుగా విధులు నిర్వహిస్తున్నారు

# జీవీఎంసీని సందర్శించిన కోర్బా నగర మేయర్, కార్పొరేటర్లు



**విశాఖపట్నం, జనవరి, 05, ప్రభాతవార్త**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టులు, నగర సుందరీకరణ నిర్వహణ ఆకట్టుకున్నాయని ఛత్తీస్గఢ్ రాష్ట్రం కోర్బా నగర మేయర్ రాజా కిషోర్ ప్రసాద్ , చైర్ పర్సన్ శ్యామ్ సుందర్ సోని మరియు 20 మంది కౌన్సిల్ సభ్యులు తెలిపారని జీవీఎంసీ కార్యదర్శి బి.వి. రమణ పేర్కొన్నారు. ఆదివారం నగరాల అధ్యయన యాత్రలో భాగంగా కోర్బా నగర పాలక మేయర్ , చైర్పర్సన్ ,కౌన్సిల్ సభ్యులు మహావిశాఖ నగరపాలక సంస్థను డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఆధ్వర్యంలో ఆదివారం వారు జీవీఎంసీని సందర్శించారన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జీయాని శ్రీధర్ మాట్లాడుతూ నగరాలు దేశ అభివృద్ధికి పట్టుకొమ్మలని అన్నారు. కౌన్సిల్ సభ్యులు అధ్యయన యాత్రలో భాగంగా ఇతర నగరాలును సందర్శించడం ద్వారా ఆ నగరాల అభివృద్ధి కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కార్యదర్శి బి.వి.రమణ మాట్లాడుతూ చత్తీస్గడ్ రాష్ట్రం కోర్బా నగర మేయర్ , చైర్ పర్సన్, కౌన్సిల్ సభ్యులు విశాఖ నగరాజ్యాన్ని యాత్రలో భాగంగా జీవీఎంసీ ను సందర్శించాన్నారు. నగర మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి సంపత్ కుమార్ ఆదేశాల మేరకు డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్ ఆధ్వర్యంలో జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశం మందిరంలో విచ్చేసిన కోర్బా నగర ప్రతినిధులకు జీవీఎంసి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రాజెక్టులు, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్, పారిశుధ్య నిర్వహణ, నగర పచ్చదనం , సుందరీకరణ అభివృద్ధి తదితర కార్యక్రమాలపై పిపిటి ద్వారా వివరించినట్లు కార్యదర్శి తెలిపారు. అనంతరం కోర్బా నగర మేయర్, చైర్పర్సన్ మాట్లాడుతూ విశాఖ నగర పరిశుభ్రత,సుందరీకరణ ఆకట్టుకున్నదని, రోడ్ల అభివృద్ధి, కాలుష్య నియంత్రణ, పారిశుధ్య కార్మికుల విధివిధానాలు, నైట్ శానిటేషన్, భూగర్భ మురుగు నీటిపారుదల వ్యవస్థ నిర్వహణ, స్వయం సహాయక సంఘాల సహకారం తదితర జీవీఎంసీ అభివృద్ధి కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని,ఇతర నగరాలకు ఆదర్శంగా ఉన్నాయని ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారన్నారు.

# ఘనంగా గోదాదేవి సారె ఊరేగింపు



**అనకాపల్లి, జనవరి, 05, ప్రభాతవార్త**

సుంకరమెట్ట శ్రీ సత్యనారాయణ స్వామి శ్రీ సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో సత్యదేవా భక్త బృందం వారి ఆధ్వర్యంలో శ్రీ గోదాదేవి అమ్మవారికి కనుల వైభవంగా సారె ఊరేగింపు జరిగింది. దేవస్థానం చైర్మన్ బొడ్డేడ మురళి, ఈఓ బి మురళీకృష్ణ ఈ ఊరేగింపు ప్రారంభించారు. దేవస్థానం మీదుగా మొదలైన సారి ఊరేగింపు సత్తెమ్మ తల్లి గుడి రోడ్డు, శ్రీ గౌరీ సేవా సంఘం గుడి రోడ్డు, శ్రీ గౌరీ గ్రంథాలయం రోడ్డు, మెయిన్ రోడ్డు మీదుగా దేవస్థానంకు చేరుకుంది. అనంతరం భక్తులందరూ స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు మారిశెట్టి భాస్కరరావు, పెంటకోట చంద్రరావు, శ్రీకాకుళం గణపతి, సూరిశెట్టి బల్లమ్మ, దొడ్డి భరత్, తురకలపూడి హేమ, బుద్ధ మురళి, తాతారావు, దేవస్థానం ప్రధాన అర్చకులు సాగర్ అటెండర్ అనపర్తి శంకర్రావు భక్త బృందం అధ్యక్షురాలు కమల వారి బృందం పాల్గొన్నారు.

# 50 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**అనకాపల్లి, జనవరి, 05, ప్రభాతవార్త**

జీవీఎంసీ పరిధికి చెందిన ఎం.జీ.హెచ్. స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన విశాఖపట్నం గౌరీ సేవా సంఘం అధ్యక్షులు బుద్ధ శివాజీ మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదువుకున్న సుమారు 50 ఏళ్లకు చెందిన పూర్వ విద్యార్థులు హాజరు కావడం హర్షనీయమన్నారు. అలాగే పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ అవకాశం మేరకు సహాకారం అందిస్తున్నారని కొనియాడారు. లీడర్ పత్రిక ప్రధాన సంపాదకులు, పూర్వపు విద్యార్థుల సంఘ నాయకుడు వి. వి రమణమూర్తి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి మనమంతా ఎల్లవేళలా కట్టుబడివుందామని పిలుపునిచ్చారు. ప్రతి ఏడాది పూర్వపు విద్యార్థుల సమావేశం క్రమం తప్పకుండా జనవరి నెలలో ఏర్పాటు చేసుకోవడంతో పాటు పాఠశాల అభివృద్ధికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిద్దామన్నారు. 50 ఏళ్ల క్రితం చదువుకున్న ఇదే పాఠశాలలో ఇదే ప్రాంగణంలో ఇలా వచ్చి పాల్గొనడం అందరికీ ఆనందాయకమన్నారు. పూర్వ విద్యార్థులంతా కుటుంబాలతో సహా హాజరయ్యారు. వారి కుటుంబాలు, బంధువుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా అదే పాఠశాలలో చదువుకున్న, ఉద్యోగ బాధ్యతలునిర్వహించిన పూర్వ ఉపాధ్యాయులందరినీ సత్కరించారు. సంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో ఆనందోత్సాహాలతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బొడ్డెడ అప్పారావు, పి ఎస్



అప్పారావు, దాడి శివరామకృష్ణ, కే ఎన్ వి సత్యనారాయణ, భల్లా నాగభూషణం, విశ్రాంత ప్రిన్సిపాల్ విల్లూరి అప్పలస్వామి నాయుడు, బుద్ధ అప్పారావు, శరగడం శ్రీరామచంద్రమూర్తి, విశ్రాంత డి.డి అప్పల భక్తుల నాగేశ్వరావు పాల్గొన్నారు. 1952 నుంచి ఇదే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులంతా హాజరయ్యారు. 80 ఏళ్లు దాటిన వారిని ప్రత్యేకంగా సత్కరించారు.



# లోకేష్‌కు స్వాగతం పలికిన బుద్ధ, ప్రగడ

అనకాపల్లి, జనవరి 5, ప్రభాత వార్త :

విద్య, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ కు శాసనమండలి మాజీ సభ్యులు బుద్ధ నాగ జగదీశ్, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరావు విమానాశ్రయం లో కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఇరువురూ ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

# కూటమి మాటలు నీటి మూటలేనా?

- ఘుగర్ ఫ్యాక్టరీ రైతులు కార్మికుల బకాయిలు తీర్చండి
- లేనిచో కాటాల వారిగా ఆందోళన.
- మాజీ ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



**చోడవరం, జనవరి 5, ప్రభాతవార్త:**

గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో సభ్య రైతులకు చెల్లించాల్సిన కోట్లాది రూపాయల బకాయిలు దసరా నాటికే చెల్లిస్తామన్న కూటమి నాయకుల మాటలు నీటి మూటలుగా మిగిలిపోయాయని, ఈ సీజన్ క్రషింగ్ ప్రారంభించిన, ఎదురుగా సంక్రాంతి కనిపిస్తున్న బకాయిలు చెల్లించేందుకు ఎటువంటి ప్రయత్నాలు జరగలేదని చోడవరం మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ మాజీవిప్ కరణం ధర్మశ్రీ మండిపడ్డారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఫ్యాక్టరీలో ఇప్పటివరకు సభ్య రైతులకు సిబ్బందికి కలిసి సుమారు 16 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని చెప్పారు. గతంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో రైతుల బకాయిలు దసరాల్లోగా చెల్లిస్తామని స్థానిక ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ రాజు హామీ ఇచ్చారని, అలాగే ప్రభుత్వం నుంచి కూడా గతం కంటే ఎక్కువ నిధులు తెస్తామని చెప్పారు అన్నారు. కానీ దసరా దీపావళి నాగుల చవితి కార్తీకమాసం వంటి పుణ్యకాలాలు వెళ్లిపోయాయని ఈ సీజను క్రషింగ్ కూడా ప్రారంభించారు,. సంక్రాంతి కూడా ఎదురుగా ఉందని అయినప్పటికీ వారికి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించేందుకు కూటమి నాయకులు ఎలాంటి శ్రద్ధ కనబరచకపోవడం విచారకర్మన్నారు. తమ ప్రభుత్వంలో గత ఐదేళ్లపాటు డిసెంబర్ రెండు, మూడు వారంలోనే క్రషింగ్ ప్రారంభించే వారిమని కానీ ఈసారి డిసెంబరు క్రషింగ్ ప్రారంభం కాలేదు అన్నారు. తమ పాలనలో మూడు లక్షల 75 వేల టన్నులు నుంచి మూడు లక్షల వరకు క్రషింగ్ చేయడం జరిగిందని చెప్పారు. అయితే గత ఏడాది 1,70,000 టన్నులు గాను గాడిందని మరి ఈ ఏడాది పరిస్థితి ఏంటి అన్నది కనిపిస్తుంది అన్నారు. సభ్య రైతులకు టన్నుకు 350 రూపాయలు చొప్పున ఏడు కోట్ల 16 లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉందన్నారు. ఇవి కాకుండా టన్ను 50 రూపాయలు చొప్పున గేట్ ఏరియా డబ్బులు కూడా చెల్లించాల్సి ఉందన్నారు. అలాగే సిబ్బందికి సుమారు 6.50 కోట్ల రూపాయలు జీతభత్యాలు చెల్లించాల్సి ఉందన్నారు. ఇవి కాకుండా ఈ ఏడాది ఫ్యాక్టరీ నిర్వహణకు సుమారు మూడు కోట్ల రూపాయల వరకు ఖర్చు అవుతుందని అయినప్పటికీ ప్రభుత్వపరంగా ఇటువంటి స్పందన లేదన్నారు. తమ పాలనలో 88 కోట్ల రూపాయలు గ్రాండ్ తీసుకొచ్చామని దీంతో ఫ్యాక్టరీకి ఊపిరి పోసామన్నారు. కనీసం సీజన్ ప్రారంభం ముందుగా ఐదారు కోట్ల రూపాయలు ప్రభుత్వం నుంచి తీసుకొచ్చి బకాయిలు చెల్లిస్తే రైతుల్లో ఆనందాన్ని చూస్తామని, కార్మికుల్లో సంతోషాన్ని చూస్తామని చెప్పారు ఈ విషయంలో చోడవరం మాడుగుల ఎమ్మెల్యేలు చౌరస్తా అన్నారు. తాము అధికారంలోకి వచ్చేటప్పటికి 175 కోట్లు అప్పు ఉండేదని తాము అధికారంలోకి వచ్చాక ఐదేళ్ల కాలంలో 89 కోట్లు గ్రాండ్ తాగా వడ్డీతో కలిపి ఇంకా 48 కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. ఫ్యాక్టరీలో పంచదార మొలాసిస్ కో జనరేషన్ అమ్మకాలు చేపడితే 9 కోట్ల రూపాయల వరకు ఆదాయం లభిస్తుందని చెప్పారు. ఈ మొత్తాన్ని వసూలు చేసేందుకు కూడా చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది సీజన్ ప్రారంభించలోగా రైతులకు కార్మికులకు బకాయిలు చెల్లించకపోతే కాటాలవారీగా రైతు సమావేశాలు ఏర్పాటు చేసి రైతులను సమాయత్తం చేయడంతో పాటు దశలవారి ఆందోళన చేపట్టి ప్రభుత్వ విధానాలను ఎండగడదామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు వై, సత్యారావు, బి సూర్యనారాయణ, ఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు




## ప్రముఖులను సన్మానించిన గ్రామాభ్యుదయ కమిటీ



**అనకాపల్లి, జనవరి, 05, ప్రభాతవార్త:**

వివిధ రంగాల్లో ప్రముఖులను తిమ్మరాజు పేట గ్రామాభ్యుదయ కమిటీ ఆదివారం సన్మానించింది. వాడ్రాపల్లి ఆవలో ఆత్మీయ సమావేశం నిర్వహించి అనంతరం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గవర కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, లెక్చరర్ బీవీ లక్ష్మణరావు, డాక్టర్ బీహెచ్ భాస్కర్, బీహెచ్ శ్రీరామమూర్తి, పెంటకోట నాయుడు, డాక్టర్ ప్రసాద్ తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మళ్ల స్వామి, బీహెచ్ గణేశ్వరరావు, ఆడారి పాపారావు, మళ్ల వెంకునాయుడు, సరిసా శివ తదితరులు పాల్గొన్నారు.

## వినోద్ రాజును పరామర్శించిన రాష్ట్ర హోంమంత్రి 'అనిత'

**నక్కపల్లి, జనవరి, 05, ప్రభాతవార్త**



విశాఖ మెడికవర్ హస్పటల్ లో చికిత్స పొందుతున్న పాయకరావుపేట నియోజకవర్గం,యస్ రాయవరం మండలం టిడిపి సీనియర్ నాయకులు,మాజీ ఎం.పి.పి వినోద్ రాజును రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఆదివారం సాయంత్రం పరామర్శించారు.ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు హెూం మంత్రి ఆదేశించారు.వినోద్ రాజుకు మంత్రి అనిత ధైర్యం చెప్పారు. ఆమెతోపాటు పరామర్శించిన వారిలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు ఉన్నారు.

## కొనసాగుతున్న పదో తరగతి ప్రత్యేక తరగతులు



**నక్కపల్లి, జనవరి, 05, ప్రభాతవార్త**

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి డిఈఓ ఆదేశాల మేరకు ఉప విద్యాశాఖ అధికారి అప్పారావు ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల సారధ్యంలో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. మండలంలోని అన్ని పాఠశాలలో ఎంపిక చేసిన ఉపాధ్యాయులు ఈ ప్రత్యేకతలను పర్యవేక్షిస్తున్నారు.

## లక్ష్యాన్ని మించి టీడీపీ సభ్యత్వాల నమోదు

**జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరి**

**పాయకరావుపేట, జనవరి, 05, ప్రభాతవార్త**



అసెంబ్లీ నియోజకవర్గంలో అధిక శాతం టిడిపి సభ్యత్వాలు నమోదు చేయాలన్న రాష్ట్ర హెూం వ్యవహారాల శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు అధిక శాతం సభ్యత్వాల నమోదు చేపట్టాలన్న లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఉమ్మడి జిల్లాల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరి తెలిపారు. మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు,పట్టణ శాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి శ్రీను ల ఆధ్వర్యంలో ఆదివారం ఆయన ఆ పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలోని ఇందరా కాలనీలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిడిపి నేతలు ఇక్కడ గల ఇందిరా కాలనీలో ఇంటింటికి వెళ్లి టిడిపి సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరి అక్కడ గల కాలనీ వాసులకు పార్టీ సభ్యత్వం నమోదు వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్ ఎమ్మిలి తదితరులు పాల్గొన్నారు.

## పుణ్యకోటి వాహనంపై స్వామివారి తిరువీధి సేవ



**నక్కపల్లి, జనవరి, 05, ప్రభాతవార్త**



నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతముపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా ఆదివారం ఉదయం ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారి మూలమూర్తికి ఉత్సవవంరాంస్తలకు ఉపాలయములలో గల ఆళ్వార్లకు స్వామివార్లకు అమ్మవార్లకు నిత్య పూజ కార్యక్రమములు, ధూప దీప నైవేద్యములు నిత్య సేవా కాలములు విశేష హెూమములు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారి ఉత్సవ మూర్తులను పుణ్యకోటి వాహనము పైన గోదాదేవి అమ్మవారిని పల్లకిలోనూ అధిష్టింపచేసి స్వామివారి మాడవీధులలో తిరువీధి సేవ నిర్వహించారు. తరువాత గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద తిరుప్పావై లోని ఏత్తకళజ్గళ్ ఎదిర్ పొజ్గి మీదళిప్ప 21వ పాశురముతో అమ్మవార్లకు ప్రత్యేకంగా హారతులు సమర్పించారు. తరువాత తీర్థ గోష్టి భక్తులు అందరికీ ప్రసాద వినియోగము నిర్వహించారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో బాల్యారంభ విద్యా కార్యక్రమం



రాజవొమ్మంగి జనవరి, 05, ప్రభాతవార్త

రాజవొమ్మంగి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల 101 అంగన్వాడీ కేంద్రాల్లో బాల్యారంభ విద్య( ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్) కార్యక్రమాలను నిర్వహించారు. అంగన్వాడీ వర్కర్లు చిన్నారులు బాల్యం నుండే వస్తువులు, రంగులు, అంకెలు గుర్తించే విధంగా నేర్పించడం, ఆంగ్ల విద్య తో బాటు ఆటపాటలతో నేర్చుకున్న వాటిని.తల్లిదండ్రులు ముందు వారికి చూపించే కార్యక్రమం ప్రతీ నెలా ఐదో తేదీన నిర్వహించడం జరుగుతుందని సి.డి.పి.ఓ ఎల్.దేవమణి అన్నారు. ఈనెలలో ఉన్నతాధికారులు అదేశాలుతో ముందుగా చేయడం జరిగిందన్నారు. కార్యక్రమాలను సూపర్ వైజర్లు పర్యవేక్షించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్లు అరుణలత, నాగజయలక్ష్మి, అమ్మిరాజు, అమ్మాజీ, బి.పి.ఏ సోనీ పాల్గొన్నారు

## దూసరపాములో పారిశుధ్య పనులు

రాజవొమ్మంగి జనవరి, 05, ప్రభాతవార్త



దూసరపాము గ్రామంలో సర్పంచ్ చీడి శివ పర్యవేక్షణలో పంచాయితీ నిధులతో ఆదివారం పారిశుధ్య పనులను చేస్తున్నారు. గ్రామంలో గల వీదిరోడ్లకు ఇరుప్రక్కల డ్రైన్లలో పూడికతీతలో చెత్త, వ్యర్ధ పదార్ధాలను తీసి దూర ప్రాంతంలో వేయడం జరిగింది. ప్రతీ ఇంటి వద్ద నిత్యావసరాల్లో వచ్చే చెత్తను తొట్టెల్లో వేసి ఉంచితే వాటిని గ్రీన్ అంబాసిడర్లు వచ్చి తీసుకొని వెళతారని సర్పంచ్ ప్రజలకు వివరించారు. నిత్యావసరాలకు వినియోగించగా వచ్చే వృధా నీరు వలన ఇంటిపరిసరాలు పాడవకుండా ప్రతీ ఇంటి వద్ద ఇంకుడు గుంటలు ఉపాధి హామీ పధకంలో ఏర్పాటు చేసుకోవచ్చునని సర్పంచ్ తెలిపారు. ఈకార్యక్రమంలో యంపీటీసీ నల్లా సత్యనారాయణ, వార్డు మెంబరు మంతెన ముసలయ్య, స్థానికులు పాల్గొన్నారు

## హైందవ శంఖారావానికి భారీగా వెళ్లిన గిరిజనం

రాజవొమ్మంగి జనవరి, 05, ప్రభాతవార్త



ఆదివారం విజయవాడ లో జరిగే హైందవ శంఖారావం కు రాజవొమ్మంగి మండలం నుండి భారీగా గిరిజనం తరలివెళ్లారు. చలిని సైతం లెక్కచేయకుండా వృద్ధులు కూడా హైందవ సైన్య మంటూ వెళ్లడం విశేషం. పూదేడు, ఒగిపాలెం, దుర్గానగర్ , చికిలింత, కరుదేవపాలెం, చినరేల్లంగిపాడు, వంచంగి, కొత్తపల్లి, లాగరాయి, బోయపాడు, శరభవరం వద్ద అన్ని ప్రాంతాల వారు అక్కడకు చేరుకుని బస్సులల్లో తరలివెళ్లారు. హైందవ సైన్యం సమీకరణలో విశ్వహిందూ పరిషత్ పాల్ బాబు, సమరసత సేవా ఫౌండేషన్ డివిజన్ ధర్మ ప్రచారక్ చలుమర్తి విశ్వనాద్ రెడ్డి, .చోడి శివకృష్ణ, కుంజం అరుణ కుమారి, కాళ్లకూరి రాంబాబు, వనవాసీ కళ్యాణ్ ఆశ్రమం పూసం మల్లుదొర, కోసూరి పండబ్బాయి,, కాకర అర్జునరావు కృషి చేసారు. మండలంలో అన్ని గ్రామాలు నుండి భారీస్తాయిలో వెళ్లారు. రాత్రి ఏడుగంటలకు విజయవాడ నుండి తిరుగు ప్రయాణ మయ్యారు.

## 16 కేజీల గంజాయితో ఇద్దరు అరెస్ట్

హుకుంపేట, జనవరి, 05, ప్రభాతవార్త



:16 కేజీల గంజాయితో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్సై ఎల్ సురేష్ తెలిపారు. ఒడిశా రాష్ట్రం జయంతి గ్రామం నుంచి పాముదాయి గ్రామం వైపు గంజాయి రవాణా చేస్తూ వస్తున్న ఇద్దరు వ్యక్తులు ఒరిస్సా రాష్ట్రం కలహండీ జిల్లా ద్వారక మోహన్ మరియు జాదాబ్ మోహన్ గంజాయితోపాటు ద్విచక్ర వాహనంతో వస్తుండగా పాముదాయి జంక్షన్ వద్ద తమ సిబ్బందితో వాహనాలు తనిఖీ చేయగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంతో వస్తుండగా అనుమానస్పదంగా కనిపించడంతో వారిని తనిఖీ చేయగా వారి వద్ద నుండి 16కేజీల గంజాయి స్వాధీన పరుచుకుని వారిని ప్రశ్నించగా ఒడిస్సా రాష్ట్రం అండీగల్ గ్రామంలో తనకు తెలిసిన వ్యక్తి వద్ద నుంచి గంజాయి కొనుక్కుని వారికి గ్రామానికి వెళ్లి చిన్న చిన్న పొట్లాలుగా ఆటో డ్రైవర్లకు సంతలో అమ్ముటకు తీసుకు వెళ్తున్నట్టు వారు తెలిపారు. గంజాయి తో పాటు ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీన పరుచుకుని వారిని డిమాండ్ కి తరలించామన్నరు. కార్యక్రమంలో తమ సిబ్బందితోపాటు ఏపీఎస్పీ స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

## తంటికొండ -అమినాబాద్ సచివాలయాల్లో ఆధార్ సేవలు

రాజవొమ్మంగి జనవరి, 05, ప్రభాతవార్త



తంటికొండ, అమినాబాద్ సచివాలయాల్లో ఈ నెల 6 తేదీ నుండి ఏడు రోజులు పాటు ప్రభుత్వ ఆధార్ కేంద్రాలు కొనసాగుతాయని ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. 6 తేదీ నుండి 12 తేదీ వరకూ జరిగే ఆధార్ కేంద్రాల్లో ఆధార్ లో పుట్టిన తేదీ మార్పు, పేరు, చిరునామా, ఆధార్ అప్ డేట్, ఆధార్ నమోదు చేసుకోవచ్చునని అన్నారు. ఫోటో మార్పు, వేలిముద్రలు అప్ డేట్, ఫోన్ నెంబర్ లింకు, ఈ మెయిల్ లింకు, పురుషులు కు బదులు స్త్రీ గా నమోదు అయినా మార్పు చేసుకోవచ్చునని, ఆధార్ తీసుకొని 10 సంవత్సరాలు పూర్తి అయినవారు అప్ డేట్ చేయించుకోవాలని తెలిపారు. ఆధార్ అప్ డేట్ లేకపోతే ప్రభుత్వ పథకాలు నిలుపుదల జరిగే అవకాశం ఉంటుందని అన్నారు.

### ఆటల పట్ల అసక్తి పెంచుకుని

## ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవాలి

వి.ఆర్.పురం, జనవరి, 05, ప్రభాతవార్త



మహిళలు పురుషులతో సమానంగా ఆటల పట్ల అసక్తి పెంచుకొని, తద్వారా ఆరోగ్యాన్ని మెరుగు పర్చుకోవాలని, ఎంపిపి కారం.లక్ష్మి పిలుపు నిచ్చారు. ఆదివారం మండలంలోని పెద్దమట్టపల్లి గ్రామంలో, మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని, నిర్వహించిన ముగ్గుల పోటీలను ఎంపిపి లక్ష్మి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడారు. తెలుగు ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలు క్రీడలని ఆమె అన్నారు. క్రీడలకు ఆడ, మగ అనే తారతమ్య భేదం లేదన్నారు. మహిళలు అన్ని రకాల క్రీడల్లోను తమ నైపుణ్యం ప్రదర్శించాలని పిలుపు నిచ్చారు. మహిళా సంఘం ( ఐద్వా ) జిల్లా కార్యాదర్శి ఐ.పద్మ మాట్లాడారు. మహిళలు సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగాహనను పెంచుకోవాలన్నారు. మహిళల పై జరుగుతున్న దాడులను అరికట్టడం కోసం ప్రభుత్వాలు కఠిన చట్టాలు తెచ్చి అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో స్దానిక సర్పంచ్ వెట్టి.లక్ష్మి, మాజీ ఎం.పి.పి సున్నం.నాగమ్మ, చిన్నమట్టపల్లి మహిళా పోలీస్ దీప, మహిళా సంఘం మండల కార్యాదర్శి సున్నం.పార్వతి,మండల నాయకురాలు కారం.దారమ్మ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పీసా కమిటీ ఎన్నికలు



దుంబ్రిగుడ రూరల్ జనవరి, 05, ప్రభాతవార్త

మండలంలోని కొర్రాయి పంచాయతీ కేంద్రం వద్ద ఆదివారం సర్పంచ్ కొములు అధ్యక్షతన, సిడిపిఓ నీలిమ ఆధ్వర్యంలో పీసా కమిటీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ఏకగ్రీవంగా గెలుపొందిన వారికిఎన్నికల రిటర్నింగ్ అధికారి నీలిమ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## జీకేవీధిలో రసవత్తరంగా సాగిన పీసా ఎన్నికలు

### ఉపాధ్యక్ష కార్యదర్శులుగా గొర్ల వీర వెంకట్, ముక్కలి గిరి ఎన్నిక

గూడెం కొత్తవీధి, జనవరి, 05, ప్రభాతవార్త



మండలంలో జీకేవీది పంచాయితీ కార్యాలయం కేంద్రంగా నిర్వహించిన పీసా ఎన్నికలు రసవత్తరంగా సాగాయి.స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర అధ్యక్షతన ఎన్నికల అధికారి చిన్నయపడాల్, పంచాయితీ కార్యదర్శి బాలకృష్ణ ఆధ్వర్యంలో పూజారిపాకలు, గూడెంకాలనీ, మాలిగూడ, సమస్తకాలనీ, గూడెం, నూతులు, నక్కల మెట్ట, పీసా సెక్టర్ల పరిధిలో నిర్వహించిన ఎన్నికలలో నలుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. మొదట చేతులెత్తి ఎన్నుకునే పద్ధతిలో ఉపాధ్యక్ష ఎన్నికలు నిర్వహించగా 146 ఓట్ల మెజారిటీతో గొర్ల వీర వెంకట గెలుపొందారు.తరువాత కార్యదర్శి ఎన్నికలు నిర్వహించే క్రమంలో ఇరు వర్గాలకు చిన్నపాటి ఘర్షణ చోటు చేసుకోవడంతో ఎన్నికలు కాస్త ఆలస్యంగా సాగింది.దీంతో ఒక వర్గం ఎన్నికలు ఆపాలంటూ నినాదాలు చేశారు.ఎన్నికల అధికారులు చెప్పినప్పటికీ వినకపోవడంతో మెజారిటీని గమనించిన అధికారులు కార్యదర్శిగా ముక్కలి గిరి వరప్రసాద్ గెలుపొందినట్లు ఖరారు చేశారు.ఉపాధ్యక్ష కార్యదర్శులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం స్థానిక మండల నాయకులు ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించారని అధికారులపై ఆరోపణ చేశారు.కౌంటింగ్ లేకుండా కార్యదర్శి ఎన్నికలలో గెలిచినట్లు ఎలా ధృవీకరిస్తారని అధికారులను ప్రశ్నించారు.పరిస్థితి అదుపు దాటుతుందని గమనించిన స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్,సబ్ ఇన్స్పెక్టర్ అప్పలసూరి రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలతో చర్చించారు. ఎన్నికలపై అపోహలు ఉంటే ఫిర్యాదు చేయాలని సూచించారు.

## పర్యాటక ప్రాంతాల్లో సందడి

దుంబ్రిగుడ రూరల్ జనవరి, 05, ప్రభాతవార్త



ప్రముఖ పర్యాటక కేంద్రాలైన చాపరాయి జలపాతం, అంజోడ సిల్క్ ఫారం వద్ద మైదాన ప్రాంతం నుంచి పర్యాటక ప్రాంతాలను తిలకించేందుకు ఆదివారం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చాపరాయి పర్యటకులతో కిటకిటలాడింది. కుటుంబ సమేతంగా జలపాతం వద్ద స్నానాలు చేస్తూఎంతో ఉల్లాసంగా గడపారు. ఈ ప్రాంతంలో వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారాలకు మంచి ఆదాయం వస్తుందని పలువురు వ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీమోదమాంబ హైస్కూల్ పేరెంట్స్ -టీచర్స్ మీటింగ్




పాడేరు, జనవరి, 05, ప్రభాతవార్త

పాడేరు శ్రీ మోదమాంబ హైస్కూల్ "పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ (2024-25)" విజయవంతంగా నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ప్రముఖ 'ఇంటర్నేషనల్ సై కాలాజిస్ట్ డా. ఆశ్లేషా ఈదల' విచ్చేసి పిల్లల మానసిక -క్రమశిక్షణ మరియు తల్లిదండ్రుల పిల్లల పట్ల భాద్యతల పట్ల కూలంకషంగా వివరించారు. ప్రస్తుత సమాజంలో దిగజారుతున్న విలువలపై, రుగ్మాతలను తెలియజేస్తూ, వాటిని విద్యార్థులలో ఎలా పెంపొందించాలో వివరించారు. అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ .నాగమణి ఘట్టా సమావేశంలో విచ్చేసిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పీసా కమిటీ ఉపాధ్యక్షులు, కార్యదర్శులను సన్మానించిన జడ్పిటిసి బాలయ్య

చింతపల్లి, జనవరి, 05, ప్రభాతవార్త



చింతపల్లి మండలం పంచాయతీలోని అంతర్ల గ్రామంలో ఇటీవల ఎన్నికైన పీసా కమిటీ ఉపాధ్యక్షులు మరియు సెక్రటరీలుగా ఎన్నికైన గబులంగి నాగేశ్వరరావు, కవడం శివ సంతోష్ లను స్థానిక జడ్పిటిసి పోతురాజు బాలయ్య ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఉన్న చట్టాల అమలుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ గిరిజన చట్టాలు అక్రమార్కుల చుట్టాలుగా మారాయి తప్పితే గిరిజనులకు ఒరిగిందేమీ లేదన్నారు. పిసా కమిటీ సభ్యులు చట్టాల అమలుకు కృషి చేయాలని ఆయన కోరారు. పిసా చట్టం పశిష్టంగా అమలైనప్పుడే గిరిజనులకు మేలు జరుగుతుందన్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు ఆ దిశగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ భూసరి కృష్ణారావు నరేష్ ఈశ్వరరావు యువత గ్రామస్తులు పాల్గొన్నారు.

### కార్యకర్త మృతికి సంతాపం తెలిపిన

## వైకాపా యువజన రాష్ట్ర కా ర్యదర్శి చెట్టి వినయ్



దుంబ్రిగుడ రూరల్ జనవరి, 05, ప్రభాతవార్త

:మన్యంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కష్టాసుకలో వెన్నంటి ఉండి వారికి భరోసా అందివ్వడమే తన లక్ష్యమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, అరకులోయ ఎంపీ గుమ్మ. తనుజా రాణి భర్త చెట్టి. వినయ్ తన ప్రగాఢ సానుభుతిని తెలిపారు. ఈసందర్భంగా మండలంలోని ఆదివారం కొర్ర గ్రామ కాపరస్తురాలు వైసీపీ ముఖ్య కర్యకర్త శెట్టి. గ్యానమోని (62) ఆనారోగ్యంతో మరణించారు. ఆ సమాచారం తెలుసుకున్న ఆయన కొర్ర గ్రామంలో సందర్శించి మృతురాలి పార్తివదేహానికి ని వాళిలర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు భర్త సోములు, పెద్ద క మారుడు సింహాచలం ఉపాధ్యాయుడు, చిన్న కుమారుడు రమేష్ ప్రముఖ దినపత్రిక విలేకరిలకు తన ప్రగాఢ సానుభుతి తెలిపారు. కొర్ర ఎంపీటీసీ జి. విజయ, పర్పంచ్ అర్జున్, సీపీఎం మండల కార్యదర్శ ఎస్బి. పోతురాజు, వైకాపా నాయకులు జి.చిరంజీవి, గణపతి, బాలరా జు, తదితరులు పాల్గొన్నరు.

### సేంద్రీయ ఎరువుల తయారీపై

## యువ రైతులు చైతన్యం కావాలి

### ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి.

చింతపల్లి, జనవరి, 05, ప్రభాతవార్త



సేంద్రీయ ఎరువుల తయారీ పై యువ రైతులు విద్యార్థులు చైతన్యవంతులు కావాలని స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పరిశోధన స్థానంలో సేంద్రీయ వ్యవసాయం కోర్సుల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు సేంద్రీయ ఎరువుల తయారీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త బాల హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయంలో పంటకు ద్రవ జీవామృతం ఘన జీవామృతం వర్మికం పోస్ట్ నాట్ కంపోస్ట్ ఆజోల్ల తరహా ఎరువులను పెట్టుకోవాలన్నారు. ఈ ఎరువులను రైతులు సమకూర్చుకోవాలన్నారు అజోల్ల లో అత్యధిక పోషక విలువలు ఉంటాయని దీన్ని రైతులు తొట్టెల్లో పెంచుకోవాలన్నారు. ద్రవ ఘన జీవామృతాలను పశువుల మల మూత్రాలతో తయారు చేసుకోవచ్చు అని అన్నారు. వర్మికం పోస్ట్ నాడెప్ పోస్టుకు తొట్టెల్లో అభివృద్ధి చేసుకోవాలని తయారీ విధానం వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సి ఎం ఎఫ్ రిసోర్స్ పర్సన్ రాజబాబు టీచింగ్ అసోసియేట్ బాబుజి నాయుడు పాల్గొన్నారు.




## 25వ తేదీ లోగా ఆంధ్రాయూనిర్సిటీ స్కూల్ ఆఫ్ డిస్టెన్ డిగ్రీ పరీక్ష ఫీజు చెల్లించాలి

పాడేరు, జనవరి, 05, ప్రభాతవార్త

ఆంధ్రా యూనిర్సిటీ స్కూల్ ఆఫ్ డిస్టెన్ డిగ్రీ పరీక్ష ఫీజు ఈ నెల 25 వ తేదీ లోగా చెల్లించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.వనుము.చిట్టబ్బాయి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెంటర్ నెంబర్.066 ద్వారా 2018 నుండి 2023 వరకు బిఎ, బీకాం,బిఎస్సీ గ్రూప్లలో అడ్మిషన్ పోందిన విద్యార్ధినీ, విద్యార్థులు పరీక్ష ఫీజు ఆన్ లైన్ ద్వారా చెల్లించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.వనుము.చిట్టబ్బాయి సూచించారు. ఈ పరీక్ష ఫీజు. యూనివర్సిటీ వెబ్ సైట్ ద్వారా ఫీజు చెల్లించాలన్నారు.ఇతర వివరాలకు స్టడి సెంటర్ ను సంప్రదించాలి అని ప్రిన్సిపాల్ చిట్టి అబ్బాయి తెలియజేసారు.

## గిరిజన ప్రాంతాభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలి

### మంత్రి నారా లోకేష్ ని కోరిన జిసిసి చైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్:

పాడేరు, జనవరి, 05, ప్రభాతవార్త



విశాఖ పట్నం వచ్చిన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి. శ్రావణ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి గిరిజన ప్రాంత అభిరుద్ధి కీ అధికానిధులు కేటాయించాలని అలాగే స్కూల్ భవనాలు మరమ్మతులు చేయాలని స్కూల్స్ లో కొత్త భవనాలు మంజూరు చేయాలని నారా లోకేష్ ను జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కోరారు. ఈ సందర్భం లో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్ల శ్రీనివాస్ రావు ఉన్నారు.

## అంగన్వాడీ పోస్టులకు 9న మౌఖిక పరీక్ష- నేడు కాల్ లెటర్స్ పంపిణీ

### కొయ్యూరు సిడిపిఓ విజయ కుమారి ప్రకటన



కొయ్యూరు, జనవరి, 05, ప్రభాతవార్త

మండల పరిదిలో ఆయా పోస్టులకై దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 9న పాడేరులో నిర్వహించే మౌఖిక పరీక్షకు విధిగా సకాలంలో హాజరు కావాలని కొయ్యూరు సి డి పి ఓ విజయకుమారి తెలిపారు. మండలంలో 7 అంగన్వాడీ ఆయా పోస్టుల భర్తీ కి ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చిన నేపథ్యంలో ఖాళీగా ఉన్న బి.కొత్తూరు పంచాయితీలో -4 , రాజులపాడు 1, దొడవగొయ్య, జోగుంపేటలలో ఒక్కొక్కటి చొప్పున ఆయా పోస్టులు భర్తీ చేయనున్నట్టు ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దరఖాస్తు చేసిన ఆయా గ్రామాల అభ్యర్థులు పాడేరులో జగిగే మౌఖిక పరీక్ష కు హాజరు కావాలని తెలిపారు. వీటికోసం కాల్ లెటర్స్ కొయ్యూరు ఐసిడిఎస్ కార్యాలయంలో 6న ఆయా అభ్యర్థులు స్వయంగా వచ్చి పొందాలని పి ఓ వియజకుమారి ఒక ప్రకటన లో కోరారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థితో ఉపాధ్యాయ సంఘ నేతల భేటీ

కొయ్యూరు, జనవరి, 05, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పీఆర్ టియు మరియు మిత్ర సంఘాల ఎమ్మెల్సీఅభ్యర్థి గాదె శ్రీనివాసులునాయుడు అలాగే మూడుజిల్లాల ఉమ్మడి కన్వీనర్ గోపినాధ్ లతో ఆదివారం పలువురు ఉపాధ్యాయ సంఘ నేతలు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఏఎస్ఆర్ జిల్లా పిఆర్ టియు ఉపాధ్యక్షులు కాలేశ్వరం, కొయ్యూరు మండల పిఆర్టియు అధ్యక్షులు వేంపాటి తలుపులు, పాడేరు పిఆర్టియు మండల అధ్యక్షులు హేమలత, పాడేరు పిఆర్టియు మండల జనరల్ సెక్రెటరీ సత్య రావు, కొయ్యూరు మండల కార్యవర్గ సభ్యులు గంప సింహాచలం, పిఆర్టియు ఐటీ సెల్ సభ్యులు వేంపాటి వరహాలబాబు తదితర నేతలు ఈ భేటీయైన వారిలో ఉన్నారు. కాగా ఈ సమావేశం పెందుర్తిలో గల గోపాలపట్నంలో జరిగినట్టు మండల ఉపాధ్యాయ సంఘ నేతలు ఒక ప్రకటనలో తెలిపారు.

## 17వ యు.టి.ఎఫ్ స్వర్ణోత్సవాలకు భారీగా వెళ్లిన కార్యకర్తలు



రాజవొమ్మంగి జనవరి, 05, ప్రభాతవార్త

ఆదివారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినాడ లో జరిగిన17వ విద్యా వైజ్ఞానిక స్వర్ణోత్సవ మహాసభలు జరిగాయి. రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈఉద్యమ సదస్సుకు రాజవొమ్మంగి మండలం నుండి యుటిఎఫ్ మండల అధ్యక్షులు పి వెంకట సుబ్బారావు. యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కానెం శ్రీను, యుటిఎఫ్ మహిళ సహ అధ్యక్షురాలు కోడూరి లోవరాజు ఆధ్వర్యంలో సుమారు వందమంది మండల యుటిఎఫ్ కార్యకర్తల సభ్యులు పాల్గొనడం జరిగింది

## 23 సంవత్సరాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు



చింతపల్లి, జనవరి, 05, ప్రభాతవార్త

స్థానిక సీఏహెచ్ స్కూల్ లో చదివిన 2001-2002 సంవత్సరములు పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో 23 సంవత్సరాల తరువాత ఒకరినొకరు కలుసుకోవడం తో చాలా ఆనందంగా గడిపారు. సి ఎ హెచ్ పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థులు అందరూ కలిసి సందడి చేశారు. ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఒకరి ఒకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పూర్వ విద్యార్థులందరూ ఇలా కలవడం చాలా ఆనందంగా ఉందని, వీలు కుదిరినప్పుడల్లా ఇలా కలుసుకోవడం వల్ల మనసుకు ఎంతో హాయిగా ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సి ఎ హెచ్ ఎస్ పాఠశాల హెడ్మాస్టర్ సాగిన రామరాజు పడాల్, ఉపాధ్యాయులు తగ్గి త్రిమూర్తులకు పూర్వ విద్యార్థులు సన్మానించారు. అనంతరం లంబసింగి వద్ద ప్రేమ విందును ఏర్పాటు చేసుకొని ఉత్సాహంగా గడిపారు.

## ఆటో ద్విచక్ర వాహనం ఢీ

### ఒకే కుటుంబానికి చెందిన నలుగురికి గాయాలు..ఇద్దరి పరిస్థితి విషమం

గూడెం కొత్తవీధి, జనవరి, 05, ప్రభాతవార్త



మండలంలో దారకొండ పంచాయితీ సాధుపాకలు సమీపంలో మలుపు వద్ద ఆటో ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో కమ్మరి తోట గ్రామములో ఒకే కుటుంబానికి చెందిన నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు హుటా హుటిన దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఇద్దరి పరిస్థితి కాస్త విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించామని వైద్యులు డీకే హిమబిందు తెలిపారు.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## టమేటో రైతులు కుదేలు.. అప్పన్న హస్తం కోసం ఎదురు చూపులు

చీపురుపల్లి, జనవరి 5 ప్రభాతవార్త :



కోటి ఆశలతో లక్షల్లో పెట్టుబడులు పెట్టాం... సంక్రాంతి సమయానికి చేతులు డబ్బులు అందుతాయి అనుకుని గంపెడ ఆశలతో టమేటో పండించిన రైతుల కంట కన్నీళ్ళు మిగిలాయి. మొక్క నాటిన దగ్గర నుంచి కొనసాయం వచ్చేవరకు కుటుంబాలతో సహా కష్టపడినప్పటికీ కష్టానికి తగిన ప్రతిఫలం రాలేదంటూ టమేటో రైతులు వాపోతున్నారు. చీపురుపల్లి వ్యవసాయశాఖ సబ్ డివిజన్ పరిధిలో సుమారు 200 ఎకరాల్లో టమేటో పండించిన రైతులు ఒక్కసారిగా ధరలు కుదేలుకావడంతో దిక్కుతోచని పరిస్థితిలో విలవిలాడుతున్నారు. పంట ప్రారంభించే సమయానికి మార్కెట్ ధర ఆశాజనకంగా ఉండటతో సంక్రాంతి సమయానికి చేతికి డబ్బులు అందుతాయన్న ఆశతో చాలా మంది రైతులు టమేటో సాగుపైన ఆసక్తి కనబరిచారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన పాలకులారా మా బాధలను పట్టించుకోండంటూ పలువురు రైతులు వాపోతున్నారు. ప్రత్యేకించి చీపురుపల్లి మండలలోని అలజంగి, పేరిపి, ఇటకర్లపల్లి, గజ్జవలస, నడిపల్లి తదితర గ్రామంలో ఎక్కువ మంది రైతులు టమేటో రైతులు పంట సాగుపై దృష్టి సారించారు. పంటను నష్టపోయిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు వాపోతున్నారు.

## లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే కోళ్ళ



శృంగవరపుకోట, జనవరి 5 ప్రభాతవార్త :

విశాఖకు విచ్చేసిన ర్రాష్ట విద్యాశాఖ మంత్రి లోకేష్‌బాబును ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఆదివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఈ నెల 8వ తేదీన విశాఖలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటనలో భాగంగా పర్యవేక్షణ ఏర్పాట్లు కోసం విశాఖ కలెక్టరేట్‌లో లోకేష్‌బాబు ఆధ్వర ్యంలో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ఎమ్మెల్యే కోళ్ళ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు కూడా ఉన్నారు.

## 45 మంది ఒంటరి వృద్ధులకు 12 రకాల నిత్యావసరాలు పంపిణీ

కొత్తవలస, జనవరి 5 ప్రభాతవార్త




మండల కేంద్రంలో స్థానిక తుమ్మికాపల్లి గ్రామంలో ఉన్న పర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ హరికుమార్ ఆధ్వర్యంలో 45 మంది వృద్ధులకు 12 రకాల నిత్యవసరాలు పంపిణీ 45 మందికి చీరలు పంపిణీ, అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు అప్పారావు మాస్టర్, సుబ్బలక్ష్మి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శివ, అమ్మ సందీప్ క్యాటరింగ్ ప్రొపరేటర్ సందీప్‌కమార్ ట్రస్టు ట్రెజరర్ శ్రావణ్‌కుమార్, సభ్యులు నగేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## పండించిన పంటలకు ఇకెవైసి తప్పనిసరి



పాచిపెంట, జనవరి 5 ప్రభాతవార్త

రైతులు వేసిన అన్ని పంటలను ఈ పంటలో నమోదు చేసి త్వరగా ఇకెవైసి పూర్తి చేయాలని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కేసలి, కొటికిపెంట, బొబ్బిలివలస ఈ పంట ఇకెవైసి నమోదును ఈ సందర్భంగా త్వరితగతిన ఈ పంటను పూర్తి చేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. అలాగే రైతులు కూడా తమ పంటల నమోదుకు ముందుకు రావాలని కోరారు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్‌లో భాగంగా మడవలసలో భూతాల లక్ష్మి ఆకు అప్పారావుకు 15వేలు రాయితీపై గత సంవత్సరంలో అందించిన పిండిమిల్లు పనితీరును పరిశలించారు. పిండి మిల్లును బాగుతున్నాయని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ 15 వేలు రాయితీపై పండి మరలు ఉన్నాయని కావాల్సి న రైతులు 21వేలు చెల్లిస్తే సరిపోతుందని కావాల ఇసన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులను గాని పాచిపెంట మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మణ్, మోహన్‌కృష్ణ పాల్గొన్నారు.

## మెగా జాబ్‌మేళా నిరుద్యోగులకు భరోసా : మంత్రి

సాలూరు, జవనరి 5 ప్రభాతవార్త :




రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్కీన్ డెవలప్‌మెంటు ఇంకా ట్రైనింగ్ విభాగం ద్వారా నిరుద్యోగులకు ఎంతో భరోసా కల్పిస్తూ ఉద్యోగులను అందిస్తుందని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు. ఆదివారం ఉదయం పట్టణ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లక్ష్యం 25 లక్షలు ఉద్యోగాలు అని అన్నారు. అందులో భాగంగా ఈ మెగా జాబ్ మేళ్యాలలో 25 కంపెనీల యాజమాన్యం పాల్గొంటారని విద్యార్థులకు, నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, మంచి వేనతంతో కూడిన ఉద్యోగం కల్పిస్తారన్నారు. అలాగే గత ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ అని చెప్పి విద్యార్థులను, నిరుద్యోగలను మోసం చేసిందని అంతేకాకుండా ఉద్యోగాలు లేక నిరుద్యోగులు చెడు అలవాట్లుకు బానిసై వారి జీవితాలు నాశనం చేసుకున్నారని సంధ్యారాణి స్పష్టం చేశారు.

## లోకేష్ సమీక్షలో పాల్గొన్న అదితి



విజయనగరం, జనవరి 5 ప్రభాతవార్త

విశాఖపట్నంలో ఈనెల 8వ తేదీన ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ పర్యటించనున్నారు. ఈ పర్యటన ఏర్పాట్ల సభను విజయవంతం చేసే విషయమై రాష్ట్ర విద్య, ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ ఆదివారం విశాఖపట్నం వచ్చారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టరేట్‌లో పలు ప్రభుత్వ శాఖాధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షాసమావేశంలో విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు కూడా పాల్గొన్నారు. ప్రధాని మోడీ సభ నిర్వహించే ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్స్‌ను ఆమె నారా లోకేష్ తదితరులతో కలిసి సందర్శించారు.

## నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే లోకం మాధవి

భోగాపురం, జనవరి 5 ప్రభాతవార్త



విశాఖపట్నంలో ఈ నెల 8వ తేదీన ప్రదాన మంత్రి పర్యటన ఏర్పాట్లు సంబందించి విశాఖ కలెక్టరేట్‌లో ఉన్నతాధికారులు, కూటమి ప్రజాప్రతి నిధులతో మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని మంత్రుల బృందం సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, ఉత్తరాంధ్ర జిల్లాల కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులతో పాటు ఇతర ఉన్నతాధికారులు ప్రధాని పర్యటనకు సంబందించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ప్రజాప్రతినిధులకు మంత్రుల బృందం దిశా నిర్దేశం చేశారు.



## ఉచితంగా పౌష్టికాహారం

చీపురుపల్లి, జనవరి 5 ప్రభాతవార్త

దేశ రక్షణతో పాటు వివిధ దళాలలో చేరేందుకు శిక్షణ తీసుకుం టున్న యువతీ యువకులకు ప్రతి ఆదివారం ఉచితంగా పౌష్టికాహారాన్ని అందజేయడమే లక్ష్యంగా తీసుకున్నామని స్థానిక మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు బి.వి గోవిందరాజులు అన్నారు. ఆదివారం చీపురుపల్లి మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు గోవిందరాజులు ఆధ్వర్యంలో చీపురుపల్లి జి.బి.ఆర్. కళాశాల నందు శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువకులకు పౌష్టికాహారం అందించడం కార్యక్రమం జరిపారు. శిక్షణలో ఉన్న యువతీయువకులు పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా వారికి జరిగే ఫిజికల్ ఇంటర్వ్యూలో ఉత్తమ ఫలితాలను సాధించగరని గోవిందరాజులు అభిప్రాయపడ్డారు. వారంలో ప్రతి ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా గోవిందరాజులు వివరించారు. సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి దాతలు వారి శుభకార్యాలకు పుట్టిన రోజు వేడుకలకు 1200 రూపాయలు విరాళంగా చెల్లించి ఉచిత పౌష్టికకా హారాన్ని నిర్వహణఖు సహకరించగలరి గోవిందరాజులు తెలిపారు. మరిన్ని వివరాలకు 8919264993 కు సంప్రదించాలన్నారు. దాతల సహాయంతో మరికొంతమందికి పౌష్టికాహారాన్ని అందజేసి వారి ఉజ్వల భవిష్యత్‌కు సహకరించగలరని కోరారు.

## నిస్సహాయులకి సీఎం చెక్‌లు అందించిన ఎమ్మెల్యే



లక్కవరపుకోట, జనవరి 5 ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి అన్నారు. ఆదివారం లక్కవరపుకోటలో గల తన క్యాంపు కార్యాలయంలో అనారోగ్య సమస్యలతో బాదపడుతున్న వారికి రూ.లక్ష 41వేల 616 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కొత్తవలస మండలం వీరభద్రపరం గ్రామానికి చంఎదిన ఇటకర్లపల్లి కనకమహాలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందిన కారణంగా మృతురాలి భర్త అయినటువంటి ఇటకర్లపల్లి శంరరావు పేరు మీద రూ.లక్ష 41 వేల 616 చెక్కును బాధిత కుటుంబ సభ్యులకి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్యం నిమిత్తం వివిధ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందిన బాదితులకు వారు చెల్లించిన నగదు రశీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం బాదితులకు ముఖ్యమంత్రి సహాయనిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి పొట్నూను వెంకట రత్నాజీ, గొంప దుర్గా ఉమేష్, వీరభద్రపురం ఎంపిటిసి బొబ్బిలి సత్యనారాయణ, గనివాడ సోంబాబు, యలమంచిలి శ్రీను ప్రసాద్, నాగమరి నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అవంతీస్‌లో పగడ్బందీగా ప్రతిభ పరీక్షలు

గరివిడి, జనవరి 5 ప్రభాతవార్త




స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం పదోతరగతి విద్యార్థులకు పగడ్బందీగా ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. వివిధ మండలాలకు చెందిన 1078 మంది విద్యార్థులు ్పరీక్షలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించుకున్నారు. గణితం, రసాయనశాస్త్రం, భౌతిక శాస్త్రం సబ్జెక్టులు సంబందించిన అబ్జెక్టివ్ విధానంలో పరీక్షలు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. పోటీ పరీక్షలకు ఇటువంటి పరీక్షలు దోహదికారిగా నిలుస్తాయని కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖాధికారి పి.రామారావు అన్నారు. కార్యక్రమంలో విజయనగరం ఎం.ఆర .ఎ.జి ఆర్.పాలిటెక్నిక్ కళాశాల సీనియర అద్యాపకులు జి.భారతి, చీపరుపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎలక్ట్రికల్ విభాగం బోదకులు జి.స్వామినాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జాషువా జయప్రసాద్ తదితరులు పల్గొని విద్యార్థులకు పలు విద్యాపరమైన అంశాలపై దిశానిర్దేశం చేశారు. ప్రతిభ వెలికి తీసేందుకు ఇటువంటి పరీక్షలు దోహదికారిగా నిలుస్తాయని అతిథులు స్పష్టం చేశారు. అవంతీస్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రతిభ పరీక్షల్లో గర్బాం ఎం.పి మోడల్ స్కూల్‌కి చెంది వలిరెడ్డి జొత్స్యకు ప్రదమ బహుమతి లభించింది. ద్వితీయ బహుమతిని గోదావరి దేవి ఉన్నత పాఠశాలకు చెందిన కె.వి.ఎస్.శివ శ్యామ్‌కు లభించగా అలాగే తృతీయ బహుమతి చీపురుపల్లి మండలం పెద నడిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన మాసీల హరిణికి లభించింది. ఈ కార్యక్రమంలో అవంతీ విద్యా సంస్థల ప్రతినిధి ముత్తంశెట్టి మహేష్, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, పరిపాలనాధికారి జి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

మక్కువ, జనవరి 5 ప్రభాతవార్త :

మండలంలోని కన్నంపేట గ్రామానికి చెందిన మత్స తిరుపతిరావు (73) రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. గ్రామంలో ఒక శుభకార్యానికి వెళ్ళి తిరిగి వస్తుండగా బొబ్బిలి నుంచి మక్కువ వైపు వెళ్ళే లారీ వెనుక భాగం తగిలి వృద్దుడు మరనించినట్లు గ్రామస్తులు తెలిపారు. మరణించిన వ్యక్తిని పోస్టుమార్టం నిమిత్తం సాలూరు సిహెచ్‌సికి తరలించారు.

## రైతు విశ్వనాధానికి రాష్ట్రస్థాయి ఉత్తమ రైతు అవార్డు

బొబ్బిలి, జనవరి 5 ప్రభాతవార్త

మండలంకొత్తపెంట గ్రామానికి చెందిన విశ్వనాధం కు రాష్ట్రస్థాయిలో ఉత్తమ రైతుఅవార్డు రావడంపై వ్యవసాయి బొబ్బిలివారి కృష్టి ఎంతైనా ఉందని చెప్పవచ్చు. కొత్తపెంట గ్రామ రైతుకు అవార్డు రావడంపై వ్యవసాయి డివిసల్‌అధికారి మజ్జిశ్యామ్‌సుందర్ కృష్టిఎంతైనా ఉందనిరైతు విశ్వనాథనం తెలియజేసారు. ప్రకృతి వ్యవసాయ విధానంలో 12 ఎకరాలు భూమిని సేంద్రియ ఎరువులుతో చెరుకు, మొక్కజొన్న, కూరగాయలు టమాట, వంగ, తదితర పంటలు ఎటువంటి ఎరువలు వాడకుండా పండించి నందుకు.నియోజకవర్గస్థాయిలో ఉత్తమ పంటలు దిగుబడి చేసినందుకు రైతు నేస్తం అనే సంస్థ రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు వ్యవసాయి విశ్వ విద్యాలయ శాస్త్రివేత్తలు, గుంటూరు పార్లమెంటు సభ్యులు కృష్ణదేవరాయిలచేతులమీదుగా ఉత్తమ రైతుఅవార్డు అందుకొన్నారు. దీనినికి పలువురు అభినందనలు తెలియజేసారు.

## ఇప్పిలి కుటుంబాన్ని పరామర్శించిన విపక్షనేత బొత్స

చీపురుపల్లి, జనవరి 5 ప్రభాతవార్త :



చీపురుపల్లి మండలాధ్యక్షురాలు మామ ఇప్పిలి సత్యం చిత్రపటానికి వైఎస్సార్ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఆదివారం పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇప్పిలి కుటుంబాన్ని రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణతో పాటు మాజీ ఎం.పి బెల్లాన చంద్రశేఖర్, జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎచ్చర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌లు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కనక మహాలోక్ష్మ అలమ్మవారి ఆలయ కమిటీ చర్మన్ ఇప్పిలి గోవిందరావు, ఎంపిటిసిలు గరిడ రామదాసు, బాణాన రమణ, మాజీ ఎఎంసిచైర్మన్ దన్నాన జనార్ధన్ పార్టీ నాయకులు అపి ్పకొండ ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పూలంగిసేవను జయప్రదం చేయండి ఎమ్మెల్యే

బొబ్బిలి, జనవరి 5 ప్రభాతవార్త

పూలంగి సేవను జయప్రదం చేయండి అనిఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకెరంగారావు (బేబినాయన) సోమవారం పూలంగిసేవకు విశేషభక్తులు వచ్చి స్వామివారి ఆశీస్సులు పొందాలని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన కోరారు. శ్రీవేనుగోపాలస్వామి ఆలయంలో పూలంగి సేవ సూసి భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

## డీసీసీబీ చైర్మన్ పదవిపై ఇద్దరూ కన్ను?

శృంగవరపుకోట, జనవరి 5 ప్రభాతవార్త




నామినేటెడ్ పదవుల మూడో జాబితాను ఎప్పుడు ప్రకటిస్తారోగాని జిల్లాలో కూటమి నాయకులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఇది వరకు ప్రకటించిన రెండు నామినేటెడ్ పదవుల జాబితాలో జిల్లాలో కొందరు కూటమి నాయకులకు అవకాశం దక్కిందయితే ఇంకా మిగిలిన నామినేటెడ్ పదవులు భర్తీ చేయాల్సి ఉంది. జిల్లాలో డీసీసీబీతో పాటు డీఎంసి చైర్మన్ పదవులు కూడా భర్తీ చేయాలి. ఈ నేపథ్యంలో జిల్లాలో డీసీసీబీ చైర్మన్ పదవిపై ఇద్దరు కన్ను పడినట్లు తెలుస్తుంది. రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి గొంపకృష్ణ, ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణల ఇద్దరూ డీసీసీబీ చైర్మన్ పదవికి పోటీ పడుతున్నట్లు సమాచారం ఇందుకు సంబందించి అప్పుడే వీరిద్దరూ ఆయా పార్టీల అధినేతల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్ళినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా వీరిద్దరికి ఆయా పార్టీల అధినేతల వద్ద మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని తెలుస్తుంది. ఏదిఏమైనా డీసీసీబీ చైర్మన్ పదవిపై వీరిద్దరు కన్నేసినట్లు సమాచారం. మరి ఒక వేళ కూటమి ప్రభుత్వం మూడో జాబితాను ప్రకటిస్తే వీరిద్దరికీ అవకాశం ఉంటుందా లేకపోతే ఒకరికి డీసీసీబీ మరోకరికి డీసీఎంసి చైర్మన్ పదవులను కట్టబెడతారో వేచి చూడాల్సిందే.

## బొంతలకోటికి మంత్రి శ్రీనివాస్ సత్కారం

గజపతినగరం, జనవరి 5 ప్రభాతవార్త :



వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించుకున్న డాక్టర్ బొంతలకోటి శంకరరావును రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలోబొంతలకోటిని మంత్రి శ్రీనివాస్ దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యారంగంలో వినూత్న ప్రయోగాలకు శ్రీకారం చుట్టి, దేశంలోనే ప్రధమంగా కళాబోధనకు, వత్తిడి, భయంలేని ఆహ్లాదకరమైన సంగీత సాహిత్య వాయిద్య పరికరాలతో పాఠ్యాంశాలు రూపొందించిన కృషి అభినందనీయమని అన్నారు. అతి పిన్న వయసులో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు పొందడం, 2025 ప్రపంచ ఐకాన్ అవార్డుకు ఎంపిక కావడం మన ప్రాంతానికి జిల్లాకు రాష్ట్రానికి దేశానికి లభించిన గొప్ప గౌరవం అని అన్నారు. బొంతలకోటిని మిగిలిన ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా బొంతలకోటి మాట్లాడుతూ మంత్రి శ్రీనివాస్ తనను సత్కరించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని అన్నారు.

## శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంకుకి కొత్త రూపం తెచ్చిన ఏఈ

లక్కవరపుకోట, జనవరి 5 ప్రభాతవార్త



లక్కవరపుకోట మేజర్ పంచాయతీలో శిథిలావస్థలో ఉండి నిరుపయోగంగా మారిన రక్షిత మంచినీటి పథకానికి మండలానికి ఈ మధ్యనే కొత్తగా బదిలీపై వచ్చిన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రొంగలి సన్యాసిరావు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వాటర్‌ట్యాంక్‌కి కెమికల్ ట్రీట్మెంట్ చేయించి పేయింటింగ్ వేచించి కొత్తరూపం తీసుకురావడంతో పాటు గ్రామస్తులకి నీటిని అందించేలా తయారు చేశారు. ఈ విషయంలో గ్రామ సర్పంచ్ కె.పార్వతి సహకారం ఉందని నాలుగు లక్షల ఖర్చుతో పూర్తిగా నిరుపయోగంగా మారిన ట్యాంకుని మరమ్మతు చేసి వినియోగంలోకి తెచ్చినట్టు ఏఈ తెలిపారు. ఎల్.కోట మేజర్ పంచాయతీ అలాగే నీటి అవసరం ఎక్కువ కాబట్టి ఈ ట్యాంక్ బాగుచేస్తే అందరికీ నీటిని అందించవచ్చునని ఉద్దేశ్యంతో ఒక ప్రయత్నం చేశామని అది పలించి ఇప్పుడు ఈ ట్యాంకు ద్వారా నీటిని అందించగలుగుతున్నామని ఈ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు సహకరించిన సర్పంచ్‌కి అధికారులకు ఏఈ కృతజ్ఞతలు తెలిపారు. రానున్నది వేసవి కాలం కాబట్టి నీటి కొరత రాకుండా మంచినీటి ట్యాంకుని అందుబాటులోకి తెచ్చిన ఏఈని గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి : లోకేష్‌కు వినతి



చీపురుపల్లి, జనవరి 5 ప్రభాతవార్త :

ఉత్తరాంధ్రలో పరిష్కారం కాని సమస్యలను పరిష్కరించాలంటూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు కోరారు. ఆదివారం నాడు విశాఖఫట్నంలోని నారాలోకేష్‌ను కళా వెంకట్రావు గౌరవపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నారాలోకేష్‌తో మాట్లాడుతూ ఉత్తరా ంధ్రను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఉత్తరాంధ్ర జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి మరింత అభివృద్ధి పదం వైపు నడిచే విధంగా చూడాలని చీపురుపల్లి ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు మాజీ మంత్రి కిమిడి కళావెంకట్రావు ర్ష్త విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని కోరారు. విశాఖకు లోకేష్‌కు స్వాగతం పలకుతూ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీడా సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

### డిఎస్‌డిఓ వెంకటేశ్వరరావు --జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురికి ఘన సత్కారం

విజయనగరం, జనవరి 5 ప్రభాతవార్త



జిల్లా కేంద్రం విజయనగరంలో ఉన్న క్రీడా సదుపాయాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా క్రీడాభివృద్ధి శాఖాధికారి వెంకటేశ్వరరావు అన్నారు. నగరంలోని సిటి క్లబ్‌లో ఆదివారం జరిగిన జిల్లా వాలీబాల్ అసోసియేసన్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి టి.వి.భగవాన్‌దాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో క్రీడాభివృద్ధి శాఖాధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో వాలీబాల్‌లో విజయనగరం జిల్లాకు ప్రత్యేకత ఉందని అన్నారు.అసోసియేషన్ కార్యక్రమాలు క్రమశిక్షణతో జరుగుతాయని, మిగిలిన సంఘాలకు ఆదర్శనీయంగా ఉంటుందని అన్నారు. భగవాన్‌దాస్ కృషి,పట్టుదలతో జిల్లాలో వాలీబాల్ క్రీడ దినదినాభివృది చెందుతున్నదని అభినందించారు. ఇటీవల జిల్లాలోని భోగాపురంలో అండర్ -14 స్కూల్ గేమ్స్ విజయవంతంగా నిర్వహించారంటూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కృష్ణంరాజుతో పాటు అందుకు సహకరించిన అసోసియేషన్ ప్రతినిధులను ఈ సందర్భంగా ఆయన ప్రశంసించారు. జిల్లా కేంద్రంలో మరో సారి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల నిర్వహణకు ముందుకు వస్తే తన నుంచి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. రాష్ట్ర స్థాయిలోనే క్రీడల్లో విజయనగరం జిల్లాలకు మంచి కీర్తి ప్రతిష్టలు ఉన్నాయని వెంకటేశ్వరరావు అన్నారు.కబడ్డీ, ఖోఖోతో పాటు వాలీబాల్, అథ్లెటిక్స్ ల్లో జిల్లా ముందుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కృష్ణంరాజును,ఇటీవల అండర్-14 రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల నిర్వహణలో అన్ని విధాలుగా సహకరించిన అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కెవిఎన్ రాజు (చిన్నారి),ని హెచ్‌ఎంలు కొంచాడ సన్యాసినాయుడు, ఎం.నగేష్‌కుమార్,ఫిజికల్ డైరెక్టర్ రమణలను వెంకటలక్ష్మి దంపతులనుడిఎస్‌డిఓ వెంకటేశ్వరరావు, అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి టివి భగవాన్‌దాస్,జిల్లా అధ్యక్షుడు సూరిబాబు తదితరులు దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు సన్యాసిరాజు తో పాటు ఫిజికల్ డైరెక్టర్ వెంకటనాయుడు, బి.వైకుంఠరావు (బుజ్జి).ఎఎస్‌ఐ సలీమ్, వెటరన్ క్రీడాకారులు సాంబమూర్తి, కృష్ణమూర్తి, సింహాచలం రెడ్డి,గోపాల్,మహిళా ఫిజికల్ డైరెక్టర్‌లు శ్రీగౌరి,దేవమణి,వాలీబాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు క్రీడల్లోనూ నైపుణ్యం సాధించాలి

### ఎంజెపి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె.బి.బి రావు -జోన్ 1 గురుకుల బాలికల క్రీడల పోటీలు ప్రారంభం



నెల్లిమర్ల, జనవరి 5 ప్రభాతవార్త

విద్యార్దులు విద్యతో పాటు క్రీడల్లోనూ నైపుణ్యం సాధించాలని జిల్లా బిసి గురుకుల పాఠశాలల కన్వీనర్, నెల్లిమర్లలోని ఎం.జెపి ఎపి బిసి బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.బి.బి రావు అన్నారు. ఆ పాఠశాలలో రెండు రోజుల పాటు జరుగునున్న జోన్ 1 ఉత్తరాంధ్ర జిల్లాల్లోని బిసి గురుకుల పాఠశాలల బాలికల క్రీడా పోటీలను ఆయన ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని అన్నారు. క్రీడాకారుల మెదడు మిగిలిన వారితో పోలిస్తే చురుగ్గా పనిచేస్తుందని అన్నారు.ప్రతి విద్యార్థి క్రీడా నైపుణ్యాన్ని పెంచుకోవాలని అన్నారు. గెలుపు, ఓటములు ముఖ్యంకాదని, పోటీల్లో పాల్గొనడమే గొప్ప విషయమని అన్నారు. క్రీడా స్పూర్తితో ప్రతి ఒక్కరు వ్యవహరించాలని కెబిబి రావు సూచించారు. సభకు ముందు పలుపాఠశాలల నుంచి వచ్చిన క్రీడాకారిణులు మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు సోమవారం సాయంత్రంలో ముగుస్తాయి. జోన్ 1 పోటీల విజేతలు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి కమిటి చైర్మన్ అంబళ్ల ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## ఇన్నర్‌వీల్ క్లబ్ ఉమెన్స్ వితరణ

### రామతీర్థం దేవస్థానానికి 50 స్టీలు పళ్లాలు అందజేత

నెల్లిమర్ల, జనవరి 5 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్ధం రామస్వామి వారి దేవస్థానం నిత్యాన్నదాన కార్య క్రమంలో విని యోగానికి విజయనగరం ఇన్నర్ వీల్ క్లబ్ ఉమెన్స్ ఫ్రెండ్‌షిప్ అసోసియేషన్ 50స్టీలు పళ్లాల ను సమకూర్చారు. ఈ పళ్లాలను ఆ స ంస్థ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్ చేతుల మీదుగా దేవస్థానం సిబ్బందికి, అర్చకులకు ఆదివారం అందజేశారు. కార్యాలయ సిబ్బంది రామారావు, రాంబాబు, అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, గొడవర్తి నరసింహాచార్యులు, ఇన్నర్ వీల్ క్లబ్ మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు

## నేటి నుంచి పింఛన్లపై తనిఖీలు

గజపతినగరం, జనవరి 5 ప్రభాతవార్త :

ప్రభుత్వం అందజేస్తున్న ఎన్‌టిఆర్ భరోసా పంఛన్లపై ప్రత్యేక బృందాలు ఈ నెల 6వ తేదీ సోమవారం నుంచి తనిఖీలు చేపట్టనున్నట్లు ఎంపీడీఓ బి.కళ్యాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనర్హులు పొందు తున్న పింఛన్లను తనిఖీ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందని, ఈ మేరకు తనిఖీలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మంచానికి పరిమితమై 15వేల రూపాయిలు పింఛను తీసుకుంటున్న పింఛను దారుల ఇంటికి వెళ్లి వైద్యబృందాలు పరీక్షలు చేపడతాయని అన్నారు. అలాగే నెలకు 6వేలు తీసుకుంటున్న దివ్యాంగులకు దగ్గరలోని ప్రభుత్వాసుపత్రిలో పరీక్షలు చేపడతారని తెలిపారు. ఈ తనిఖీలకు పింఛనుదారులు హాజరు కాకపోయినా, తనిఖీ బృందాలు ఇంటికి వెళ్లినపుడు అందుబాటులో లేకపోయినా సంబంధిత పింఛనుదారులను హోల్డ్‌లో పెట్టనున్నట్లు తెలిపారు. సంబంధిత పింఛను దారులు సహకరించాలని సూచించారు.

## వృద్ధులకు పేదలకు దుప్పట్లు పంపిణీ!



రేగిడి, జనవరి 5, ప్రభాతవార్త

ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని నిరూపించారు విజయనగరం జిల్లా రాజాం నియోజకవర్గం రేగిడి ఆంధ్ర బ్యాంక్ విశ్రాంత మేనేజర్ వంతరాం చంద్రమౌళి. పొగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వృద్ధులకు ఆదివారం హొదుప్పట్లుహొ పంపిణీ చేశారు. ఈ దుప్పట్లు పంపిణీ కార్యక్రమం రాజాం ఎంపీపీ లావేటి రాజగోపాల్ నాయుడు చేతుల మీదగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత బ్యాంకు మేనేజర్ చంద్రమౌళి మాట్లాడుతూ తమ మనుమడు సాన్విక్ సాయి వేదాన్స్ పుట్టినరోజు సందర్భంగా శీతాకాలం అయినందున చలికి వణికి పోతున్న అనాథలకు ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో సుమారుగా 40 మందికి దుప్పట్లుహొఅందజేయడం జరిగింది అనీ తెలిపారు. రాజాం ఎంపీపీ లావేటి రాజగోపాల్ నాయుడు మాట్లాడుతూ విశ్రాంత మేనేజర్ వంతరాం చంద్రమౌళి వారి కుటుంబీకులు వారి కష్టార్జితములో పేదలకు ఈ విధంగా వస్త్ర దానం నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత మేనేజర్ కుమారుడు దివ్య తేజ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, పలువురు నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో ముమ్మరంగా పారిశుద్య పనులు

కోటబొమ్మాళి, జనవరి 5, ప్రభాతవార్త



మండలంలోగల 38 గ్రామ పంచాయతీల పరిధిలో గల అన్ని పల్లెల్లో పారిశుద్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇటీవల పలు పత్రికల్లో కానరాని పారిశుద్యపనులు అనే శిరీక్షలతో వార్త ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. దీంతో ఎంపీడీవో కె.ఫణీంద్ర కుమార్ అన్ని సచివాలయాల పరిధిలోగల కార్యదర్శులకు, సర్పంచ్‌లకు ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వడంతో వారు పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆదివారం మండలం చీపుర్లపాడు పంచాయతీలో సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు అప్పలస్వామిల అద్వర్యంలో అన్ని గ్రామాల్లో రోడ్లును శుభ్రపరిచి, డ్రైనేజీలు క్లీన్‌చేసి బ్లిచింగ్ చల్లారు. అలాగే కన్నేవలస, సరియాపల్లి తదితర పంచాయతీలలో పారిశుద్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ పనులను ఈవోపీఆర్‌డీ జే.అనందరావు పరిశీలించి సంక్రాం తి సందర్భంగా అన్ని గ్రామాలలో కార్యదర్శులు పారిశుద్య పనులు నిర్వహించాలని ఆయన సూచించారు.

## కన్స్యూమర్ కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్ అధ్యక్షుడుగా అప్పలసయన్న

కోటబొమ్మాళి, జనవరి 5, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజ రాపు అచ్చెన్నాయుడు, కేంద్ర విమానయ శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయయుడులు ఆదేశాలు మేరకు ఆదివారం కోటబొమ్మాళి కన్స్యూమర్ కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్ (సీసీసీ స్టోర్స్) ఎన్నికలు స్థానిక పీఏసీఎస్ కార్యాలయ అవరణలో నిర్వహించారు. ఈ ఎన్నికలకు ఏకగ్రీవంగా జరగగా ఎన్నికల అధికారిగా శ్రీకాకుళంకు చెందిన డిప్యూటి రిజిస్టర్, డివిజనల్ కోపరేటర్ అధికారి బి. మురళీకృష్ణ వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా కోరాడ అప్పలసయన్న, ఉపాధ్యక్షులు లొట్టి రామారావులతోపాటు పలువురును డైరెక్టర్లు, మెంబర్లుగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బోయిన రమేష్, పట్టణ అధ్యక్షులు కోరాడ గోవింద్, మాజీ ఉపసర్పంచ్ సకలభక్తుల సునీత రామకుమార్, స్కూల్ చైర్మన్ బోయిన వెంకటరమణ, కోరాడ చిన్నగోవింద్, సకలభక్తుల వైకుంఠం, కోరాడ ప్రతాప్ తదితరులు పాల్గున్నారు.

## మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు అగ్నాస్త్రం తయారు

వంగర జనవరి 5, ప్రభాతవార్త



మొక్క జొన్నలో కత్తెర పురుగునివారణకై అజాస్త్రంను తయారీ విధానాన్ని ప్రకృతి వ్యవసాయ ఇంచార్జ్ అర్నేపల్లి సింహాద్రినాయుడు తయారీ చేసే విధానాన్ని రైతులకు అవగాహన కల్పించారు. ఆదివారం మండలంలో కింజంగి గ్రామంలో రైతులు సమక్షంలో అజ్ఞాస్త్రరం రైతులతో తయారు చేయించారు. ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే ఉపయోగాలు రైతులుకు అవగాహన కల్పించారు. ఈ కషాయంతో మొక్కజొన్న పంటను నాశనం చేస్తున్న కత్తెర పురుగును నివారించవచ్చని ఆయన వారికి వివరించారు. రైతులు అందరూ ఈ పురుగు నివారణకు చాలా ఖర్చు చేసి రసాయన పురుగు మందులు పిచికారీ చేస్తున్న పూర్తిగా నివారించు కోలేక పోతున్నారని తక్కువ ఖర్చు తో ఈ అగ్నాస్త్రం తయారు చేసుకుని పురుగును నివారించు కోవచ్చు

## అడ్వెంచర్ పార్క్‌లో పర్యాటకులు సందడి



సీతంపేట జనవరి5 ప్రభాతవార్త

ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించతున్న ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కులో పర్యాటకులు సందడి చేశారు. ఆదివారం కావడంతో మైదాన ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున పర్యటకులు తరలి వచ్చారు. పార్కులో ఏర్పాటు చేసిన సాహస క్రీడలను పర్యటకలు సందడి చేశారు ఆడలి మెట్టుగూడ జలపాతం పర్యటకులు సందడి చేశారు.

## జనసేన పార్టీలో భారీ చేరికలు

సీతంపేట జనవర5 ప్రభాతవార్త



పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో సీతంపేట మండలం వైఎస్ఆర్‌సీపీ పార్టీకి చెందిన కార్యకర్తలు జనసేన పార్టీ లోకి భారీగా చేరి జనసేన కండువా కప్పుకున్నారు వీరంతా ఎమ్మెల్యే జయకృష్ణ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. కిసరజోడు పంచాయితీ సర్పంచ్ సున్నాపురం రవి హడ్డుబంగి సర్పంచ్ సవర సుమతి. కొండాడ పంచాయతీ సర్పంచ్ సవర ముకుందరావులు జనసేన పార్టీలో చేరారు వీరితోపాటు వార్డు మెంబర్లు పువ్వల కైలాసరావు. సవర అప్పన్న, సవర రాజయ్య, సవర లక్ష్మణరావు, సవర గణేష్, సవర ధర్మారావు, సవర వెంకయ్య, సవర రమేష్ ,సవర కాంతారావు.చింతాడ పంచాయతీ మెంబర్: సవర మల్లేష్ సవర సోమాన్ని, సవర కృష్ణారావు, సవర రామారావు ,సవర పెంటయ్య. సవర సన్యాసి రావు తదితరులు చేరారు ఈ కార్యక్రమంలో తూర్పు కాపు కార్పోరేషన్ డైరెక్టర్ గర్భాన సత్తిబాబు పాలకొండ టౌన్ పార్టీ అధ్యక్షుడు గంట సంతోష్ సీతంపేట మండల పార్టీ అధ్యక్షుడు సవర తోట ముఖలింగం ఐటిడిపి కోర్డినేటర్ పవన్ సీతంపేట ఏరియా ఆసుపత్రి కమిటీ మెంబర్ సంధ్యారాణి. కుమార్ పాల్గొన్నారు.

## కాలేజీలకు మౌలిక వసతులు కల్పించండి
### లోకేష్ దృష్టికి ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

సీతంపేట జనవరి5 ప్రభాతవార్త



పాలకొండ నియోజకవర్గంలో నాలుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు అదనపు తరగతి భవనాలు కంప్యూటర్ ల్యాబ్‌ను, లైబ్రరీలను మంజూరు చెయ్యాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయ కృష్ణ ఆది వారం తీసుకువెళ్లారు.పాలకొండ బాలికల జూనియర్ కళాశాలలో అసంపూర్తిగా నిర్మిం పబడియున్న అదనపు తరగతి గదులను పూర్తి చేయడానికి మంజూరు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.2008లో వీరఘట్టం కేంద్రంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శాశ్వత భవనాలు మంజూరు చేయడానికి అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు.

## మైనర్ బాలికను గర్భవతిని చేసిన యువకుడు

ఆముదాలవలస, జనవరి 5.ప్రభాతవార్త

మాయ మాటలు చెప్పి మైనర్ బాలికను కూల్ డ్రింక్ లో మత్తుమందు కలిపి ఆమెకు అందించి గత కొంతకాలంగా ఆమెపై అఘాయిత్యం చేస్తూ గర్భవతిని చేసిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆదివారం కె రాణి అప్పన్న ల కుమార్తె ఆముదాలవలస గేటు స్కూల్లో 9వ తరగతి చదువుతుంది. వీరు స్థానిక రెల్లి వీధిలో నివాసం ఉంటున్నారు. అదే వీధికి చెందిన కోటిపల్లి రాజు అమ్మాయికి మాయ మాటలు చెప్పి కూల్ డ్రింక్ లో మత్తుమందు కలిపి అఘాయిత్యానికి పాల్పడేవాడని దీంతో ఆమె గర్భం దాల్చిందని తల్లిదండ్రులు బోరున విలపించారు. విషయం బయట పడిన తర్వాత రాజు కోసం తల్లిదండ్రులు గాలించారు.9వ తరగత చదువుతున్న తన బిడ్డకు అన్యాయం జరిగిందని వారు ఆవేదన చెందారు. తల్లి రాణి యూపీ స్కూల్లో మధ్యాహ్న భోజన పథకం ఆయా గ పనిచేస్తుంది. తండ్రి అప్పన్న రాగోలు జేమ్స్ ఆస్పత్రిలో వార్డ్ బాయ్‌గా పని చేస్తున్నారు. ఒక పార్టీకి చెందిన వ్యక్తులు అండగా ఉన్నారని వారే ఆయనకి ఎక్కడో దాచి పెట్టారని తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు. ఆముదాలవలస పోలీస్ స్టేషన్లో తల్లి రాణి ఫిర్యాదు చేసింది. ఈ విషయమై ఎస్సై సనపల బాలరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తెలుగు మహాసభలకు రండి..
### కేంద్రమంత్రికి ఆహ్వాన కమిటీ ఆహ్వానం

సీతంపేట జనవరి5 ప్రభాతవార్త



వచ్చే మార్చి నెలలో చతిస్గడ్ జిల్లా రాయపూర్‌లో జరిగే తెలుగు మహాసభలకు రావాలని కేంద్ర విమానయాన శాఖ మంత్రి, జిల్లా ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడుకు ఆహ్వాన కమిటీ జిల్లా ప్రతినిధి పొట్టి శివకుమార్ కోరారు. ఈ మేరకు బారువాలో సంఘం తరఫున శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. మార్చి 9 ఆదివారం ముగింపు సభకు ముఖ్యఅతిథిగా పాల్గొని మా సమస్యలకు మార్గ నిర్దేశం చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు. అలాగే ఈ సందర్భంగా విడుదల చేసే స్మారిక కు మీ సందేశాన్ని ముందుగా పంపాలని కోరారు .అవి బాజిత మధ్యప్రదేశ్ చత్తీస్గడ్ ప్రాంతంలో రైల్వే ,బిఎస్పి లో అధిక సంఖ్యలో తెలుగువారు ఉన్నారని ఇందులో శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారే అత్యధికంగా ఉన్నారని అలాగే విశాఖపట్నం ,ఉభయగోదావరి జిల్లాలు నెల్లూరు , ఒంగోలు , వారు కూడా ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు. దీనిపై స్పందిస్తూ ఖచ్చితంగా హాజరవుతానని భరోసా ఇచ్చారు

## మత్తు పదార్ధాల తనిఖీకి నార్కోటిక్ డాగ్ స్క్వాడ్

సంతబొమ్మాళి, జనవరి 4 ప్రభాతవార్త



డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి చేస్తున్న కృషిలో భాగంగా మండలంలో బోరుభద్ర, సంతబొమ్మాళి పంచాయతీ పరిధిలో గల కిరాణా, పాన్ షాపులలో ఎస్పి ఆదేశాలతో సంతబొమ్మాళి ఎస్సై సింహాచలం నేతృత్వంలో శనివారం నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ తో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. బోరుభద్ర, సంతబొమ్మాళిలలో జంక్షన్ షాపులకు వెళ్లి కనిపెట్టేందుకు స్నిఫర్ డాగ్స్ తో తనిఖీలు చేస్తూ వ్యాపారస్తులకు హెచ్చరికలు జారీ చేశారు. మాదకద్రవ్యాలు అమ్మటం కొనటం చట్టరీత్యా నేరమని నిబంధన అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి డ్రగ్స్ సేవించే, రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే పాలేశ్వరస్వామి స్వామి గుడి దగ్గర సైబర్ నేరాలు మాదకద్రవ్యాల వినియోగంపై యువతకు అవగాహన కల్పించారు. యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారని, ప్రజలు సైతం తమ గ్రామాలలో మాధవి ద్రవ్యాల నిర్మూలన కోసం కృషి చేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్ధాలకు అలవాటు పడి ఎంతోమంది జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వివరించారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా సత్ప్రవర్తనలో ఉండాలని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమాలలో సిబ్బంది ఉన్నారు.

## కిరణ్మయి, సంతోష్‌లకు ఘనంగా సన్మానం

జలుమూరు/ నరసన్నపేట



చోడవరం సచివాలయంలోని ఆరు సంవత్సరములుగా పనిచేసిన పంచాయితీ సెక్రెటరీ ముద్దాడ కిరణమై, డిజిటల్ అసిస్టెంట్ అయిన సంతోష్ కుమార్ వేరే సచివాలయ మునకు బదిలీపై వెళ్లారు. ఆ సందర్భముగా వారు చేసిన సేవలకు గుర్తింపుగా ఆ సచివాలయ పరిధిలోని ముద్దాడ పేట, గె డ్డ వాని పేట, చోడవరం నాకు చెందిన పంచాయితీ సర్పంచ్ అడప వెంకటరత్నం రవికాంత్, అడపా రజనీకాంత్ ఘణముగా దుస్సాలవులతో, మెమొంటోలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోవిందరావు, శ్యామల రావు, సంతోష్,బాబురావు, సింహాచలం, వాలంటీర్లు పాల్గొన్నారు. ప్రస్తుత సెక్రటరీ నక్క సురప్పడు, కోబగా, సెక్రటరీ అల్లు రవికుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జలుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం

జలుమూరు/ నరసన్నపేట



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంను శనివారం నుండి ప్రారంభించారు ఈ సమావేశానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జామి సారిక అధ్యక్ష వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలు అభివృద్ధికి ఈ పథకము ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ అన్ని జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం జరిగింది. జడ్పిటిసి ప్రతినిధి మెండ రాంబాబు, లింగాలవలస సర్పంచ్ దుంగ స్వామి బాబు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు బలోపేతానికి, పేద విద్యార్థులకు ఎంతగానో వారి విద్యను అభ్యసించుకోవడానికి ఈ పథకము ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్ర, మర్రి వలస సర్పంచ్ బగ్గు గోవిందరావు, కళాశాల సిబ్బంది దొంపాక వేణుగోపాలరావు, నిరంజన్ రావు తదితర లెక్చరర్స్, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

## కుదమ తిరుమలరావుకు తెరవే శతమాస సాహితీ సత్కారం




కొత్తూరు, జనవరి 5,ప్రభాతవార్త:

జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత, కడుము పాతపొన్నుటూరు పాఠశాలలో సాంఘిక శాస్త్రోపాధ్యాయునిగా పనిచేస్తున్న కుదమ తిరుమలరావుకు శ్రీకాకుళంలో తెలుగు రచయితల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఘన సన్మానం జరిగింది. రెండు దశాబ్దాల క్రితం స్థాపించిన తెలుగు రచయితల వేదిక నేడు నూరవ నెల సాహితీ ప్రస్థానానికి చేరుకున్న సందర్భంగా జరిగిన ఈ సభలో తిరుమలరావును సన్మానించారు. డా.బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ఆర్.రజని, విశ్రాంత జిల్లా విద్యాశాఖాధికారి బలివాడ మల్లేశ్వరరావు, తెరవే అధ్యక్షులు ఉత్తరావల్లి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రఘుపాత్రుని వెంకటరమణమూర్తి తదితరులు తిరుమలరావును శాలువా, జ్ఞాపిక,హొ ప్రశంసాపత్రాలతో ఘనంగా సన్మానించారు. వీరితో పాటు సెట్ శ్రీ విశ్రాంత సి.ఇ.ఓ, ఇంటలెక్చ్యువల్‌హొ ఫోరం జిల్లా ఛైర్మన్ సురంగి మోహనరావు, జిల్లా రెడ్ క్రాస్ ఛైర్మన్ పి.జగన్మోహనరావు, అంబేద్కర్ వర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గుంటా లీలావరప్రసాదరావు, సంస్థ వ్యవస్థాపకులు కోనే శ్రీధర్, వాండ్రంగి కొండలరావు తదితరులు తిరుమలరావు సేవలను కొనియాడుతూ ప్రసంగించారు.

## హంసవాహినిలో తిరుమలరావు రచనలకు స్థానం

కొత్తూరు,జనవరి 5,ప్రభాతవార్త



జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత, కడుము పాతపొన్నుటూరు పాఠశాలలో సాంఘిక శాస్త్రోపాధ్యాయునిగా పనిచేస్తున్న కుదమ తిరుమలరావు రచనలు హంసవాహిని సంకలనంలో స్థానం పొందాయి. శ్రీకాకుళం శాంతి నికేతన్ ఆవరణలో తెలుగు రచయితల వేదిక ఆధ్వర్యంలో నేడు జరిగిన నూరవ నెల సాహితీ ప్రస్థాన వేదికపై ఆవిష్కరించబడిన హంసవాహిని సంకలనంలో తిరుమలరావు రచించిన మూడు కవితలు ప్రచురితమైనాయి. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ పి.జగన్మోహనరావుచే ఆవిష్కరించబడిన హంసవాహిని సంకలనంలో వాడుక భాషకు తొలి జాడ గురజాడ, తెలుగుకు పట్టిన గొడుగు వెలుగులు పంచిన గిడుగు, వందనాల నూరవ 'తెరవే' అనే మూడు కవితలు ప్రచురితమైనాయి. తెలుగు రచయితల వేదిక అధ్యక్షులు ఉత్తరావిల్లి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రఘుపాత్రుని వెంకటరమణమూర్తి, అంబేద్కర్ వర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గుంటా లీలావరప్రసాదరావు, సంస్థ వ్యవస్థాపకులు కోనే శ్రీధర్, సాహితీవేత్తలు వాండ్రంగి కొండలరావు, ఐ.పాపయ్య తదితరులచే తిరుమలరావు ఈ సంకలనాన్ని స్వీకరించారు.

శ్రీకాకుళం వార్త



## యుటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలలో కొత్తూరు ఉపాధ్యాయులు

కొత్తూరు, జనవరి 5,ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 50 వసంతాల స్వర్ణోత్సవ మహాసభలు కాకినాడలో పి.ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ స్వర్ణోత్సవ మహాసభలు 5,6,7, 8 తేదీలలో జరగను న్నాయి. కొత్తూరు మండలం నుండి 40 మంది ఉపాధ్యాయులు ఈహొ మహాసభలకు హాజరయ్యారు. ఈ మహాసభల్లో పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యారంగం పరిరక్షణకు యుటిఎఫ్ కట్టుబడి ఉంటుందని,అదనంగా ఒక గంట పనిచేసి ప్రభుత్వ విద్యారంగం భలోపేతానికి కృషి చేస్తామని గత ప్రభుత్వం విద్యవ్యతిరేఖ విధానాలు అవలంబించి 117జీవో తీసుకొచ్చిందని, ప్రస్తుత నూతన ప్రభుత్వం వాటిని రద్దు చేస్తామని చెప్పి తాత్సర్యం చేస్తుందని యుటిఎఫ్ మహాసభ పేర్కొన్నది. ఈ మహాసభల్లో కొత్తూరు మండలం నుండి యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ దండు ప్రకాశరావు,జిల్లా కార్యదర్శి బోడ శ్రీను మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే విజయ్‌కుమార్,వి మధుసూదన రావు, సీనియర్ నాయకులు ఆర్.ఆర్ కొండలరావు,పి.వెంకటరమణ,బాలకృష్ణ, గోవిందరావు, దినేష్,భద్రయ్య, భరత్, సంతోష్ కుమార్,శోభన్ బాబు,యన్.లక్ష్మినారాయణ,టి. రవి, రామకృష్ణారావు, న్.సంగమేశు,డి రాంబాబు, టి గణపతిహొ తదితరులు 40 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రవికుమార్‌ని విమర్శించే స్థాయి నీది కాదు...!

ఆమదాలవలస జనవరి 5, ప్రభాతవార్త



ఎమ్మెల్యే రవికుమార్ నీ విమర్శించే స్థాయి నీది కాదని రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ అన్నారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదేళ్లు చేతగాని నిర్లక్ష్య పాలనతో రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పినా తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టడం సిగ్గుచేటని అన్నారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తర్వాత సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని రాష్ట్ర వైకాపా అధిష్టానం నుండి గ్రామస్థాయి నాయకులు వరకు టిడిపి ప్రజాప్రతినిధులపై తప్పుడు ఆరోపణ చేయటం తగదన్నారు. ముఖ్యంగా ఆమదాలవలస నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్ ను రాజకీయాల్లో ఎటువంటి ప్రజా ప్రతినిధిగా ఎన్నిక కాని వైసీపీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. గత వైకాపా పాలనలో 150 మంది వివిధ శాఖల అవుట్సోర్సింగ్ ఉద్యోగులను తొలగించిన వైసీపీ నాయకులు, నేడు కూటమి ప్రభుత్వం చిరు ఉద్యోగులను తొలగిస్తుందని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇలాంటి బెదిరింపులకు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు ఎవరు బెదిరేది లేదని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నూక రాజు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బోర గోవిందరావు, నారాయణపురం ప్రాజెక్ట్ చైర్మన్ సనపల ఢిల్లీశ్వరరావు, పట్టణ టిడిపి అధ్యక్షులు ఎస్ మురళీధర్ రావు, బీసీ సెల్ అధ్యక్షులు తంగి గురయ్య, కోరుకొండ రమణమూర్తి పాల్గొన్నారు.

## సంగమేశ్వర ఆలయం వద్ద పిక్నిక్ ...
### సందడిగా గడిపిన న్యాయవాదులు



ఆమదాలవలస, జనవరి 5, ప్రభాతవార్త

ఆమదాలవలస మండలం గాజుల కొల్లివలస గ్రామం సమీపంలో సంగమేశ్వర ఆలయం వద్ద ఆమదాలవలస కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు కణితి విజయలక్ష్మి భాయ్ ఆధ్వర్యంలో ఆదివారం పిక్నిక్ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులంతా కలిసి ఆనందంగా పిక్నిక్ జరుపుకున్నారు. కోర్టులో బిజీ బిజీగా ఉన్న న్యాయవాదులు కాసేపు ఆనందంగా గడిపేందుకు ఈ పిక్నిక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల కుటుంబ సభ్యులు పాల్గొని సందడిగా గడిపారు. చిన్న, పెద్ద అంతా కలిసి ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి ఆమదాలవలస జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్ మనీ బహుమతులు అందజేశారు. అనంతరం అందరూ కలిసి వనభోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో సాధు ధనుంజయ్ రావు, చాపర రమేష్, ఏజీపీ సీపాన గోవిందరావు ,పీవీ నరసింహులు, కింతలి త్రినాధరావు, తమ్మినేని విద్యాసాగర్, గీత, తమ్మినేని అన్నమనాయుడు, బూరెల్ల సీతారాం, కె.వి రమణమూర్తి, హెచ్ అచ్చం నాయుడు, అల్లాడ విజయ్ కుమార్, పి మోహన్ రావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీటీసీని పరామర్శించిన వైసిపి నాయకులు

సంతబొమ్మాళి, జనవరి5, ప్రభాతవార్త



టీడీపీ నాయకులు దాడిలో గాయపడిన వైసీపీ ఎంపీటీసీ బత్సల సుధాకర్ ను మండల వైసీపీ నాయకులు ఆదివారం పరామర్శించారు. నౌపడ సచివాలయం వద్ద శుక్రవారం జరిగిన గ్రామ సభలో నౌపడ ఎంపీటీసీ పై తెలుగుదేశం నాయకుడు దాడి చేసిన విషయం తెలుసిందే. ఈ మేరకు వైసీపీ నాయకులు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యంగా ఉండాలని, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జడ్పిటిసి పాలవసంత రెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మేరుగ అప్పారావు, పిఎసిఎస్ అధ్యక్షులు కెళ్ళి జగన్నాయకులు (గోవింద్), వైస్ ఎంపీపీ ప్రతినిధులు నక్క బీమారావు రామకృష్ణ, ఎంపీటీసీ అప్పలనాయుడు, మోడీ భాస్కర రెడ్డి సర్పంచ్‌లు జీరు బాబురావు, నక్కెట్ల నరేష్, పరపటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ కొన్న శ్రీరాములు నాయకులు పాల్గొన్నారు.

## 7న పాలకొండలో మినీ జాబ్ మేళా : జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

వీరఘట్టం, జనవరి 5, ప్రభాతవార్త

ఆం.ప్ర. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధికల్పన సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 7న పాలకొండలో మినీ జాబ్ మేళా జరగనుందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన జారీచేశారు. ఉపాధికల్పనలో భాగంగా 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఏదైనా డిగ్రీ చదువుకుని 18 నుంచి 32 ఏళ్ల వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని అన్నారు. ఈ మినీ జాబ్ మేళాలో వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరై అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీలో ఎంపిక చేసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు తమ వివరాలను %ష్ట్రజూం://ఝఱఅజూబఅఝఎ.ఖజూ.స్త్రశీఙ.ఱఅ% వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబరుతో పాటు వారి బయోడేటా, ఆధార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ( ఒరిజినల్ మరియు జెరాక్స్ ), ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9.00గం.లకు పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు హాజరుకావాలని చెప్పారు. ఇతర వివరాలకు 63012 75511 నందు సంప్రదించవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

## లింగాపురంలో రెవెన్యూ సదస్సులు

సంతకటి. జనవరి 5 ప్రభాతవార్త




మండలంలో చిన్నయ్యపేట లింగాపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులకి ఎటువంటి భూ సమస్యలు ఉన్న తక్షణమే సమస్యను పరిష్కరింప బడుతుందని తాసిల్దార్ సత్యం అన్నారు అలాగే భూములు ఒక పేరిట ఒకరిది ఉన్నా దాన్ని సరి చేసుకోవచ్చని చెప్పడం జరిగింది భూపటల్లో తేడా ఉన్న సమస్యను పరిష్కరించుకోవచ్చని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమాల్లో చిన్నయ్యపేట సర్పంచ్ మండల తాసిల్దార్ సత్యం ఆర్ ఐ కృపారావు సచివాలయం సిబ్బంది సర్వేలు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

6-1-2025 TERA PAGE 8.qxd:6-1-2025 TERA PAGE 8.qxd 1/1/02 7:10 AM Page 1



# 'తండేల్' నుంచి శివ శక్తి సాంగ్ రిలీజ్

**యువ సామ్రాట్** నాగ చైతన్య మచ్ అవైటెడ్ లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్నారు. ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్లు బ్లాక్ బస్టర్ నోట్‌లో ప్రారంభమయ్యాయి. ఫస్ట్ సింగిల్ 'బుజ్జి తల్లి సెన్సేషనల్ హిట్ అయింది. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో సాయి పల్లవి కథానాయికగా నటిస్తోంది. ప్రోమోతో ప్రేక్షకులను ఆకట్టుకున్న మేకర్స్ ఇప్పుడు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సెకండ్ సింగిల్ "నమో నమః శివాయ్ఞ లిరికల్



వీడియోను రిలీజ్ చేశారు.

మహాదేవ్ స్మరణతో కూడున్న శివశక్తి పాట బ్రెత్ టేకింగ్ మాస్టర్ పీస్. ఈ సాంగ్ డ్యాన్స్, డివోషన్, గ్రాండియర్ విజువల్‌తో ఆడియన్స్‌ని మెస్మరైజ్ చేసింది. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ కంపోజ్ చేసిన ఎలక్ట్రిఫైయింగ్ బీట్స్ ఆకట్టుపడేస్తున్నాయి. ట్రాక్ పవర్ ఫుల్, భక్తి వాతావరణాన్ని క్రియేట్ చేసింది. జొన్నవిత్తుల సాహిత్యం శివుని సర్వశక్తి, ఆధ్యాత్మికత సారాంశాన్ని అద్భుతంగా చూపించింది, అనురాగ్ కులకర్ణి వోకల్స్ డైనమిక్‌గా వున్నాయి. హరిప్రియ సోల్ ఫుల్ వోకల్స్‌తో ఆకట్టుకుంది. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ మరొక హైలైట్, ఇది మరపురాని అనుభూతిని కలిగిస్తుంది. డ్యాన్స్ ద్వారా భక్తి గాథను అందంగా వివరిస్తూ, శివునికి పవిత్రమైన బ్యాక్ డ్రాప్ లో కొరియోగ్రఫీ ఆకట్టుకుంది. 'లవ్ స్టోర్రీలో తమ ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీతో ప్రేక్షకులను ఆకట్టుకున్న లీడ్ పెయిర్ నాగ చైతన్య, సాయిపల్లవి ఈ పాటలో మెస్మరైజ్ చేశారు. నాగ చైతన్య పవర్ ఫుల్ ప్రెజెన్స్, సాయి పల్లవి అత్యద్భుతమైన ఎక్స్ ప్రెషన్స్ ప్రేక్షకులని అలరించాయి. నమో నమః శివాయ పాట కళాత్మక, ఆధ్యాత్మిక కలయికతో లార్డ్ శివ గ్లోరీని సెలబ్రేట్ చేస్తుంది. ఈ ట్రాక్ బిగ్గెస్ట్ చార్ట్‌బస్టర్‌లలో ఒకటిగా నిలవనుంది.

# కొత్త సంవత్సరంలో బాక్సాఫీస్ బద్దలైపోవాలి..

## గేమ్ చేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఏపి డిప్యూటీ సిఎం పవన్

**గ్లోబల్ స్టార్ రామ్ చరణ్** కథానాయకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. ఈ సినిమాను అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ఈ మూవీ జనవరి 10న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. ఈ క్రమంలో శనివారం నాడు రాజమండ్రిలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కందుల దుర్గేశ్, ఎమ్మెల్యే గోరెంట్ల బుచ్చయ్య చౌదరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఎమ్మెల్యే బత్తుల బలరాం, ఎమ్మెల్సీ హరి ప్రసాద్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్, కుడా చైర్మన్ తుమ్మల బాబు ముఖ్య అతిథులుగా విచ్చేశారు.



ఈ ఈవెంట్‌లో.. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, మన సినిమా పరిశ్రమకు మూలాలైనా రఘుపతి వెంకయ్య నాయుడు, దాదా సాహెబ్ ఫాల్కే, రాజ్ కపూర్, సత్య జిత్ రేని మర్చిపోలేం, తెలుగుఖ్యాతిని ఎగరేసిన నాగిరెడ్డిని, బీఎన్ రెడ్డిని, రామబ్రహ్మం, తెలుగు జాతి కీర్తి పెంచిన ఎన్టీ రామారావుని, ఏఎన్నార్‌ని తలుచుకుంటాం. పవన్ కళ్యాణ్ ఉన్నా.. రామ్‌చరణ్ ఉన్నా.. దానికి కారణం చిరంజీవి. మీరు కల్యాణ్ బాబు అని అరిచినా, ఓజీ అని అరిచినా, డిప్యూటీ సిఎం అని అరిచినా దానికి చిరంజీవి ఆద్యులు. సిఎం చంద్రబాబు సహకారం, మద్దతు వల్లే ఈ రోజు ఇక్కడ ఇలాంటి ఈవెంట్‌ను నిర్వహించుకోగల్గుతున్నాం. హోం మినిస్టర్ అనితకి, డీజీపీకి, జిల్లా యంత్రాంగానికి థాంక్స్. ఈ రోజు కార్యక్రమానికి వచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలకు నమస్కారాలు. ఈ రోజు రాజమౌళి, రామ్ చరణ్, ఎన్టీఆర్ గ్లోబల్ స్థాయికి వెళ్లారు. ఇక దిల్ రాజు నా తొలిప్రేమ సినిమాను డిస్ట్రిబ్యూట్ చేశారు. నేను బాగా కష్టాల్లో ఉన్నప్పుడు వకీల్ సాబ్ సినిమా ఇచ్చారు దిల్ రాజు. ఆయన ఇచ్చిన డబ్బులే జనసేనకు ఇంధనంగా మారింది. తండ్రి మెగాస్టార్ అయితే కొడుకు గ్లోబల్ స్టార్ అవుతాడు. ఈ గేమ్ చేంజర్ ట్రైలర్ చూశాను. నాకు చాలా నచ్చింది. సామాజిక సందేశం ఇచ్చేలా ఉందనిపిస్తోంది. ఆంధ్ర ప్రదేశ్ తరుపున గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గారికి, శంకర్ గారికి, దిల్ రాజు, శిరీష్ కు హృదయపూర్వకమైన శుభాకాంక్షలు. గేమ్ చేంజర్ టీంకు ఆల్ ది బెస్ట్. రామ్‌చరణ్ మా బంగారం.. నా తమ్ముడులాంటి వాడు.. ఎదిగే కొద్దీ ఒదిగి ఉండేవాడు.. అద్భుత విజయాలు కలగాలని బాబాయ్‌గానే కాకుండా అన్నగానూ ఆశీర్వదిస్తున్నాను. అని అన్నారు.

రామ్ చరణ్ మాట్లాడుతూ, ఈ ఈవెంట్‌కు వచ్చిన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కి థాంక్స్. సినిమాలో నేను గేమ్ చేంజర్‌ని కావొచ్చు. కానీ ఈ రోజు ఇండియన్ పాలిటిక్స్‌లో పవన్ కల్యాణ్ గారు రియల్ గేమ్ చేంజర్. పవన్ కల్యాణ్ లాంటి వారిని చూసే శంకర్ ఇలాంటి పాత్రలని రాసి ఉంటారు. ఇంకో సందర్భంలో మరింతగా మాట్లాడుతాను. నన్ను క్షమించండి అని అన్నారు. శంకర్ మాట్లాడుతూ.. 'గేమ్ చేంజర్ఞ ఈవెంట్‌కు వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు థాంక్స్. నేను నా కూతురి పెళ్లి శుభలేఖ ఇచ్చేందుకు ఆయన దగ్గరకు వెళ్లాను. ఆయన మిమ్మల్ని ఎంతో బాగా రిసీవ్ చేసుకున్నారు. నా ఇన్నేళ్ల కెరీర్‌లో ఒక్క తెలుగు సినిమా చేయలేదు. అయినా నన్ను ప్రేమిస్తూనే వచ్చారు. ఎలాగైనా ఓ తెలుగు సినిమా చేయాలని అనుకున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన దిల్ రాజు గారు, రామ్ చరణ్‌కి థాంక్స్. మినిస్టర్, కలెక్టర్‌కు జరిగే వార్ నేపథ్యంలో సినిమా ఉంటుంది. హీరో ఫ్లాష్ బ్యాక్ అద్భుతంగా ఉంటుంది. నాకు సపోర్ట్ చేసిన నా టీం అందరికీ థాంక్స్ అని అన్నారు.

దిల్ రాజు మాట్లాడుతూ, 'గేమ్ చేంజర్ఞ ఈవెంట్‌కు వచ్చిన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కి థాంక్స్. ఈ చిత్రంలలో రామ్ చరణ్ మూడు డిఫరెంట్ పాత్రల్లో కనిపిస్తారు. రామ్ చరణ్ నటన అద్భుతంగా ఉండబోతోంది. తమన్ మంచి సంగీతాన్ని ఇచ్చారు. సంక్రాంతికి రాబోతోన్న చిత్రాలకు టికెట్ రేట్ల పెంపు కోసం జీవో ఇచ్చిన ప్రభుత్వానికి థాంక్స్. జనవరి 10న మా చిత్రం రాబోతోంది. పెద్ద విజయం సాధించబోతోన్నామనే నమ్మకంతో ఉన్నామని అన్నారు. సినిమాటోగ్రఫీ మినిస్టర్ కందుల దుర్గేశ్ మాట్లాడుతూ, ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్‌కి ప్రత్యేక నమస్కారాలు. సినిమా సినిమాకి ఎదుగుతూ వస్తున్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌ని ఇక్కడ చూడటం ఆనందంగా ఉంది. సినిమా పరిశ్రమకు కావాల్సిన అనుమతులు, ప్రోత్సాహం ఇచ్చేందుకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. భారతీయ సినిమాచరిత్రలో ఈ సినిమా గేమ్‌చేంజర్‌లా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఎస్జే సూర్య మాట్లాడుతూ, గేమ్ చేంజర్‌లో రామ్ చరణ్ రెండు పాత్రల్లో అదరగొట్టేశారు. శంకర్ విజన్, తమన్ మ్యూజిక్ అదిరిపోయింది. అప్పన్న పాత్రలో రామ్ చరణ్ ఇరగ్గొట్టేశారు అన్నారు. తమన్ మాట్లాడుతూ, 'గేమ్ చేంజర్ఞ ఈవెంట్‌కు పొలిటికల్ గేమ్ చేంజర్ పవన్ కళ్యాణ్ రావడం ఆనందంగా ఉంది. గేమ్ చేంజర్‌లోని కొండ దేవర పాటను ఈ రోజు ఇక్కడే లైవ్‌లో పాడుతాను. సోల్ ఆఫ్ గేమ్ చేంజర్ సాంగ్‌ను కూడా ఇక్కడే రివీల్ చేస్తున్నాం. జనవరి 10న గేమ్ చేంజర్ బ్లాక్ బస్టర్ హిట్ కాబోతోంది అని అన్నారు. అంజలి మాట్లాడుతూ, రాజమండ్రిలో ఈవెంట్ జరుగుతుంటే ఆ కిక్కే వేరప్పా. దిల్ రాజు ప్రొడక్షన్స్‌లో నేను చేస్తున్న మూడో చిత్రమిది. రామ్ చరణ్‌తో పని చేయడం ఆనందంగా ఉంది. జనవరి 10న గేమ్ చేంజర్ రాబోతోంది. అందరూ థియేటర్లోనే సినిమాను చూడండి అని అన్నారు.

# ఘనంగా ప్రారంభమైన 'కలవరం'




**విజయ్ కనిష్క,** గరిమ చౌహాన్ హీరో,హీరోయిన్లుగా సిఎల్ఎన్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, హనుమాన్ దర్శకత్వంలో వస్తున్న సినిమా కలవరం. లవ్ స్టోరీ తో పాటు ఒక డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వస్తున్న థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకి శశాంక్ కథని అందించగా సినిమాటోగ్రాఫర్‌గా వెంకట్ అలాగే మ్యూజిక్ అందించింది దేవిశ్రీ ప్రసాద్ దగ్గర బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చేస్తూ ఉండే వికాస్ బాడిస. నేడే ఈ సినిమాకి సంబంధించిన పూజా కార్యక్రమాలు చదలవాడ శ్రీనివాసరావు, సి కళ్యాణ్ చేతుల మీదుగా చేసి ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా చదలవాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఈ సినిమా కథ నాకు ముందే తెలుసు. ఇది బాలచందర్, భాగ్య రాజా వంటి క్రియేటివ్ డైరెక్టర్స్ తీయగలిగే మంచి కథ ఉన్న సినిమా. ఇప్పటిదాకా చిన్న సినిమాలను పట్టించుకున్న ప్రభుత్వం లేదు. ఇప్పుడున్న ఈ రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలైన చిన్న సినిమాలకు తోడ్పాటు కల్పించాలి. చిన్న సినిమాలకి షోలు ఎక్కువ ఇవ్వడం అదేవిధంగా మినీ థియేటర్లు కట్టి సపోర్ట్ ఇవ్వాలి. 'కలవరం' టైటిల్ చాలా మంచి టైటిల్. ఈ సినిమా మంచి సక్సెస్ అయ్యి హీరో హీరోయిన్లకి మూవీ టీంకి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. దర్శకుడు హనుమాన్ వాసంశెట్టి మాట్లాడుతూ, ఈ కథ చెప్పిన వెంటనే నచ్చి సపోర్ట్ చేసి మనం ఈ సినిమా చేస్తున్నాం అని నిర్మాత శోభ రాణి చెప్పడం జరిగింది. వెంటనే చెన్నై వెళ్లి హీరోకి కథ చెప్పాము. హీరో విజయ్ కనిష్కకి కూడా ఈ కథ చాలా నచ్చి మనం ఈ సినిమా చేస్తున్నాము అని అన్నారు. ఈ రోజున ఇలా గ్రాండ్ గా ప్రారంభించడం జరిగింది. నన్ను నా కథని నమ్మి నాకే అవకాశం ఇచ్చిన శోభ రాణికి హీరో విజయ్ కనిష్కకి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. కచ్చితంగా ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుంది అని ఆశిస్తున్నాను అన్నారు. హీరో విజయ్ కనిష్క మాట్లాడుతూ, మా నాన్నగారు విక్రమంగారు తమిళ్‌లో ఎన్నో సినిమాలకు దర్శకత్వం వహించారు. తెలుగులో వసంతం, చెప్పవే చిరుగాలి వంటి సినిమాలుకూడా దర్శకత్వం వహించారు. నా మొదటి సినిమా హిట్ లిస్ట్ చూసిన ప్రతి ఒక్కరూ తండ్రి పేరు నిలబెట్టావ్ అన్నారు. ఇప్పుడు ఈ కలవరం కథ విన్నాక అంతకంటే ఎక్కువ ఎక్సైట్ అయ్యాను. ఈ సినిమా ప్రేక్షకులందరికీ కచ్చితంగా నచ్చుతుంది అని నమ్మకంతో ఉన్నాను అన్నారు. నిర్మాత శోభారాణి మాట్లాడుతూ, కలవరం అనే టైటిల్ ఈ సినిమాకి పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుంది. విజయ్ కనిష్క కథ వినిన వెంటనే సినిమా మనం చేస్తున్నాము అని అన్నారు. శశాంక్ ఇచ్చిన కథ అలాగే డైరెక్టర్ హనుమాన్ ఈ సినిమా స్క్రిప్ట్ కోసం చాలా కష్టపడ్డారు. అదే కష్టంతో ఇష్టంతో ఈ సినిమాని పూర్తి చేస్తాము. అడగగానే మా ఈ సినిమా ఓపెనింగ్ కి వచ్చిన చదలవాడ శ్రీనివాసరావుకి ,సి కళ్యాణ్‌కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ చిత్రంలో 70 మంది ఆర్టిస్టులు ఉన్నారు. వారి గురించి త్వరలోనే వివరాలు విడుదల చేస్తాము.ప్రేక్షకులు అందరూ మెచ్చే సినిమా అవుతుందని కచ్చితంగా చెప్తున్నాను అన్నారు.



నిఖితా శర్మ

# 'డాకు మహారాజ్' ట్రైలర్ విడుదల



**నందమూరి** అభిమానులతో పాటు, తెలుగు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'డాకు మహారాజ్ఞ. హ్యాట్రిక్ విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. బ్లాక్‌బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక ఇప్పుడు అందరూ ఎంతగానో ఎదుచూస్తున్న ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది. విడుదలైన కొద్ది నిమిషాల్లోనే ఈ ట్రైలర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. 'డాకు మహారాజ్ఞ ట్రైలర్ విడుదల కార్యక్రమం డల్లాస్‌లో ఘనంగా జరిగింది. 2 నిమిషాల 44 సెకన్ల నిడివితో రూపొందిన 'డాకు మహారాజ్ఞ ట్రైలర్ అద్భుతంగా ఉంది. అనగనగా ఒక రాజు ఉండేవాడు. చెడ్డ వాళ్ళంతా ఆయనను డాకు అనేవాళ్ళు. మాకు మాత్రం మహారాజ్. అంటూ ఒక పాప వాయిస్‌తో ట్రైలర్‌ను ప్రారంభించిన తీరు మెప్పించింది. డాకు మహారాజ్‌గా బాలకృష్ణ పాత్రను పరిచయం చేసిన తీరు అమోఘం. నందమూరి బాలకృష్ణ పాత్ర విభిన్న కోణాలను కలిగి ఉంది. విభిన్న రూపాలలో ఆయన సరికొత్తగా కనిపిస్తున్నారు. మొదట డాకు మహారాజ్‌గా, తరువాత ఒక చిన్నారిని రక్షించే నానాజీగా విభిన్న కోణాలలో కనిపిస్తున్నారు. దర్శకుడు బాబీ కొల్లి బాలకృష్ణను మునుపెన్నడూ చూడని అవతార్‌లో అభిమానులు, ప్రేక్షకులు మెచ్చేలా సరికొత్తగా చూపిస్తున్నారు. బలమైన కథాకథనాలతో హాస్యం, భావోద్వేగాలు, యాక్షన్ సన్నివేశాల మేళవింపుతో అద్భుతమైన చిత్రంగా 'డాకు మహారాజ్ఞ రూపుదిద్దుకుందని ట్రైలర్‌తో స్పష్టమైంది. ట్రైలర్‌లో డాకు మహారాజ్‌ని ఢీ కొట్టే బలమైన ప్రతినాయకుడి పాత్రలో బాబీ డియోల్ కనిపిస్తున్నారు. అలాగే కీలక పాత్రధారులైన శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశి రౌతేలా, మకరంద్ దేశ్‌పాండే పాత్రలను కూడా ట్రైలర్‌లో పరిచయం చేశారు. ట్రైలర్‌లో విజువల్స్ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. కొన్ని విజువల్స్ అయితే హాలీవుడ్ సినిమాలను తలపించేలా ఉన్నాయి. ఇక సంచలన స్వరకర్త తమన్ తనదైన నేపథ్య సంగీతంతోమరోసారి కట్టిపడేశారు.మొత్తానికి డాకు మహారాజ్ ట్రైలర్ ఒక మంచి విందు భోజనంలా ఉంది. ఈ ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు మరో స్థాయికి వెళ్లాయి. ఈ చిత్రంలో బాబీ డియోల్, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, చాందిని చౌదరి, ఊర్వశి రౌతేలా ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. 'డాకు మహారాజ్ఞ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12, 2025న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. యాక్షన్, వినోదం, భావోద్వేగాల మేళవింపుతో రూపొందిన ఈ చిత్రంతో ప్రేక్షకులను గొప్ప అనుభూతిని అందిస్తామని చిత్ర బృందం నమ్మకంగా ఉంది.

# 'రాజు గారి దొంగలు టీజర్ లాంచ్



**లోహిత్ కల్యాణ్,** రాజేష్ కుంచాడా, జోషిత్ రాజ్ కుమార్, కైలాష్ వేలాయుధన్, పూజా విశ్వేశ్వర్, టీవీ రామన్, ఆర్కే నాయుడు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా రాజు గారి దొంగలు. ఈ చిత్రాన్ని నడిమింటి లిఖిత సమర్పణలో హిటాసో ఫిలిం కంపెనీ బ్యానర్ పై నడిమింటి బంగారునాయుడు నిర్మిస్తున్నారు. దర్శకుడు లోకేష్ రనల్ హిటాసో రూపొందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు "రాజు గారి దొంగల్ఞు సినిమా టీజర్ లాంఛ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్, నిర్మాత బెక్కెం వేణుగోపాల్, నటుడు జెమినీ సురేష్ అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రాజవంశీ వచ్చి నన్ను ఈ ఈవెంట్‌కు పిలిచాడు. నేను బిజీగా ఉన్నా, వైజాగ్ వాళ్లు అని చెప్పగానే వస్తానని అన్నాను. వైజాగ్ అంటే నాకు ఒక ఎమోషన్. 'రాజు గారి దొంగల్ఞు టీజర్ బాగుంది. టైటిల్స్, తన పేరులోనే క్రియేటివిటీ చూపించారు డైరెక్టర్ లోకేష్. సినిమాను కూడా ఇలాగే కొత్తగా తెరకెక్కించాడని అనుకుంటున్నాను. ఈ మూవీ పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నా అన్నారు.

నిర్మాత బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ, సినిమా అంటే మనందరికీ ఒక ప్యాషన్ ఉంటుంది. నేనూ మీలాగే సినిమా షూటింగ్ చూసేందుకు హైదరాబాద్ వచ్చాను. ప్రొడ్యూసర్‌గా ఎదిగాను. కష్టపడితే మీరు కూడా మంచి పొజిషన్ కు వెళ్లొచ్చు 'రాజు గారి దొంగల్ఞు పోస్టర్, సాంగ్, టీజర్ బాగుంది. ఆర్టిస్టులంతా బాగా పర్ ఫార్మ్ చేశారు. దొంగ కాన్సెప్ట్‌తో వచ్చే సినిమాల్లో మంచి ఎంటర్ టైన్ మెంట్ ఉంటుంది, ప్రేక్షకులు బాగా ఆదరిస్తారు. ఈ సినిమా కూడా అలాగే సక్సెస్ కావాలి. డైరెక్టర్ లోకేష్, ప్రొడ్యూసర్ బంగారు నాయుడు మిగతా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా అన్నారు. నటుడు జెమినీ సురేష్ మాట్లాడుతూ, మనం ఇతర భాషల సినిమాలు చూసి అరే భలే చేశారే మూవీ అనుకుంటాం. మనం కూడా ఇలా చేస్తే బాగుంటుంది అనిపిస్తుంది. అలాంటి ప్రయత్నం 'రాజు గారి దొంగల్ఞు సినిమాతో డైరెక్టర్ లోకేష్ రనల్ హిటాసో చేశారు. టీజర్‌లోనే ఆ కొత్తదనం కనిపించింది. కొడుకుని నమ్మిన తండ్రి సినిమాను ప్రొడ్యూస్ చేస్తే, ఫ్రెండ్స్ నటించారు. ఇలాంటి అనుబంధం ఉన్న మీకోసం రేపు ప్రేక్షకులు తప్పకుండా థియేటర్స్‌కు వస్తారు అన్నారు.

యాక్టర్ లోహిత్ కల్యాణ్ మాట్లాడుతూ రాజు గారి దొంగలు సినిమాలో నేను నటించే అవకాశం ఇచ్చిన నా ఫ్రెండ్ లోకేష్‌కు థ్యాంక్స్ చెబుతున్నా. అలాగే అంకుల్ బంగారునాయుడు లేకుంటే ఈ మూవీ ఉండేది కాదు. 'రాజు గారి దొంగల్ఞు టీజర్, సాంగ్, పోస్టర్ మీకు నచ్చాయని ఆశిస్తున్నాం. సినిమా కూడా చాలా బాగుంటుంది. త్వరలోనే థియేటర్స్ లో కలుద్దాం అన్నారు.

డైరెక్టర్ లోహిత్ రనల్ హిటాసో మాట్లాడుతూ, మా "రాజు గారి దొంగల్ఞు టీజర్ లాంఛ్ కు వచ్చిన దామోదర ప్రసాద్‌కి, బెక్కెం వేణుగోపాల్‌కి, జెమినీ సురేష్‌కి థ్యాంక్స్. నేను డైరెక్టర్ కావాలని కలగన్నాను. మరో ప్రొడ్యూసర్ దగ్గరకు వెళ్తే సినిమా అవకాశం ఇచ్చేందుకు ఎంత టైమ్ పడుతుందో తెలియదు. నా డ్రీమ్‌ను, నన్ను నమ్మి మా నాన్న ప్రొడ్యూస్ చేసేందుకు ముందుకొచ్చారు. అలాగే నా ఫ్రెండ్స్ అంతా ఈ మూవీలో నటించారు. వాళ్లకు థ్యాంక్స్ చెబుతున్నా. త్వరలోనే మా సినిమాను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. మీ అందరి ఆదరణ దక్కుతుందని నమ్ముతున్నాం అన్నారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం నా జీవితంలో జరిగిన అద్భుతం

## సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో



**విక్టరీ వెంకటేష్,** బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కొలాబరేషన్ లో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం్ఞ. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పాటలు సెన్సేషనల్ హిట్‌గా నిలిచి సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో విలేకరుల సమావేశంలో 'సంక్రాంతికి వస్తున్నాం్ఞ విశేషాల్ని పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్ట్ ఎలా స్టార్ట్ అయ్యింది ? మీరు ప్రాజెక్ట్ లోకి ఎలా ఎంట్రీ ఇచ్చారు ? ఈ జర్నీ గురించి చెప్పండి ?**

ముందుగా తెలుగు ప్రేక్షకులుకు ధన్యవాదాలు. అనిల్ రావిపూడి గారి 'పటాస్ఞ సినిమాకి పని చేసే అవకాశం వచ్చింది. కానీ అప్పుడు కుదరలేదు. ఫైనల్ గా13 ఏళ్ల తర్వాత మళ్ళీ అనిల్‌తో కలిసి పనిచేసే అవకాశం వచ్చింది. ఈ అవకాశం ఇచ్చిన అనిల్‌కి ధన్యవాదాలు. దిల్‌రాజు ప్రొడక్షన్‌లో బలగం సినిమా చేశాను. సంగీత దర్శకుడిగా దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు వచ్చింది. ఇప్పుడు మళ్లీ దిల్ రాజు ప్రొడక్షన్‌లో వెంకటేష్ అనిల్‌తో కలిసి పని చేసే అవకాశం వచ్చింది. ఇదంతా పాటకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. పాట ద్వారా మీ అందరికీ చేరువైనందుకు ఆనందంగా వుంది.

ధమాక, మ్యాడ్, బలగం, రజాకార్, టిల్లు స్క్వేర్ .. ఇలా వరుసహిట్స్ తర్వాత నాకు వచ్చిన గొప్ప అవకాశం సంక్రాంతికి వస్తున్నాం. అనిల్‌గారితో కలిసి పనిచేయడం సందడిగా సంతోషంగా వుంటుంది. ఆయన దగ్గర నుంచి చాలా విషయాలు తెలుసుకున్నాను. ఈ సినిమా పాటలు ప్రతి ఇంట్లో, ప్రతి పల్లెలో వినిపిస్తున్నాయంటే.. అనిల్ సాహిత్యం, సంగీతంపై వున్న అభిరుచి దీనికి కారణం. వెంకటేష్ సినిమాకి పని చేయడం దేవుని దయగా భావిస్తున్నాను. ఈ సినిమాలో బ్లాక్ బస్టర్ పొంగల్ సాంగ్ స్వయంగా వెంకటేష్ ఆయనంతట ఆయనే వచ్చి పాడటం కూడా దేవుని దయగా భావిస్తున్నాను. అదో కలలా అనిపించింది.

సంగీత దర్శకుడిగా ఇది నాకో ఎచీవ్మెంట్. నా జీవితంలో ఓ అద్భుతం జరిగింది. ఆ అద్భుతం పేరు సంక్రాంతికి వస్తున్నాం. ఈ సినిమాలో గోదారి గట్టు సాంగ్ రమణ గోగుల పాడటం, ఆ పాట ఇప్పుడు ట్రెండింగ్ లో ఉంటూ 70 మిలియన్ వ్యూస్ క్రాస్ చేయడం ఆనందంగా వుంది. రమణ గోగుల నా పాట పాడతానని ఒప్పుకోవడం చాలా లక్కీగా భావించాను. మధుప్రియ కూడా అద్భుతంగా పాడారు. అలాగే నేను పాడిన మీను సాంగ్ 17 మిలియన్ వ్యూస్‌తో ట్రెండింగ్‌లో వుంది. అలాగే వెంకటేష్ పాడిన బ్లాక్ బస్టర్ సాంగ్ వైరల్ హిట్ కావడం చాలా ఆనందంగా వుంది.

**రమణ గోగుల గారిని ఎలా ఒప్పించారు?**

రమణ గోగుల గారిని అజ్ఞాతంగా ప్రేమిస్తూ ఆరాధిస్తూ వచ్చినవాడిని. తమ్ముడు పాటలు విన్నప్పుడే ఆయనతో ఒక కనెక్షన్ ఏర్పడిపోయింది. నేను లిరిక్ రైటర్ గా వున్నప్పుడు ఆయన పాటకు రాయాలని అనుకున్నాను. ఆయన ఈ పాట విన్న వెంటనే ఒప్పుకున్నారు. పాట విని ఇందులో సోల్ వుందని అన్నారు. ఎన్నో మ్యూజికల్ హిట్స్ ఇచ్చిన ఆయన ఇలాంటి కాంప్లిమెంట్ ఇవ్వడం చాలా ఆనందంగా అనిపించింది. ఆయనకి ఆయన పాటకి పాదాభివందనం.

**వెంకటేష్‌తో సినిమా అన్నప్పుడు మీ ఫీలింగ్ ఏమిటి ?**

వెంకటేష్‌ని నేరుగా చూసింది కూడా లేదు. అలాంటిది ఆయన సినిమాకి వర్క్ చేస్తున్నానని తెలియగానే చిన్నప్పటినుంచి చూసిన ఆయన సినిమాలు, పోస్టర్లు కళ్ళముందు రీల్స్‌లా తిరిగాయి. అయితే అనిల్ నా వర్క్ ని ఈజీ చేశారు. తనకి ఏం కావాలో చాలా క్లారిటీగా చెప్పారు. వర్క్ చాలా ఫాస్ట్‌గా చేశాం. అనిల్ ఇచ్చిన ఫీడ్ కారణంగానే ఆల్బమ్ ఇంత అద్భుతంగా వచ్చింది.

**దిల్ రాజు సపోర్ట్ గురించి ?**

దిల్ రాజు సపోర్ట్ అద్భుతం. ఆయన నన్ను, నా పాటకు ఎంతగానో సపోర్ట్ ఇచ్చారు. ఇండస్ట్రీలో ఓ చరిత్ర వున్న బ్యానర్ లో నాకు అవకాశం రావడం గర్వంగా వుంది.

**ఈ సినిమాతో మరో మెట్టు పైకి ఎక్కారు. నెక్స్ట్ పెద్ద సినిమాలే చేస్తారా ?**

నాకు ఇంకా ఎక్కువ పనిచేసే అవకాశం వచ్చిందని అనుకుంటాను కానీ మెట్టు ఎక్కినట్లు భావించను. నాకు ఇంకా ఎక్కువ పని చేసే అవకాశం వచ్చి, ఇంకా ఎక్కువ మందికి పని ఇచ్చే అవకాశంగానే చూస్తాను. అందరికీ పని దొరకాలనే కోరుకుంటాను.

**మీరు ప్రజల నాడి బాగా పడుతున్నారనే మాట వినిపిస్తుంటుంది?**

నేను ప్రజలతో మమేకమై వుంటాను. ప్రజలకు ఏం కావాలో వాళ్ల దగ్గర నుంచే తీసుకొని తిరిగి వాళ్ళకే ఇస్తున్నాను.కొత్త సినిమాల గురించి ? మ్యాడ్ 2, మాస్ జాతర, టైసన్ నాయుడు, డకాయిట్ సినిమాలు చేస్తున్నాను.

6-5pg10exH.qxd:6-5pg10exH.qxd 1/1/02 7:03 AM Page 1



# టీమిండియా ఘోర పరాజయం





## వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ నుండి ఔట్

## గవాస్కర్ ట్రోఫీ 3-1తో ఆస్ట్రేలియా కైవసం

**న్యూఢిల్లీ:** 10 ఏళ్ల తర్వాత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారతజట్టుకు బిగ్‌షాక్ తగిలింది. సిడ్నీలో జరిగిన 5వ టెస్ట్‌లో భారత జట్టు ఘోర పరాజయం పాలైంది. 2016 నుంచి వరుసగా సిరిస్ గెలుస్తూ వచ్చిన భారత జట్టు, ఈసారి ఓటమి ఎదుర్కోవాల్సి వచ్చింది. దీంతో 3-1 తేడాతో ఆస్ట్రేలియా జట్టు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని దక్కించుకుంది. 162 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా జట్టు కేవలం 4 వికెట్లు కోల్పోయి టార్గెట్ సాధించింది. ఈ ఓటమితో భారత జట్టు వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్-2025 ఫైనల్ నుంచి అధికారికంగా తప్పుకుంది. కాగా, బుమ్రా నాలుగో ఇన్నింగ్స్ నుంచి తప్పుకోవడంతో భారత జట్టు బౌలింగ్ బలహీనంగా మారింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న ఆస్ట్రేలియా జట్టు రెండో ఇన్నింగ్స్‌లో ఆధిపత్యం చూపించింది. ఇక సిడ్నీ వేదికగా జరిగిన చివరి టెస్టులో 141/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ 157 పరుగులకే ఆలౌట్ అయ్యింది. దీంతో 162 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆసీస్ జట్టు ప్రారంభం నుంచే దూకుడుగా ఆడింది. ఓపెనర్లుగా వచ్చిన కొన్‌స్టాస్, మార్నస్ లబుషేన్ దూకుడుగా ఆడుతుండగా, ప్రసిధ్ కృష్ణ బౌలింగ్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించి కొన్‌స్టాస్ 22 పరుగుల వద్ద ఔటయ్యాడు. దీంతో 39 పరుగుల వద్ద ఆసీస్ తొలి వికెట్ కోల్పోయింది. అనంతరం ప్రసిధ్ కృష్ణ బౌలింగ్‌లోనే మరో ఓపెనర్ మార్నస్ లబుషేన్ కూడా ఔటయ్యాడు. ఆఫ్‌సైడ్ వెళ్లే బంతిని ఆడి జైస్వాల్‌కు క్యాచ్ ఇచ్చాడు లబుషేన్. అనంతరం బ్యాటింగ్‌కి వచ్చిన స్మిత్ 4 పరుగులకే వెనుదిరగగా.. క్రీజులోకి వచ్చిన ట్రావిస్ హెడ్, ఉస్మాన్ ఖావాజా స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. అయితే దూకుడుగా ఆడుతున్న ఖావాజను 41 పరుగుల వద్ద సిరాజ్ బౌలింగ్‌లో పెవిలియన్‌కి చేరాడు. దీంతో 104 పరుగుల వద్ద నాలుగో వికెట్ కోల్పోయింది. అనంతరం బ్యాటింగ్‌కి దిగిన వెబ్‌స్టార్ మిగిలిన టార్గెట్‌ని పూర్తిచేశాడు.

ఆసీస్ బ్యాటర్‌లలో ఉస్మాన్ ఖవాజా (41), వెబ్‌స్టర్ (39), ట్రావిస్ హెడ్ (32), కొన్‌స్టాస్ (22) టాప్ స్కోరర్‌లుగా నిలువగా, భారత బౌలర్లలో ప్రసిధ్ 3, సిరాజ్ ఒక వికెట్ అందుకున్నారు. అయితే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని 2015 తర్వాత దాదాపు 10 ఏండ్లకు మళ్లీ గెలుచుకుంది ఆస్ట్రేలియా. ఆస్ట్రేలియా ఈ మ్యాచ్ గెలవడంతో డబ్ల్యూటీసీ ఫైనల్‌కు బెర్త్ కన్‌ఫర్మ్ చేసుకుంది. మరోవైపు ఇప్పటికే దక్షిణాఫ్రికా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరిన సంగతి తెలిసిందే కాగా భారత్-ఆస్ట్రేలియా మధ్య నవంబర్ 22 నుంచి మొదలైన 5 టెస్టుల సిరీస్‌లో పెర్త్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో టీమ్‌ఇండియా విజయం సాధించగా, ఆస్ట్రేలియా జట్టు రెండు, నాలుగు, ఐదో మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. దీంతో సిరీస్‌లో 31 ఆధిక్యంలో నిలిచింది. బ్రిస్బేన్‌లో జరిగిన మూడో మ్యాచ్ డ్రా అయింది. 10 ఏళ్లతర్వాత ఆస్ట్రేలియా మళ్లీ ఇప్పుడు విజయం సాధించింది. చివరిసారిగా 2014-15లో స్వదేశంలో జరిగిన నాలుగు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భారత్‌ను 20తో ఓడించిన ఆస్ట్రేలియా సిరీస్‌ను గెలుచుకుంది. అప్పటి నుంచి నాలుగు సిరీస్‌లను భారత్ వరుసగా గెలుచుకుంది. భారత్ పెర్త్‌లో విజయంతో సిరీస్‌ను ప్రారంభించింది. అయితే ఆస్ట్రేలియా అడిలైడ్‌లో తిరిగి పోరాడి పింక్ బాల్ టెస్ట్‌లో గెలిచి సిరీస్‌ను సమం చేసింది. బ్రిస్బేన్‌లో జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. మెల్‌బోర్న్‌లో జరిగిన బాక్సింగ్ డే టెస్టులో ఆస్ట్రేలియా విజయం సాధించి, సిడ్నీలోని పింక్ టెస్టులో విజయాన్ని ఖాయం చేసుకుంది.



## రెండో టెస్టు మ్యాచ్‌లో.. దక్షిణాఫ్రికా

# 615 పరుగుల భారీ స్కోర్

### 605 పరుగులతో వెనుకబడిన పాకిస్థాన్

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో సౌతాఫ్రికా భారీ స్కోర్ చేసింది. కేప్‌టౌన్ వేదికగా టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ప్రొటీస్ తొలి ఇన్నింగ్స్‌లో 615 పరుగులకు ఆలౌటైంది. సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌లో ఓ భారీ డబుల్ సెంచరీ, రెండు సెంచరీలు, ఓ హాఫ్ సెంచరీ నమోదయ్యాయి. ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ (259) రికార్డు డబుల్ సెంచరీతో రెచ్చిపోగా, కెప్టెన్ టెంబా బవుమా (106), వికెట్ కీపర్ కైల్ వెర్రిన్ (100) సెంచరీలు చేశారు. ఆఖర్లో మార్కో జన్సెన్ (54 బంతుల్లో 62 పరుగులు, 8 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరుపు హాఫ్ సెంచరీతో మెరవగా, కేశవ్ మహారాజ్ (35 బంతుల్లో 40 పరుగులు, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఇక సౌతాఫ్రికా ఇన్నింగ్స్‌లో ఎయిడెన్ మార్క్రమ్ 17 పరుగులు, వియాన్ ముల్డర్ 5 పరుగులు, ట్రిస్టస్టన్ స్టబ్స్ 0, డేవిడ్ బెడింగ్హామ్ 5 పరుగులు, క్వేనా మపాకా 0 పరుగులకు ఔటయ్యారు. పాకిస్తాన్ బౌలర్లలో సల్మాన్ అఘా, మొహమ్మద్ అబ్బాస్ తలో మూడువికెట్లు పడగొట్టగా, మిర్ హమ్జా, ఖుర్రమ్ షెహజాద్ చెరో రెండువికెట్లు దక్కించుకున్నారు. కాగా ఈ మ్యాచ్లో (తొలి ఇన్నింగ్స్) పాకిస్థాన్ వికెట్‌కీపర్ మొహమ్మద్ రిజ్వాన్ ఆరు క్యాచ్‌లు పట్టాడు. ఓ పక్క సౌతాఫ్రికా బ్యాటర్లు రెచ్చిపోయి ఆడినప్పటికీ, రిజ్వాన్ అందివచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. మరోపక్క తొలి ఓవర్ చివరిబంతికి కెప్టెన్ షాన్ మసూద్ (2) ఔటయ్యాడు. రబాడ బౌలింగ్‌లో బెడింగ్హామ్కు క్యాచ్ ఇచ్చి మసూద్ పెవిలియన్ బాట పట్టాడు. ఓపెనర్‌గా బరిలోకి దిగాల్సిన సైమ్ అయూబ్ గాయపడటంతో అతని స్థానంలో బాబర్ ఆజమ్ ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. 3.4 ఓవర్ల అనంతరం పాక్ స్కోర్ 10/1గాఉంది. బాబర్ ఆజమ్ (2), కమ్రాన్ గులామ్ (4) క్రీజ్లో ఉన్నారు. సౌతాఫ్రికా తొలిఇన్నింగ్స్ స్కోరుకు పాకిస్థాన్ ఇంకా 605 పరుగులు వెనుకబడిఉంది.

## హాకీ ఇండియా లీగ్‌లో బెంగాల్ టైగర్స్ హ్యాట్రిక్ విజయం



**న్యూఢిల్లీ:** హాకీఇండియా లీగ్ (హెచ్‌ఐఎల్) శ్రాచి బెంగాల్ టైగర్స్ హ్యాట్రిక్ విజయం నమోదు చేసుకుంది. రూర్కెలాలో జరిగిన పోరులో బెంగాల్ టైగర్స్ 4-1 తేడాతో ఢిల్లీ ఎస్జీ పైపర్స్‌ను మట్టి కరిపించింది. బెంగాల్ టైగర్స్ తరఫున జుగ్రాజ్ సింగ్ (17వ, 38వ నిమి షాల్లో) డబుల్స్ గోల్స్‌తో సత్తా చాటగా, సుఖ్‌జీత్‌సింగ్ (1వ నిముషంలో), అభిషేక్ (37వ నిముషంలో) చెరో గోల్ సాధించారు. ఢిల్లీ పైపర్స్ తరఫున ఫర్లాంగ్ గారెత్ (53వ నిముషంలో) ఏకైక గోల్ చేశాడు. లీగ్‌లో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ గెలిచిన బెంగాల్ టైగర్స్ 9 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టిక అగ్రస్థానంలో ఉంది. మరో మ్యాచ్‌లో గోనాసిక జట్టు 3-1 గోల్స్ తేడాతో హైదరాబాద్ తూఫాన్స్‌పై గెలుపొందింది. గోనాసిక జట్టు తరఫున సునీల్ వితలాచార్య (2వ నిముషంలో), చార్లెట్ విక్టర్ (33వ నిముషంలో), నీలమ్ సంజీప్ (60వ నిముషంలో) తలా ఒక గోల్ సాధించగా, హైదరాబాద్ తూఫాన్స్ తరఫున డానియల్ టిమోతీ (12వ ని.లో) ఏకైక గోల్‌చేశాడు. మూడుమ్యాచ్‌లో ఒకవిజయం 2 పరాజయాలు మూటగట్టుకున్న గోనాసిక జట్టు 4పాయింట్లతో పట్టికలో మూడోస్థానంలో ఉండగా, హైదరాబాద్ తూఫాన్స్ 3 మ్యాచ్‌ల్లో ఒక విజయం రెండు పరాజయాలతో 2 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో ఆరో స్థానంలో ఉంది.

# తొలి వన్డేలో శ్రీలంక చిత్తు

## 9 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ గెలుపు



**న్యూఢిల్లీ:** స్వదేశంలో శ్రీలంకతో వన్డే సిరీస్‌ను న్యూజిలాండ్ అద్భుతమైన విజయంతో ప్రారంభించింది. వెల్లింగ్టన్ వేదికగా జరిగిన తొలి వన్డేలో 9 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ శ్రీలంకను చిత్తు చేసింది. లంకేయులు నిర్దేశించిన 179 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని న్యూజిలాండ్ 1 వికెట్ కోల్పోయి కేవలం 26.2 ఓవర్లలోనే ఊదిపడేసింది. కివీస్ ఓపెనర్ విల్ యంగ్ 86 బంతుల్లో 90 పరగులు, 12 ఫోర్లతో అజేయంగా నిలిచి మ్యాచ్‌ను ఫినిష్ చేశాడు. అతడితో పాటు, రచిన్ రవీంద్ర 45 పరుగులు, మార్క్ చాప్‌మన్ 29 పరుగులతో నాటౌట్‌గా రాణించారు. శ్రీలంక బౌలర్లలో విక్రమ సింఘే ఒక్కడే ఓ వికెట్ సాధించాడు. మిగిలిన బౌలర్లంతా తేలిపోయారు.

అంతకు ముందు బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 43.4 ఓవర్లలో 178 పరుగులకే కుప్పకూలింది. న్యూజిలాండ్ స్టార్ పేసర్ మాట్ హెన్రీ 4 వికెట్లతో లంక పతనాన్ని శాసించాడు. అతడితో పాటు, జాకబ్ డఫీ, నాథన్ స్మిత్ తలా 2 వికెట్లు దక్కించుకున్నారు. కాగా శ్రీలంక బ్యాటర్లలలో అవిష్క ఫెర్నాండో 56 పరుగులతో హాఫ్ సెంచరీ చేసి టాప్ స్కోరర్‌గా నిలవగా, లియాంగ్ 36 పరుగులు, హసరంగా 35 పరుగులు చేసి పర్వాలేదనిపించారు. ఇక ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను న్యూజిలాండ్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఇక ఇరు జట్ల మధ్య రెండో వన్డే హామిల్టన్ వేదికగా ఈ నెల 8వ తేదీన జరగనుంది. కాగా ఇప్పటి వరకూ లంకతో జరిగిన మూడు టి20ల సిరీస్‌ను 2-1తేడాతో న్యూజిలాండ్ సొంతం చేసుకుంది.

## ఇండియన్ సూపర్ లీగ్‌లో.. గోవా సూపర్ విక్టరీ

**న్యూఢిల్లీ:** ఇండియన్ సూపర్‌లీగ్ (ఐఎస్‌ఎల్)లో గోవా ఫుట్బాల్‌క్లబ్ సూపర్ విక్టరీసాధించింది. భువనేశ్వర్‌లో జరిగిన మ్యాచ్‌లో గోవా 4-2 గోల్స్ తేడాతో ఒడిశాను చిత్తుచేసింది. గోవా జట్టు తరఫున బ్రిసన్ ఫెర్నాండెస్ (8వ, 53వ నిమిషాల్లో) డబుల్ గోల్స్‌తో విజృంభించగా, ఉదాంత సింగ్ (45+2వ నిమిషంలో), అమెయ్ రణవాడె (56వ నిముషంలో) ఒక్కో గోల్ కొట్టారు. ఒడిశా తరఫున అహ్మద్ (29వ నిమిషంలో), జెరీ (88వ నిముషంలో) చెరో గోల్ చేశారు. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లో ప్రత్యర్థి గోల్ పోస్ట్‌పై గోవా 7 షాట్స్‌ఆడగా, ఒడిశా 5షాట్లు కొట్టింది. తాజా సీజన్లో 13 మ్యాచ్‌లు ఆడిన గోవా 7 విజయాలు, 2 పరాజయాలు, 4 డ్రాలతో 25 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో మూడో స్థానానికి చేరింది. ఇక ఒడిశా 14మ్యాచ్‌ల్లో 5 విజయాలు, 4 పరాజయాలు, 5డ్రాలతో 20 పాయింట్లు సాధించి ఆరో స్థానంలో ఉంది. మరో మ్యాచ్‌లో జంషెడ్పూర్ ఫుట్బాల్ క్లబ్ 2-1 గోల్స్ తేడాతో బెంగళూరు ఫుట్బాల్ క్లబ్‌పై గెలుపొందింది. జంషెడ్పూర్ తరఫున జోర్డన్ ముర్రే (84వ నిమిషంలో), మొహమ్మద్ ఉవైస్ (90వ నిమిషంలో) చెరో గోల్ సాధించగా, బెంగళూరు తరఫున అల్బెర్టో నొగురె (19వ నిమిషంలో) ఏకైక గోల్ సాధించాడు. మ్యాచ్ ఆరంభంలో దూకుడు కనబర్చిన బెంగళూరు 19వ నిమిషంలోనే గోల్ చేసి ఆధిక్యంలోకి దూసుకెళ్లగా మ్యాచ్ మరి కాసేపట్లో ముగుస్తుందనగా జంషెడ్పూర్ వెంట వెంటనే రెండు గోల్స్ చేసి విజయం సాధించింది.

# వాణిజ్యం

# ఈ వారంలోనే 7 మెగా ఐపిఒలు!

**ముంబై, జనవరి 5:** వచ్చే వారంలో మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు పలు సంస్థలు సిద్ధమవుతున్నాయి. ఏకంగా 7 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి రానున్నాయి. ఇందులో మూడుమెయిన్ బోర్డ్ నుంచి కాగా, నాలుగు ఎస్‌ఎంఈ విభాగం నుంచి వస్తున్నాయి. మరో 6 కంపెనీలు దలాల్ స్ట్రీట్‌లో జాబితా కానున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ సబ్‌స్క్రిప్షన్ జనవరి 6న ప్రారంభమై 8న ముగుస్తుంది. ఫార్మా కంపెనీలకు గ్లాస్ లైనింగ్ పరికరాలు, ప్రత్యేక ఇంజి



నీరింగ్ ఉపకరణాలు, అత్యంతఅధునాతన సంస్థ విడిభాగాలు సరఫరా చేసే ఈ ఐపీఓ ద్వారా రూ.410.05కోట్ల నిధులను సమీకరించాలని నిర్ణయించుకుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా రూ.210 కోట్ల విలువైన తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సెల్ ద్వారా రూ.200.05 కోట్ల విలువైన షేర్లు జారీ చేయనుంది. ధరల శ్రేణి రూ.133-140గా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం రూ.14,980 కోట్లు వెచ్చించాల్సి ఉంటుంది. రూ.1,578 కోట్ల నిధులను సమీకరించాలనే లక్ష్యంతో కేపిటల్ ఇన్‌ఫ్రా ట్రస్ట్ ఇన్విట్ ఐపీఓకు రానుంది. ధరల శ్రేణి రూ.99-100గా కంపెనీ నిర్ణయించింది. ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ జనవరి 7న మొదలై 8తో ముగుస్తుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 10.77కోట్ల తాజా షేర్లు, ఆఫర్‌ఫర్ సెల్ ద్వారా 5.01 కోట్ల షేర్లు జారీ చేయనుంది. ఇన్వెస్టర్లు ఒక్కో లాట్ కోసం రూ.15వేలు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. భారత రైల్వేలకు చెందిన కవచ్ ప్రాజెక్ట్ కింద అధునాతన కంట్రోల్, సిగ్నలింగ్ వ్యవస్థల ఆవిష్కరణ కోసం పరిశోధనలు చేసే సంస్థ క్వాడ్రంట్ ఫ్యూచర్ టెక్ లిమిటెడ్ ఐపీఓ ఈ నెల 7న ప్రారంభమై 9న ముగియనుంది. ధరల శ్రేణిగా రూ.275-290 నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ.290 కోట్లు సమీకరించనుంది. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం ఒక్క లాట్ (50 షేర్లు) కోసం రూ.14,500 వెచ్చించాలి.నాలుగు ఎస్‌ఎంఈ సంస్థలు కూడా వచ్చేవారం ఐపీఓకు వస్తున్నాయి. ఇండోబెల్ లిమిటెడ్ ఐపీఓ జనవరి 6న ప్రారంభమై 8న ముగు స్తుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.10.14 కోట్ల నిధులను సమీకరించనుం ది. ఒక్కో షేరు ధర రూ.46గా కంపెనీ నిర్ణ యించింది. బీఆర్ గోయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.85.21 కోట్లు నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ధరల శ్రేణి రూ.128-135గా నిర్ణయించింది. మార్కెట్ నుంచి రూ.54.60 కోట్ల నిధులను సమీకరించాలనే లక్ష్యంగా పెట్టుకుంది. ఆటోక్రాప్ లిమిటెడ్ ఐపీఓకు రానుంది. ఇష్యూలో భాగంగా 38.88 లక్షల పబ్లిక్ షేర్లు, ఆఫర్ ఫర్ సెల్ ద్వారా 3.12 లక్షల షేర్లు జారీ చేయబడుతుంది. ధరల శ్రేణి వివరాలను కంపెనీ ఇంకా వెల్లడించలేదు. జనవరి 7న మరో సంస్థ అవాక్స్ అపెరల్స్ అండ్ ఆర్నమెంట్ లిమిటెడ్‌ఐపీఓకు రానుంది. మార్కెట్ ద్వారా రూ.1.92 కోట్ల విధుల్ని సమీకరించనుంది. జనవరి 7న మరో సంస్థ అవాక్స్ అపెరల్స్ అండ్ ఆర్నమెంట్ లిమిటెడ్ ఐపీఓకు రానుంది.

## డేటా సైన్స్ అనలిస్ట్‌ల కోసం పెప్సికో అన్వేషణ

**వాషింగ్టన్, జనవరి 5:** నిరంతరం హైదరాబాదులో ఐటీ ఉద్యోగుల కోసం డిమాండ్ పెరుగుతోంది. దేశీయ దిగ్గజ కంపెనీలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ కంపెనీలు సైతం టెక్కీల కోసం తమ వేటను కొనసాగిస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా అమెరికాకు చెందిన ప్రముఖ స్నాక్స్ అండ్ బెవరేజెస్ తయారీదారు పెప్సికో తన జాబ్ ఆఫర్ గురించి తాజాగా ప్రకటించింది. ప్రస్తుతం పెప్సికో డేటాసైన్స్ సీనియర్ అనలిస్ట్ పోస్ట్ కోసం రిక్రూట్మెంట్ కొనసాగిస్తున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఈ క్రమంలో కనీసం 911 ఏళ్ల మధ్య అనుభవం కలిగిన సీనియర్ టెక్కీలు కావాలని వెల్లడించింది. మెషిన్ లర్నింగ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టులపై పనిచేయాల్సి ఉంటుందని కంపెనీ వెల్లడించింది. ఈ క్రమంలో డేటా టూల్స్ పై పనిచేయాల్సి ఉంటుందని కంపెనీ ప్రకటించింది. ఈ జాబ్ రోల్ అజూర్ మెషిన్ లెర్నింగ్ సర్వీసెస్, పైప్‌లైన్‌లతో ఎండ్‌టుఎండ్ సైకిల్‌ను ఆటోమేట్ చేయడంలో కూడా సహాయపడుతుందని కంపెనీ వెల్లడించింది. కంపెనీ రిక్రూట్మెంట్ గురించి పనిచేసేందుకు హైదరాబాద్ లొకేషన్లో ఉద్యోగిని రిక్రూట్ చేసుకుంటున్నట్లు వెల్లడించింది. కంపెనీ అందించే బడ్జెట్, టైమ్ లైన్ లోపు ప్రాజెక్టులను పూర్తిచేయాల్సి ఉంటుందని కంపెనీ పేర్కొంది. టెక్కీ కోడ్ అండ్ డెవలప్మెంట్‌పై ప్రాజెక్టుల్లో పనిచేయాల్సి ఉంటుందని తెలిపింది. డిస్కవరీ కోసం డేటా యాక్సెస్‌ని నిర్ధారించడానికి డేటా ఇంజనీర్‌లతో భాగస్వామి, మోడల్ వినియోగం కోసం సరైన డేటా సిద్ధం చేయబడింది. స్టేట్ ఆఫ్ ది టెక్నాలజీపై పనిచేయాలని కంపెనీ తెలిపింది. ఈ క్రమంలో రీ యూజబుల్ ప్యాకేజీలు, లైబ్రరీ తయారు చేయాల్సి ఉంటుందని కంపెనీ పేర్కొంది. విద్యార్హతలను పరిశీలిస్తే బీఈ, బీటెక్‌లలో కంప్యూటర్ సైన్స్, మ్యాథ్స్, టెక్నికల్ ఫీల్డ్స్ ఉండాలని కంపెనీ పేర్కొంది. మెషిన్ లర్నింగ్, స్టాటస్టికల్ టెక్నాలజీపై కనీసం 6 ఏళ్లు పనిచేసిన అనుభవం ఉండాలని కంపెనీ పేర్కొంది. ప్రధానంగా పైథాన్, సైస్పార్క్ డెవలప్మెంట్‌పై అవగాహన అవసరంగా కంపెనీ పేర్కొంది.



## అగ్రి-టెక్‌లో 80వేల ఉద్యోగాలు

**ముంబై, జనవరి 5:** భారత్‌లో అగ్రిటెక్ రంగం వచ్చే ఐదేళ్లలో 60 నుంచి 80 వేల వరకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని టీమ్‌లీజ్ సర్వీసెస్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ తెలిపారు. వ్యవసాయ రంగంలో ప్రతీ అవసరాన్ని అగ్రిటెక్ సెక్టార్ తీర్చగలదని ఆయన ధీమా వ్యక్తం చేశారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, నీటిపారుదల పురోగతి నుంచి అధునాతన వ్యవసాయ యంత్రాలకు యాక్సెస్, వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించడానికి మార్కెట్ అనుసంధానాలను అందించడం వరకు వ్యవసాయానికి సంబంధించిన ప్రతి అంశాన్ని అగ్రిటెక్ పరిష్కరిస్తుందని టీమ్‌లీజ్ సర్వీసెస్ చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ సుబ్బు రథినమ్ వెల్లడించారు. క్రెడిట్, ఇన్సూరెన్స్, డిజిటల్ చెల్లింపు పరిష్కారాలను అందించడం ద్వారా ఆర్థిక అంతరాలను పూడ్చడం, వాతావరణ సూచనలు, తెగుళ్లు, వ్యాధుల అంచనాలు, నీటిపారుదల హెచ్చరికలు వంటి వాటిపై రియల్ టైమ్ సలహా సేవలను ఈ రంగం రైతులకు అందిస్తుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం భారత్‌లో అగ్రిటెక్ రంగంలోని సాంకేతిక, కార్యాచరణ, నిర్వాహక రోల్స్‌తోపాటు పలు విభాగాల్లో సుమారు 1 లక్ష మంది ఎంప్లయిస్ ఉన్నారు. వచ్చే ఐదేళ్లలో ఈ రంగంలో 60 నుంచి 80 వేల కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించగలదని అన్నారు. అయితే ఈ ఉద్యోగాలన్నీ ఏఐ డెవలప్‌మెంట్, టెక్నాలజీ, సప్లై చైన్ మేనేజ్‌మెంట్, సస్టైనబుల్ ఫార్మింగ్ సొల్యూషన్ వంటి అధునాతన సాంకేతికత నైపుణ్యాలతో ముడిపడి ఉన్నాయని సుబ్బురథినం చెప్పారు. అలాగే పలు అగ్రిటెక్ ఉద్యోగాలు కాలానుగుణంగా ఉండవని స్పష్టం చేశారు. అందుకు కారణం. ఈ రంగం సాంకేతిక ఆవిష్కరణలు, విశ్లేషణలు, నిరంతర కార్యాచరణ మద్దతుపై దృష్టి పెడుతున్నాయని వివరించారు. ఆయా సీజన్లలో పంట పర్యవేక్షణ, విత్తనాలు, కోత సమయాల్లో కాలానుగుణంగా డేటా విశ్లేషణ, పరికరాల నిర్వహణ, ఆఫ్ సీజన్‌లో నైపుణ్యం పెంచడం వంటి ఇతర కార్యక్రమా



లు నిర్వహించవల్సి ఉంటుందని ఆయన చెప్పారు. అందుకే అగ్రిటెక్ ఉద్యోగాలనేవి హైబ్రిడ్, ఆన్‌గ్రౌండ్ రెండింటి కలయిక అని ఆయన అంటున్నారు. సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, డేటా అనలిటిక్స్, మేనేజ్‌మెంట్ కార్యకలాపాలు రిమోట్‌గా చేయవల్సిఉంటుంది. మెషిన్ ఆపరేటర్లు, ఫీల్డ్ టెక్నీషియన్లు, వ్యవసాయ శాస్త్రవేత్తలు.. రైతులకు సలహాసహాయాలు అందించడానికి, ఫీల్డ్ కార్యకలాపాలను నేరుగా పర్యవేక్షించడానికి ఉద్యోగులు ఫీల్డ్‌లో ఉండాలని పేర్కొన్నారు.

## ఐపిఒకు క్విక్ కామర్స్ 'జెప్టో'

**ముంబై, జనవరి 5:** ప్రముఖ క్విక్ కామర్స్ సంస్థ జెప్టో దేశీయంగా తొలి పబ్లిక్ ఇష్యూకు సిద్ధమవుతోంది. మార్చ్‌ఏప్రిల్ నెలల్లో ఈ ఐపీఓ ఉండొచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. దీనికోసం ముసాయిదా పత్రాలు ఫైల్ చేసేందుకు చర్చలు జరుపుతోందని తెలుస్తోంది. క్విక్ కామర్స్ విభాగంలో దూసుకెళ్తాన్న జెప్టో ఐపీఓ కోసం మదుపర్లు ఆసక్తిగా ఎదుచూస్తున్నారు. దేశీయంగా ఐపీఓకు రానున్నట్లు గతేడాదిలో కంపెనీ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు ఆదిత్ పలిచా పలు సందర్భాల్లో వెల్లడించారు. అయితే తాజాగా ఐపీఓకు వచ్చేందుకు



ఇప్పటికే సంస్థ సన్నాహాలు మొదలు పెట్టినట్లు కొన్ని కథనాలు వెలువడుతున్నాయి. ఇందులో భాగంగా కంపెనీ తొలుత తన హోల్డింగ్ కంపెనీని సింగపూర్ నుంచి భారత్‌కు తరలించాలని భావిస్తోంది. దీనికోసం ఆమోదం లభించిందని తెలుస్తోంది. అయితే జనవరి 19న నిర్వహించే బోర్డు సమావేశంలో ఐపీఓ పరిమాణం, స్వతంత్ర డైరెక్టర్ల నియామకం, హోల్డింగ్ ఎంటిటీని భారత్కు మార్చడం వంటి పలు అంశాలను పరిశీలించే అవకాశం ఉంది. ఏప్రిల్ నాటికి కంపెనీ అనుకున్నది జరిగితే దేశీయంగా పబ్లిక్ ఇష్యూకు వెళ్లే మొదటి స్వతంత్ర క్విక్ కామర్స్ సంస్థగా జెప్టో నిలవనుంది. ఇప్పటికే ప్రత్యర్థి మాతృ సంస్థలైన జొమాటో బింకిట్, స్విగ్గీ, ఇన్స్టామార్ట్ మార్కెట్లో లిస్ట్ అయ్యాయి.

## పిఎఫ్ ఖాతాదారులకు అలర్ట్

**న్యూఢిల్లీ, జనవరి 5:** 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి ఈపీఎఫ్ఓ చందాదారుల కోసం ఏటీఎం కార్డులను జారీ చేయాలని యోచిస్తోంది. వివిధ మీడియా నివేదికల ప్రకారం ఈ సదుపాయం ద్వారా పీఎఫ్ నిధులను 24/7 ఉపసంహరించుకోవడం సాధ్యమవుతుంది. ఈ కొత్త ఫీచర్ ద్వారా రోజుల తరబడి వేచి ఉండకుండా మీ పొదుపులను సులభంగా, వేగంగా యాక్సెస్ చేయవచ్చు. ముఖ్యంగా చందాదారులు తమ బ్యాంక్ ఖాతాలకు డబ్బును బదిలీ చేయడానికి ఇకపై 7 నుంచి పది రోజులు వేచి ఉండాల్సిన అవసరం లేదు. ఈపీఎఫ్ కంట్రిబ్యూషన్‌ల విషయానికి వస్తే ప్రస్తుతం ఉద్యోగులు వారి ప్రాథమిక జీతంలో 12 శాతాన్ని వారి ఈపీఎఫ్ ఖాతాకు జమ చేస్తారు. ఈ పరిధిని ఈపీఎఫ్ఓ ద్వారా రూ.15,000కి పరిమితం చేశారు. అయితే తాజాగా కొత్త ఏడాది రూ.15,000 పరిమితిని తీసివేసి వారి వాస్తవ జీతం ఆధారంగా ఉద్యోగులను విరాళంగా అందించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. కనీస మానవ ప్రమేయంతో పీఎఫ్ ఉపసంహరణలను త్వరగా, అవాంతరాలు లేకుండా చేయడానికి ఈపీఎఫ్ఓ తన ఐటీ వ్యవస్థలను మెరుగుపరుస్తుంది. ఈ అప్‌డేట్ జూన్ 2025 నాటికి పూర్తవుతుందని



అంచనా వేస్తున్నారు. ఈ అప్‌గ్రేడ్ వేగవంతమైన క్లెయిమ్ సెటిల్‌మెంట్‌లు, ఎక్కువ పారదర్శకత, మోసాలు జరిగే అవకాశాలను తగ్గించి, సభ్యులకు సున్నితమైన అనుభవాన్ని అందిస్తుంది. ఈపీఎఫ్ఓ చందాదారులు కేవలం ఎక్స్ఛేంజ్‌ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్‌లు) కంటే ఈక్విటీలలో పెట్టుబడి పెట్టడానికి అనుమతిం చడాన్ని పరిశీలిస్తోంది. ఈచర్య పీఎఫ్ ఖాతాదారులకు వారి పెట్టు బడులపై మరింత నియంత్రణను ఇస్తుంది. ఈ నియమం అమల్లోకి వస్తే డైరెక్ట్ ఈక్విటీ పెట్టుబడులు సభ్యులు వారి ఆర్థిక వృద్ధిని మెరుగుపరచడానికి, వారి పెట్టుబడి వ్యూహాలను ఆప్టిమైజ్ చేసే అవకాశాన్ని ఇస్తుంది. కొత్త నిబంధనల వల్ల పింఛనుదారులు తమ పెన్షన్‌ను ఉపసంహరించుకోవడం సులభం అవుతుంది. అలాగే వారికి అదనపు ధ్రువీకరణ అవసరం లేకుండా దేశంలోని ఏ బ్యాంకు నుంచి అయినా వారి పెన్షన్‌ను యాక్సెస్ చేయవచ్చు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.